# కరీంనగర్ వార్త

కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

గురువారం 05, ఫిబ్రవరి 2026 | 16 పేజీలు






## ప్రజా పాలనకే ప్రజల జైజేలు..


పెద్దపల్లిలో కాంగ్రెస్ గెలుపు ఏకపక్షమే

సంక్షేమ పథకాలే మా గెలుపు గుర్రాలు

మున్సిపల్ పోరులో కాంగ్రెస్ క్లీన్ స్వీప్ ఖాయం

ఐటీ పార్కుతో పెద్దపల్లిలో నవశకం: మంత్రి శ్రీధర్‌బాబు

2వ పేజీలో...




# పార్టీ మార్పు.. ఓటరు తీర్పు?

2 లో..

**మారింది నాయకులా.. ఓటర్లా**

**ఎవరిని చూసి ఓటు వెయ్యాలి**

కరీంనగర్ బ్యూరో,ప్రభాతవార్త: వెంట్రుకలు ఉన్న కొప్పు ఎటుపెట్టిన సక్కగానే ఉంటుందన్న చందంగా కరీంనగర్ జిల్లా రాజకీయ ముఖచిత్రం మున్సిపల్ ఎన్నికల్లో మారిందనే సంకేతాలు కనిపిస్తున్నాయి.. మున్సిపల్ ఎన్నికల నోటిఫికేషన్ విడుదలైనప్పటి నుండి జిల్లాలో సరికొత్త చర్చకు దారితీసింది.. పార్టీ జెండాలు మోసిన కార్యకర్తలు ఒక వైపు, పార్టీ మార్చిన నాయకులు మరో వైపు అన్నట్లుగా పరిస్థితులు నెలకొన్నాయి..ఏ విధంగా వివిధ పార్టీలు బిఫారం కేటాయించాయి, వారే గెలుస్తారనే సమీకరణాలు ఎలా తెలిసాయనే చర్చ కొనసాగుతుంది...

పార్టీలు మారిన నాయకులకే టికెట్లు కేటాయించడం పాత క్యాడర్ లో కొంత ఆందోళన కలిగిస్తున్నప్పటికీ కొంతమంది పార్టీ నిర్ణయమే వారికి శిరోధార్యంఅనుకుంటూ ముందుకు సాగుతుండగా..మరికొంతమంది వారి ఆవేదనను వ్యక్తం చేస్తూ రాజకీయాలకు గుడ్ బై చెప్పాలని ఆలోచనలో ఉన్నట్లు సమాచారం... అయితే సర్వేల ప్రకారమే టిక్కెట్లు కేటాయించామని కొంతమంది నాయకులు చెప్పున్నమాట..టికెట్‌కేటాయించే సమయంలో ఉన్న ఆలోచన ఎలా ఉందో అనే విమర్శలూ వినిపిస్తున్నాయి.

**మారింది నాయకులా.. ఓటర్లా:**

తమ భవిష్యత్తు కోసం నాయకులు పార్టీలు మారడం



2 లో..

# భవిష్యత్తు తెలంగాణ కోసం రేవంత్‌రెడ్డి కృషి

కొండగట్టు అభివృద్ధికి కేసిఆర్ ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదు

ప్రజల అభ్యున్నతికే సంక్షేమ పథకాలు

ఓటు అడిగా హక్కు కాంగ్రెస్ పార్టీకే ఉంది

మెట్ట భూములకు నీటి సౌకర్యం

సీఎం సభ ఏర్పాట్లను పరిశీలించిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

చొప్పదండి, ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి భవిష్యత్తు తెలంగాణ కోసం కృషి చేస్తున్నారని వ్యవసాయ శాఖ మంత్రి కరీంనగర్ జిల్లా ఇన్చార్జి



2 లో..

# రాజకీయ వ్యభిచారి కాంగ్రెస్

గాంధీభవన్ లోనే ఫిరాయింపు ఎమ్మెల్యేల సంసారం

స్పీకర్ పదవికి మచ్చ తేవడం న్యాయమేనా?

మాకు భయపడి కేటీఆర్ సిరిసిల్లలోనే అడ్డాపెట్టి ఓటుకు రూ.10 వేలు ఇస్తున్నారు

కేంద్రం నిధులిస్తే...ఆ నిధులను మింగి సిరిసిల్లను వరదల్లో ముంచుతున్నరు

కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్

సిరిసిల్ల బ్యూరో, ప్రభాతవార్త

ఫిరాయింపుల విషయంలో కాంగ్రెస్ పార్టీ రాజకీయ వ్యభిచారం చేస్తోందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ధ్వజమెత్తారు. ఆయా ఎమ్మెల్యేలు పార్టీ ఫిరాయించినట్లు ఆధారాల్లేవంటూ శాసనసభ స్పీకర్ తీర్పు ఇవ్వడం దుర్మార్గమని అన్నారు. "స్పీకర్ నిజాయితీ పరులని

# పార్టీ మార్పు ఓటరు తీర్పు..?

## మొదటి పేజీ తరువాయి..

స్వతంత్ర భారతంలో సర్వ సామాన్యమైనా ఘట్టమే.. మారుతున్న పార్టీలకు అనుగుణంగా తమ ఓటు బ్యాంకును తీసుకెళుతున్నారా అనేది అక్కడ ప్రశ్న...పార్టీ మారిన నాయకులు అభివృద్ధి కోసం, ప్రజల ఆలోచనలకు అనుగుణంగా అంటూ చెప్పే సాధారణ కారణాలు టెక్నాలజీ ముందు ఓడిపోతున్నాయనీ చెప్పడంలో సందేహపనక్కర్లేదేమో. అయితే ఓటర్ల నిర్ణయం కూడా కొన్ని సార్లు నాయకులకు అర్థం కాని పరిస్థితి ఉంటుందనుకోవచ్చు. కుల, మత, ధన బలాలే రాజ్యమేలుతున్న నేటి రాజకీయ పరిస్థితుల్లో కొన్ని సార్లు ఓటరు కూడా ఆత్మ విమర్శ చేసుకుంటున్నట్టు సమాచారం. మార్పు మంచిదే అనే నినాదంతో ముందుకు వెళ్ళడానికి చేసే ప్రయత్నాల్లో ఎక్కడ చూసినా పాత నాయకులే కొత్త కండువాలతో దర్శనమిస్తూ కనబడుతున్నట్లు విమర్శలు లేకపోలేదు. అయితే ఓటరు మహాశయులు కూడా పొద్దున వేసుకున్న కండువా సాయంత్రానికి మారుస్తూ నాయకులకు చుక్కలు చూపిస్తు న్నారనేది కూడా ఆలోచించాల్సిన విషయమే. అక్కడ మారుతున్నది నాయకులా లేక ఓటర్లా అనే విషయం తలపండిన రాజకీయ విశ్లేషకులకు కూడా అంతుపట్టని విషయంగానే గోచరిస్తున్నట్టు సమాచారం..

**ఎవరిని చూసి ఓటేయ్యాలి:**

విచిత్రమైన విషయం ఏంటంటే కొంతమంది పార్టీనే నమ్ముకున్న కార్యకర్తలు అన్ని పార్టీలలో ఉండే విషయం జనులందరికీ విదితమే. గతంలో ఎవరినైతే శత్రువుగా చూసి, వారికి వ్యతిరేకంగా పని చేస్తారో వారే ప్రస్తుత పరిస్థితుల్లో వారి నాయకుడిగా టిక్కెట్ సాధించడంతో ఎటూ పాలుపోని పరిస్తితుల్లో ఉన్నట్టు చర్చించుకోవడం గమనార్హం. అసలు గెలిచే అవకాశం లేని అభ్యర్థులను తమ నెత్తిన పెట్టీ, గెలిపించాల్సిన బాధ్యత ఇవ్వడంతో మింగలేక, కక్కలేక కొట్టుమిట్టాడుతున్నారని సదరు కార్యకర్తల సన్నిహితులే తెలపడం విశేషం. అయినప్పటికీ మనస్సు చంపుకొని మరి పని చేస్తున్నా, ప్రచారంలో ఎవరిని చూసి ఓటేయాలి అంటూ ప్రజలు మొహం మీదే నవ్వుతున్నట్టు గుసగుసలు వినిపిస్తున్నాయి..ఇన్ని రోజులు ప్రజల మధ్య ఉండి సంపాదించిన పేరు, ప్రఖ్యాతలు అధిష్టానాలు తీసుకున్న నిర్ణయాల మూలంగా చెడిపోతున్నట్టు సన్నిహితుల దగ్గర ఆవేదన వ్యక్తం చేస్తున్నట్లు తెలుస్తుంది.

**కార్యకర్తల వైఖరేంటి...?**

కొత్త చుట్టం వస్తె కోడిని కోసినట్టు, టికెట్ల కేటాయింపు తరువాత తమ పరిస్థితి కూడా అలాగే అయినట్టు దాదాపు అన్ని పార్టీల్లో ఉన్న కొందరు కార్యకర్తలు చర్చించుకుంటున్నారు. నిన్న రాష్ట్ర పార్టీ, నేడు కేంద్ర పార్టీ అంటూ గోడ దూకుతున్న నాయకులతో కార్యకర్తలు పోలేక, కొత్త నాయకుల వద్ద ఇమడలేక రెంటికి చెడ్డ రేవడిలా తమ పరిస్థితి ఉందని అంతర్గత సమావేశాల్లో చర్చిస్తున్నట్టు విశ్వసనీయ సమాచారం. కొందరు కార్యకర్తలు మాత్రం నాయకుడి వెంటే అంటూ, పార్టీలు మారుతున్న క్రమంలో ఎదురయ్యే పాట్లు విచిత్రంగా ఉన్నట్టు చెపుతున్నారు. ఆ ఊరి రాజు ఈ ఊరి బంటు అన్నట్టుగా పార్టీ మారిన కార్యకర్తల పరిస్థితి ఉందంటే అతిశయోక్తి లేదేమో. అలాగని ఉన్న పార్టీలోనే ఉన్నా కూడా కొత్త నాయకులతో వారి పరిస్థితి కూడా అగమ్యగోచరంగా ఉందనే విషయం ఒకరికొకరు చర్చిస్తున్నట్లు తెలుస్తుంది.

ఏది ఏమైనా పార్టీలు మారుతూ నాయకులు తమ పబ్బం గడుపుకుంటుండగా, పార్టీని నమ్మి పని చేస్తున్న కార్యకర్తలు మాత్రం రాజకీయ చదరంగంలో సమిదలే అవుతున్నట్టు ఆరోపణలు ఉన్నాయి. ఇక ప్రజల వద్ద పేరు పాయె, కొత్త నాయకుల వద్ద పేరు లేకపోయే అంటూ మదనపడుతూనే ఉన్నట్లు సమాచారం...అయితే నాయకులు, నేతలు ఓటర్ల నాడీనీ పట్టడంలో వెనకంజలో ఉన్నట్లు రాజకీయ విశ్లేషకులు అభిప్రాయ పడుతున్నారు. మరి నేతలు చొక్కాలు మార్చినంత ఈజీగా పార్టీలు మారుస్తుండగా, ఓటర్లు ఎవరికి పట్టం కడతారో వేచి చూడాల్సిందే..

# భవిష్యత్తు తెలంగాణ కోసం రేవంత్‌రెడ్డి కృషి

## మొదటి పేజీ తరువాయి..

మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు ఈ మేరకు గురువారం చొప్పదండి నియోజకవర్గం కేంద్రంలోని గుమ్మలాపూర్ గ్రామంలో నిర్వహించే ముఖ్యమంత్రి బహిరంగ సభ స్థల పరిశీలన చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యంతో కలిసి పరిశీలించిన అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు గత ప్రభుత్వం పోటీల నిర్మాణానికి భూమి పూజలు చేసి వదిలిపెట్టిందని నేడు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడంతోనే పోటీల నిర్మాణాన్ని చేపట్టి అన్నదాతలకు సాగునీరును అందిస్తున్నామని అన్నారు గత ప్రభుత్వం కొండగట్టుకు నిధులు కేటాయించమని చెప్పడం విడ్డూరంగా ఉందని అన్నారు కనీసం ఒక్క రూపాయి కూడా కేసీఆర్ ప్రభుత్వ హాయంలో కొండగట్టు అభివృద్ధికి కేటాయించలేదని ఆరోపించారు కొండగట్టు అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం మాస్టర్ ప్లాన్ ఏర్పాటు చేస్తుందని అన్నారు ప్రభుత్వం చేపట్టే సంక్షేమ పథకాలన్నీ ప్రజల అభ్యున్నతి కోసమే ఏర్పాటు చేసి అమలు చేస్తున్నామని ఓటు అడిగే హక్కు కేవలం కాంగ్రెస్ పార్టీకి మాత్రమే ఉందని అన్నారు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని మున్సిపాలిటీలలో కార్పొరేషన్లలో కాంగ్రెస్ జెండా ఎగురుతుందని అన్నారు గత సర్పంచ్ ఎన్నికలలో ఉప ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ సత్తా చాటిందాన్ని అదే సత్తా పురపాలక సంఘం నగరపాలక సంఘం ఎన్నికలలో ఉంటుందని అన్నారు లేనిపోని రాజకీయాలు చేస్తున్నారని ఇష్టం వచ్చినట్లుగా మాట్లాడుతున్నారని తమకు ఇంకా మూడేళ్ల సమయం ఉందని మేము తలుచుకుంటే లాగుల తొండలు కూడా ఎక్కించగలమని అన్నారు

ఆర్ఎస్పి ప్రవీణ్ కుమార్ దిగజారుడు రాజకీయాలు చేయడం మానుకోవాలని సూచించారు బి ఆర్ ఎస్ పార్టీ నాలుగు యూట్యూబ్ ఛానల్ లను చెక్కభజన చేసేలా పెట్టుకుని చిందులు వేస్తుందని అన్నారు రాష్ట్రంలోని అన్ని స్థానాలను కైవసం చేసుకుంటామని పేర్కొన్నారు మెట్ట ప్రాంతాలకు నీటి వసతులను కల్పించేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభోత్సవాలను చేస్తారని పేర్కొన్నారు రహదారులు విద్య వైద్యంలను ముఖ్యమంత్రి ప్రత్యేక శ్రద్ధతో చూస్తున్నారని పేర్కొన్నారు

# రాజకీయ వ్యభిచారి కాంగ్రెస్

## మొదటి పేజీ తరువాయి..

మీపై కాంగ్రెస్ ఒత్తిడి తెస్తోంది. ఎందుకంటే ఫిరాయింపు ఎమ్మెల్యేలు గాంధీభవన్ లోనే సంసారం చేస్తున్నరు. జిల్లా కాంగ్రెస్ ఆఫీసుల్లో మీటింగ్ లు పెడతారు. వాళ్ల చేతికే బి.ఫాంలు ఇస్తరు. కళ్ల ముందే ఇవన్నీ కన్పిస్తున్నా పార్టీ మారినట్లు ఆధారాల్లేవని కేసు కొట్టివేయడం దారుణం."అని విమర్శించారు. ఇలాంటి తీర్పులతో ప్రజాస్వామ్యం అపహాస్యమవుతోందన్నారు. రాజ్యాంగబద్దమైన స్పీకర్ పదవిపై మచ్చ పడి చరిత్ర హీనులు కావొద్దని కోరారు. ఈ సందర్భంగా ఫిరాయింపు ఎమ్మెల్యేలున్న నియోజకవర్గ ప్రజలను ఉద్దేశించి "మీ నియోజకవర్గంలో ఓట్ల కోసం వస్తున్న మీ ఫిరాయింపు ఎమ్మెల్యేలు ఏ పార్టీలో ఉన్నారో అడగలని ఈ ఎన్నికల్లో ఏ పార్టీకి ఓటేయాలి? ఏ అభ్యర్థిని గెలిపించాలని నిలదీయండని పిలుపునిచ్చారు. మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా సిరిసిల్ల కు విచ్చేసిన కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ అంబేద్కర్ సర్కిల్ వద్ద నిర్వహించిన స్ట్రీట్ కార్నర్ మీటింగ్ లో పాల్గొన్నారు. బీజేపీ జిల్లా అధ్యక్షులు రెడ్డబోయిన గోపి, రాష్ట్ర అధికార ప్రతినిధి జె.సంగప్పతోపాటు పార్టీ జిల్లా నేతలు, బీజేపీ పక్షాన పోటీ చేస్తున్న అభ్యర్థులంతా పాల్గొన్నారు. ఈ సందర్భంగా అక్కడికి తరలి ప్రజలను ఉద్దేశించి బండి సంజయ్ ప్రసంగించారు. మాకు భయపడి కేసీఆర్ కొడుకు సిరిసిల్లలోనే అడ్డాపెట్టి ఓటుకు రూ.10 వేలు ఇస్తున్నడటని విమర్శించారు. మొన్నటిదాకా సిరిసిల్ల మున్సిపల్ పీఠాన్ని బీఆర్ఎస్ కు అప్పగిస్తే... ఏం జరిగింది? వానొస్తే గల్లీలన్నీ మునిగిపోతున్నయ్. ఆఖరికి జిల్లా కలెక్టరేట్ కూడా మునిగిపాయే. పడవల్లో, ట్రాక్టర్లలో పోవాల్సిన దుస్థితి వచ్చిందన్నారు. మురికి నీటి శుద్ధి ప్లాంట్ పేరిట పద్మనగర్లో ఎస్ టి పి ప్లాంట్ నిర్మిస్తే ఏమైంది? మురికి కాలువ నీళ్లన్నీ ఊళ్లకు వస్తున్నయ్. తలకాయ ఉన్నోడు ఎవడైనా అట్ల చేస్తరా? అని ప్రశ్నించారు. వస్త్ర పరిశ్రమ మొత్తం సిరిసిల్లలో ఉంటే... నూలు (యారన్) డిపోను వేములవాడలో పెడతారా ఎవరైనా? డిపో ఈడ పెడితే వాళ్ల కమీషన్లన్నీ తెలుస్తదని ఆడ పెట్టిర్రు. ప్రతి కిలో పై కాంగ్రెస్ నేతలు కమిషన్లు దొబ్బుతున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ రెండేళ్ల పాలనలో సిరిసిల్లలో ఒక్కటంటే అభివృద్ధి కార్యక్రమం కూడా చేయలేదని సిమెంట్ రోడ్లు, మురికి కాలువలు లాంటి మౌలిక వసతులు కల్పనలో కాంగ్రెస్ విఫలమైందనిసుందరీ కరణ పేరిట సిరిసిల్ల కొత్త చెరువును పూ డిక చేయకుండా, మధ్యలో ఐలాండ్ నిర్మించి దాని నీటిలో సామర్థ్యాన్ని గత బీఆర్ ఎస్ ప్రభుత్వం తగ్గించిందన్నారు. కొత్తచెరువు నీళ్లు కొద్దిపాటి వర్షానికి ఊర్లోకి వస్తున్నాయని ఇదంతా బీఆర్ఎస్ ప్రభుత్వ నిర్వాకమేనని మండిపడ్డారు. ఇక టెక్స్టైల్ పార్క్ పరిస్థితి దారుణంగా ఉందని పరిశ్రమలు మూతపడ్డాయని 220 యూనిట్లు నడవాల్సి ఉంటే ఇప్పుడు, పది షెడ్లలో పని ఉందని 200 షెడ్లు మూతపడ్డాయి నేత కార్మికులకు ఉపాధి కల్పించడంలో రెండు ప్రభుత్వాలు విఫలమయ్యాయని విమర్శించారు. సిరిసిల్ల పట్టణంలో రఘుడు, చందంపేట, ముష్టి పెల్లి, చిన్న బోనాల, పెద్ద బోనాల, పెద్దూరు, సర్దాపూర్ వంటి ఏడు శివారు గ్రామాలను బలవంతంగా సిరిసిల్లలో కలిపి, అక్కడి ప్రజలకు ఉపాధి హామీ లేకుండా బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిందన్నారు. ఈ ఏడు గ్రామాలను సిరిసిల్ల మున్సిపాలిటీలో విలీనం నుంచి తప్పించి మళ్లీ గ్రామ పంచాయతీలుగా చేస్తామని కాంగ్రెస్ నేతలు హామీ ఇచ్చిన విస్మరించారని పదేళ్లలో విలీన గ్రామాల్లో మురికినీటి సమస్య రోడ్ల సమస్య ఎప్పటిలాగే ఉందని పైపెచ్చు ఇంటి పన్నులు ఇతర ట్యాక్స్ లు పెంచారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో రాజకీయ వ్యభిచారం చేస్తోందని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు గాంధీభవన్ లో సంసారం చేస్తున్నారని కాంగ్రెస్ కార్యకర్తలతో మీటింగ్ లు పెడుతున్నారని ఆరోపించారు. బీజేపీ మీ మాదిరిగా రాజకీయ వ్యభిచారం చేయదు. ప్రజాస్వామ్య స్ఫూర్తితో పనిచేస్తోంది. ఇతర పార్టీల ఎమ్మెల్యేలు మా వద్దకు రావాలంటే రాజీనామా చేయాల్సిందే. ఈటల రాజేందర్, కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఎమ్మెల్యే పదవులకు రాజీనామా చేశాకే బీజేపీలోకి తీసుకున్నామనే విషయాన్ని గుర్తుంచుకోవాలని పేర్కొన్నారు.



# ప్రజా పాలనకే ప్రజల జైజేలు..

**పెద్దపల్లి, ప్రభాతవార్త**

రాష్ట్రంలో కొనసాగుతున్న ఇందిరమ్మ రాజ్యం, ప్రజా ప్రభుత్వ పాలనపై ప్రజల్లో ఉన్న నమ్మకమే రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని భారీ మెజారిటీతో గెలిపిస్తుందని రాష్ట్ర ఐటీ మరియు పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు అన్నారు. తెలంగాణ మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో బుధవారం జిల్లా కేంద్రంలోని గోల్డెన్ తులిప్ బ్యాంకెట్ హాల్‌లో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రాష్ట్ర ఐటీ మరియు పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు, పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావుతో కలిసి పాల్గొని ఎన్నికల శంఖారావం పూరించారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ, గత బి.ఆర్.ఎస్ ప్రభుత్వం పదేళ్ల పాలనలో రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను పూర్తిగా చిన్నాభిన్నం చేసిందని, పట్టణాలను మరియు పల్లెలను గాలికొదిలేసిందని విమర్శించారు. అస్తవ్యస్తమైన ఆర్థిక స్థితిని కాంగ్రెస్ ప్రభుత్వం గాడిలో పెట్టి, ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తూ ముందుకు వెళ్తున్నామని ధీమా వ్యక్తం చేశారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం సైతం పెద్దపల్లి జిల్లాకు నిధులు కేటాయించకుండా అన్యాయం చేసిందని, కేవలం కాంగ్రెస్ ప్రభుత్వంతోనే పట్టణాల అభివృద్ధి సాధ్యమని ఆయన స్పష్టం చేశారు.

పెద్దపల్లి పట్టణ అభివృద్ధికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని, జిల్లా కేంద్రంలో నూతన ఐటీ పార్కుకు శంకుస్థాపన చేశామని, తెలిపారు. గత ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను అరకొరగా కట్టి లబ్ధిదారులను మోసం చేస్తే, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఎమ్మెల్యే విజయరమణ రావు ప్రత్యేక చొరవ తీసుకుని ఆ ఇళ్లకు మౌలిక సదుపాయాలు కల్పించి అర్హులకు అందజేశారని కొనియాడారు. గృహజ్యోతి పథకం ద్వారా ఉచిత విద్యుత్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రైతు భరోసా, దేశంలోనే మొట్టమొదటిసారిగా పేదలకు సన్న బియ్యం అందిస్తున్న ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ అని గుర్తు చేశారు. ఆరోగ్యశ్రీ పరిమితిని రూ. 10 లక్షలకు పెంచి నిరుపేదలకు అండగా నిలిచామని, అలాగే గ్రూప్1, గ్రూప్2 వంటి పోటీ పరీక్షలు నిర్వహించి నిరుద్యోగ యువతకు ప్రభుత్వ, ప్రైవేట్ రంగాల్లో ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నామని తెలిపారు. పెద్దపల్లి నియోజకవర్గంలో ఇప్పటికే బస్సు డిపో, బైపాస్ రోడ్డు, కొత్త పోలీస్ స్టేషన్ల నిర్మాణం, ఐటిఐలను అడ్వాన్స్ టెక్నాలజీతో ఆధునీకరించడం వంటి పనులు పూర్తి చేశామని మంత్రి వివరించారు. రాబోయే మూడేళ్లలో అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇళ్లు మంజూరు చేస్తామని, ప్రతి నియోజకవర్గానికి 3500 చొప్పున ఇప్పటికే ఇళ్లు మంజూరు చేశామని చెప్పారు. మున్సిపల్ కౌన్సిల్ పారదర్శకంగా నడవాలంటే సరైన అభ్యర్థులను ఎన్నుకోవాలని, కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపిస్తే పార్టీలకతీతంగా కమిటీని ఏర్పాటు చేసి అభివృద్ధి పనులకు వేగంగా అనుమతులు ఇస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి గోపగాని సారయ్య గౌడ్‌తో పాటు జిల్లా ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. జిల్లాలోని మూడు మున్సిపాలిటీలు, కార్పొరేషన్‌లో కాంగ్రెస్ పార్టీని భారీ మెజారిటీతో గెలిపించి పట్టణ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని మంత్రి పిలుపునిచ్చారు.

# మున్సిపల్ ఎన్నికలు విజయవంతం చేయాలి

**మహబూబాబాద్ ప్రతినిధి, ప్రభాతవార్త:**

అన్ని విభాగాల సమన్వయంతో మున్సిపల్ ఎన్నికలు విజయవంతంగా నిర్వహించాలని ఎన్నికల సాధారణ పరిశీలకులు శ్యామ్‌ప్రసాద్ లాల్ తెలిపారు. బుధవారం పోలింగ్ కేంద్రాలు, కౌంటింగ్ సెంటర్, కాల్, మీడియా సెంటర్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల నిర్వహణపై ఎలాంటి సమస్యలు ఉన్నా కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన ప్రత్యేక కంట్రోల్ రూమ్ నెంబర్ 7995074803 ని సంప్రదించాలన్నారు. మీడియా సెంటర్‌లో నిత్యం ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ద్వారా వచ్చే వార్తలను గమనిస్తూ ఉండాలన్నారు. ఎన్నికల కమిషన్ సూచించిన నిబంధనలు పాటించాలన్నారు. పోలింగ్ కేంద్రాలు, పంపిణీ కేంద్రాల వద్ద పోలింగ్ సిబ్బందికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జెసి అనిల్ కుమార్, కాల్‌సెంటర్ నోడల్ అధికారి హనుమనాయక్, మున్సిపల్ కమిషనర్ రాజేశ్వర్, డిఈ ఉపేందర్, టిపిఓ సాయిరాం తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధిలో పారదర్శకంగా ముందుకు వెళ్తాం: మంత్రి శ్రీధర్ బాబు

మంథని ప్రభాతవార్త ;



మంథని మున్సిపాలిటీ ప్రజలకు ఎటువంటి రూపాయి ఖర్చు లేకుండా పరిమిషన్ లో ప్రజలకుఅందాల్సిన పథకాల విషయంలో ఎలాంటి అవినీతి జరగకుండా పారదర్శకంగా ముందు వెళ్తామని మంత్రి శ్రీధర్ బాబు స్పష్టం చేశారు. బుధవారం ఆయన మందని పట్టణంలో పలు వార్డుల్లో పర్యటించి ప్రజలతో మాట్లాడారు మంథని పట్టణ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల ద్వారా రహదారులు, పరిపాలన, ఆరోగ్యం, విద్య, పట్టణ సౌకర్యాలు వంటి అన్ని రంగాలు సమగ్రంగా బలోపేతం చేయడానికి ముఖ్యమంత్రి ర పూర్తి స్థాయిలో బడ్జెట్ కేటాయించారని వాటిని ఆచరణలో పెడుతున్నామని మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఇంటింటికి పథకాలు అందజేస్తామని మంత్రి శ్రీధర్ బాబు స్పష్టం చేశారు. బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో ఏ సంక్షేమం అర్హుల దరిచేరకుండా వారిని నమ్మించి మోసం చేసిన ఘనత ముమ్మాటికీ వారిదేనని ఎద్దేవా చేశారన్నారు. ఇప్పుడు తాము చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక విషప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. ఇప్పటికే మంథని మున్సిపాలిటీ పరిధిలోని అన్ని వార్డుల్లో అభివృద్ధి పనులు పరుగులు పెడుతున్నాయని, మంథని పట్టణం రాష్ట్రానికే రోల్ మోడల్‌గా తీర్చిదిద్దుతానని పేర్కొన్నారు. ప్రజల విశ్వాసం మరియు ప్రజల ఆశీర్వాదాలతో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులందరూ ఘన విజయం సాధించి,మంథని పట్టణాన్ని అభివృద్ధి పథంలో ముందుకు నడిపిస్తామని పార్టీ నాయకత్వం ధీమా వ్యక్తం చేశారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు మున్సిపల్ కౌన్సిల్ అభ్యర్థులు ఉన్నారు.

## బాగా చదవండి 2.2 కోట్ల నగదు బహుమతి పొందండి

రామగిరి ప్రభాతవార్త

కష్టపడి చదివి శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ వారి 2.2 కోట్ల నగదు బహుమతి పొందండి అని శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ సెంటినరీ కాలనీ బ్రాంచ్ మేనేజర్ ఎల్లబోయిన మహేష్ అన్నారు. బుధవారం రామగిరి మండలం నాగేపల్లి గ్రామం లోని జిల్లా పరిషత్ పాఠశాలలో శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ ఆధ్వర్యంలో "చదువుకో తెలంగాణ"పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం చేయడం జరిగింది.. ఈ సందర్భంగా బ్రాంచ్ మేనేజర్ మహేష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల ప్రతిభను ప్రోత్సహించేందుకు శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ సంస్థ చేపట్టిన మిషన్ 10వ తరగతి" కార్యక్రమం అభినందనీయమని, చదువుతోనే సమాజంలో మార్పు సాధ్యమవు తుందని,ప్రతిభావంతులైన విద్యార్థులకు ఇటువంటి కార్యక్రమాలు గొప్ప ప్రోత్సాహమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా మొత్తం రూ.2.2 కోట్ల నగదు బహుమతులను విద్యార్థులకు అందజేయనున్నారు. రాష్ట్రంలో మొట్ట మొదటి స్థానాన్ని పొందిన విద్యార్థికి రూ.5 లక్షలు,రెండవ స్థానానికి రూ.3 లక్షలు,ప్రతి జిల్లా టాపర్‌కు రూ.2 లక్షలు,119 అసెంబ్లీ ప్రతి నియోజకవర్గ టాపర్ కు రూ.1 లక్ష చొప్పున,అలాగే 612 మండలాలలో టాపర్లకు రూ.10 వేల చొప్పున నగదు బహుమతులు అందజేయ నున్నట్లు సంస్థ యజమాన్యం తెలిపింది..ఈ పథకం తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలల్లో 2026 మార్చిలో జరిగే పదవ తరగతి పరీక్షలకు హాజరవుతున్న విద్యార్థులకు మాత్రమే వర్తిస్తుందని తెలిపారు.ప్రభుత్వంతో పాటు శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ వంటి సంస్థలు విద్యారంగానికి తోడ్పడటం అభినందనీయమని అన్నారు.ఈ కార్యక్రమాన్ని విద్యార్థులు పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జి మాధవిలత, శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ ఉద్యోగులు జక్కుల మధుకర్, బోయిని శ్రీధర్, పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## బేగంపేట హజ్రత్ సయ్యద్ తాజుద్దీన్ బాబా దర్గాలో ఉర్సు ఉత్సవాలు

రామగిరి ప్రభాతవా

ర్తామగిరి మండలం బేగంపేటలోని ప్రసిద్ధ హజ్రత్ సయ్యద్ తాజుద్దీన్ బాబా దర్గాలో ఈ నెల 8న ఉర్సు ఉత్సవాలు భక్తుల సందడి మధ్య ఘనంగా నిర్వహించనున్నట్లు దర్గా చైర్మన్ కట్ట శ్రీనివాస్ తెలిపారు. ఇందులో భాగంగా ఆదివారం సాయంత్రం నుంచి ప్రత్యేక కార్యక్రమాలను ఏర్పాటు చేసినట్లు ఆయన వెల్లడించారు. ఆదివారం సాయంత్రం 4.30 గంటలకు దర్గా సమీపంలోని నవాబ్ పేట లో గల ఇంటి వద్ద నుంచి గంధం (సందల్) ర్యాలీ ఊరేగింపు నిర్వహించనున్నట్లు తెలిపారు. సంప్రదాయబద్ధంగా నిర్వహించే ఈ సందల్ ఊరేగింపులో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని బాబాకు గంధం సమర్పించనున్నారు. ఈ ర్యాలీతో ఉర్సు ఉత్సవాలకు ఆధ్యాత్మిక వాతావరణం మరింత ఉట్టిపడనుందని పేర్కొన్నారు.అదే రోజు సాయంత్రం 6.30 గంటలకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అన్ని వర్గాల భక్తులు పాల్గొని అన్నదాన సేవలో భాగస్వాములవ్వాలని నిర్వాహకులు కోరారు. అనంతరం రాత్రి 8.00 గంటలకు కవ్వాలి ప్రోగ్రాం ప్రారంభమవుతుందని, ప్రసిద్ధ కవ్వాలి కళాకారులు పాల్గొని భక్తులను అలరించనున్నారని తెలిపారు.ఉర్సు ఉత్సవాల సందర్భంగా దర్గా పరిసరాల్లో ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు, భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అవసరమైన సౌకర్యాలు కల్పిస్తున్నామని చైర్మన్ కట్ట శ్రీనివాస్ తెలిపారు. ఈ కార్యక్రమాలకు సమీప గ్రామాల నుంచి కాకుండా ఇతర ప్రాంతాల నుంచి కూడా భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చే అవకాశం ఉందన్నారు. ఈ పవిత్ర ఉర్సు ఉత్సవాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని బాబా ఆశీస్సులు పొందాలని దర్గా కమిటీ తరఫున కట్ట శ్రీనివాస్ విజ్ఞప్తి చేశారు.

## 6వ వార్డులో పారిశుద్ధ్య పనులు



ముత్తారం, ప్రభాతవార్త:

ముత్తారం మండలం ఖమ్మంపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని 6వ వార్డు గొల్లవాడలో పారిశుద్ధ్య పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. గత 3 రోజుల క్రితం డ్రైనేజీల్లో పూడిక తీత పనులు వార్డు సభ్యురాలు వేల్పుల మణీశ్వరీ శ్రీశైలం ఆధ్వర్యంలో చేపట్టారు. ఈ సందర్భంగా పారిశుద్ధ్య కార్మికులు పూడిక తీతలో తీసిన చెత్తా చెదారాన్ని పంచాయతీ ట్రాక్టర్ సహాయంతో డంపింగ్ యార్డుకు తరలించారు.

## మాజీ ఎమ్మెల్యేకు నివాళి అర్పించిన మాజీ సర్పంచ్



ముత్తారం, ప్రభాతవార్త:

మంథని మాజీ ఎమ్మెల్యే చందుపట్ల రాంరెడ్డి అనారోగ్యంతో మంగళవారం మృతి చెందారు. ఈ సందర్భంగా ఖమ్మంపల్లి మాజీ సర్పంచ్ సముద్రాల రమేష్ హైదరాబాద్‌లోని కోకా పేటలో గల నివాసంలో రాంరెడ్డి భౌతిక కాయాన్ని సందర్శించి, పూలమాల వేసి నివాళి అర్పించారు. అలాగే రాంరెడ్డి కుటుంబ సభ్యులకు రమేష్ ప్రగాఢ సంతాపాన్ని ప్రకటించారు.

## బ్రాహ్మణ యువజన మహాసభను విజయవంతం చేయండి

రామగిరి ప్రభాతవార్త

సేవా వాహిని రాష్ట్ర యూత్ టీం బిఎస్ వీవై ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బ్రాహ్మణ యువజన మహాసభ - అభివృద్ధి, ఐక్యత కార్యక్రమం ఈ నెల 8న ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు మల్కాజ్ గిరిలోని పద్మావతి ఫంక్షన్ హాల్, పోలీస్ స్టేషన్ లైన్‌లో జరగనుందనీ రాష్ట్రంలోనే తొలిసారిగా బ్రాహ్మణ యువతీ-యువకులను ఐక్యతతో పాటు ప్రగతి మార్గంలో నడిపించాలనే సంకల్పంతో ఈ మహాసభను నిర్వహిస్తున్నట్లు ఆ సంఘం డివిజన్ ఇంచార్జి శివ చందర్ శర్మ తెలిపారు. బ్రాహ్మణ యువత ప్రస్తుత సవాళ్లు, ఉపాధి అవకాశాలు, ఆర్థిక సాధికారత, బ్రాహ్మణ మహిళల అభ్యున్నతి వంటి కీలక అంశాలపై ఈ సభలో విస్తృత చర్చలు జరగనున్నాయి. వివాహ వేదిక, ధర్మ-సంస్కృతి సంరక్షణ, అర్చకులు, పురోహితులు, వేద పండితులకు ప్రోత్సాహం, యువత భవిష్యత్ , విద్య, నైపుణ్యాభివృద్ధి, ఉద్యోగ అవకాశాలు, నాయకత్వ వికాసం వంటి అంశాలు ప్రధాన అజెండాగా ఉంటాయని తెలిపారు. బ్రాహ్మణ సంక్షేమ పరిషత్ ద్వారా అందుతున్న పథకాలను నిరంతరం కొనసాగించేలా ప్రభుత్వానికి విన్నపం చేస్తుందని పేర్కొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న బ్రాహ్మణ యువజన మహాసభను జయప్రదం చేయాలని కోరారు.




## ఇన్‌స్టాగ్రామ్‌లో మైనర్ బాలికకు వేధింపులు..

### మైనర్ బాలుడిపై పోక్సో కేసు నమోదు...

### చందుర్తి సిఐ వెంకటేశ్వర్లు

చందుర్తి ప్రభాత వార్త

ఇన్‌స్టాగ్రామ్ ద్వారా మైనర్ బాలికకు అసభ్యకరమైన సందేశాలు పంపుతూ, ఫొటోలు షేర్ చేసి ప్రేమించాలని ఒత్తిడి చేస్తూ బెదిరింపులకు పాల్పడిన మైనర్ బాలుడిపై పోక్సో కేసు నమోదు చేసినట్లు చందుర్తి సీఐ వెంకటేశ్వర్లు తెలిపారు, సీఐ తెలిపిన వివరాల ప్రకారం చందుర్తి మండలం బండపల్లి గ్రామానికి చెందిన మైనర్ బాలుడు తన ఇన్‌స్టాగ్రామ్ ఐడీ నుంచి మైనర్ బాలిక ఐడీకి అసభ్యకరమైన మెసేజ్‌లు పంపడంతో పాటు, ప్రేమను అంగీకరించకపోతే ఆమె గురించి తల్లిదండ్రులకు అనుచితంగా చెబుతానని బెదిరించినట్లు ఆరోపణలు ఉన్నాయి.ఈ ఘటనపై మైనర్ బాలిక తల్లి ఫిర్యాదు మేరకు పోలీసులు పోక్సో చట్టం కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. దర్యాప్తు అనంతరం మైనర్ బాలుడిని బుధవారం జువెనైల్ బోర్డు ఎదుట సత్ప్రవర్తన కోసం హాజరుపరిచినట్లు సీఐ తెలిపారు. సోషల్ మీడియా వేదికగా అసభ్యకరమైన సందేశాలు పంపుతూ బాలికలు, మహిళలను వేధించే వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై రమేష్ పాల్గొన్నారు.




## కల్వచర్లలో యువకుడు ఆత్మహత్య

రామగిరి ప్రభాతవార్త



రామగిరి మండలం కల్వచర్ల గ్రామ పంచాయితీ పరిధిలోని గోకుల్ నగర్‌కు చెందిన బాదం రవికిరణ్ (21) అనే యువకుడు ఆత్మహత్యకు పాల్పడ్డ ఘటన స్థానికంగా విషాదాన్ని నింపింది. మంగళవారం రాత్రి గడ్డి మందు సేవించిన రవికిరణ్‌ను గమనించిన కుటుంబ సభ్యులు వెంటనే చికిత్స నిమిత్తం హైదరాబాద్‌లోని ఓ ప్రైవేటు ఆస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందినట్లు బాధిత తల్లిదండ్రులు లక్ష్మి, సత్తయ్య తెలిపారు.ఉపాధి లేకపోవడం వల్ల ఏర్పడిన మనస్తాపంతోనే తమ కుమారుడు ఆత్మహత్యకు పాల్పడ్డాడని కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకున్న రామగిరి పోలీసులు ఘటనపై దర్యాప్తు ప్రారంభించారు.

## ప్రతి కూలికి ఉపాధి కల్పించాలి

రామగిరి ప్రభాతవార్త

ఉపాధి హామీ పథకంలో ప్రతి గ్రామానికి రోజుకు వందమంది కూలీలకు తగ్గకుండా ప్రతి కూలికి ఉపాధి కల్పించాలని ఏపీడి సత్యనారాయణ అన్నారు.మంథని క్లస్టర్ పరిధిలోని రామగిరి, కమాన్పూర్, ముత్తారం, మంథని, నాలుగు మండలాల సంబంధించి క్షేత్ర సహాయకులకు మరియు సాంకేతిక నాయకులకు బుధవారం కమాన్పూర్ మండల పరిషత్ కార్యాలయంలో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏపీడి సత్యనారాయణ మాట్లాడుతూ ముఖ్యంగా ప్రతికూలికి ఉపాధి కల్పించడం, ఏప్రిల్ 1, వి బి జి రాంజీ పథకం అమలు అవుతున్న సందర్భంగా2025 26, సంవత్సరానికి సంబంధించి ఎన్ఆర్ఈజీఏ, పనులను మొత్తం మార్చి 31 వరకు పూర్తి చేయాలనిసూచించారు. ఈ కార్యక్రమంలో గట్టయ్య, కోటేష్ , ఏపీవో లావణ్య, టీఏలు, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

# సర్ సి.వి. రామన్ యంగ్ జీనియస్ అవార్డు అందుకున్న కేపీఎస్ విద్యార్థులు

కోరుట్ల, ప్రభాతవార్త :



విద్యార్థుల్లో విద్యా ప్రతిభను ప్రోత్సహించేందుకు సుచిర్ ఇండియా ఫౌండేషన్ ఆధ్వర్యంలో డిసెంబర్ నెలలో సర్ సి.వి. రామన్ టాలెంట్ ఒలింపియాడ్ పరీక్ష నిర్వహించబడింది. ఈ పరీక్షలో కేపీఎస్ పాఠశాల విద్యార్థులు ఉత్తమ ప్రతిభను కనబరిచి జిల్లా, రాష్ట్ర స్థాయి ర్యాంకులు సాధించడం గర్వకారణం. గడ్డం పార్థు (1వ తరగతి) – రాష్ట్ర స్థాయి 3వ ర్యాంక్ ముడిగొండ సర్వజ్ఞ (2వ తరగతి) – జిల్లా స్థాయి 2వ ర్యాంక్ సాధించగా విద్యార్థులకు సర్ సి.వి. రామన్ యంగ్ జీనియస్ అవార్డు సర్టిఫికెట్లు, నగదు బహుమతులు హైదరాబాద్ రవీంద్ర భారతి ఆడిటోరియంలో 3న ఫిబ్రవరి నిన్న నిర్వహించిన కార్యక్రమంలో అందజేశారు. ఈ అవార్డులను ప్రముఖ సినీ నటులు శ్రీకాంత్, శివాజీ రాజా, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఎమ్మెల్యేలు చింతమనేని ప్రభాకర్ గంటా శ్రీనివాస రావు, సుచిర్ ఇండియా ఫౌండేషన్ చైర్మన్ కిరణ్ చేతుల మీదుగా అందజేశారు. ఈ విజ్ఞయ సంధర్భంగా కేపీఎస్ పాఠశాల ప్రిన్సిపాల్, కరస్పాండెంట్ గుజ్జేటి వెంకటేష్ ఉపాధ్యాయ బృందంతో కలిసి విద్యార్థులను వారి తల్లిదండ్రులను అభినందించారు. విద్యార్థుల అకాడెమిక్స్ కాకుండా అల్ రౌండ్ యాక్టివిటీస్ అభివృద్ధిలో కూడా కేపీఎస్ పాఠశాల తన ప్రతిభను మరోసారి నిరూపించిందన్నారు.

## క్యాన్సర్ తొలి దశలో గుర్తిస్తే తగు చికిత్స ద్వారా నివారించవచ్చు

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త.




క్యాన్సర్ తొలి దశలో గుర్తిస్తే తగు చికిత్స ద్వారా నివారించవచ్చు అని జగిత్యాల గైనకాలజిస్ట్ అసోసియేషన్ ప్రెసిడెంట్ మరియు సీనియర్ గైనకాలజిస్ట్ డా. సి.పద్మిని అన్నారు. బుధవారం జగిత్యాల ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల జగిత్యాలలో ప్రపంచ క్యాన్సర్ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఎన్ స్ స్ విభాగం మరియు హెల్త్ క్లబ్ ఆధ్వర్యంలో క్యాన్సర్ అవగాహన సదస్సును నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా జగిత్యాల గైనకాలజిస్ట్ అసోసియేషన్ ప్రెసిడెంట్ మరియు సీనియర్ గైనకాలజిస్ట్ డా. సి.పద్మిని మాట్లాడుతూ క్యాన్సర్ తొలి దశలో గుర్తిస్తే తగు చికిత్స ద్వారా నివారించవచ్చు అని హ్యూమన్ పాపిలోమా వైరస్ ద్వారా దాదాపు తొమ్మిది రకాల క్యాన్సర్లు కలుగుతాయని, కాబట్టి వ్యాక్సిన్ తీసుకోవడం ద్వారా తొమ్మిది రకాల క్యాన్సర్లను నివారించవచ్చని తెలిపారు. ప్రముఖ గైనకాలజిస్ట్ డా.జి. శ్రీలత మాట్లాడుతూ వి వ్యాక్సిన్ యే సమయంలో , ఏ వయసు వారు ఎన్ని డోసులు తీసుకోవాల్సి ఉంటుందో, దానివల్ల కలిగే ప్రయోజనాలు ఏమిటి అని వివరించారు. ఈ వ్యాక్సిన్ ను తీసుకోవడం ద్వారా క్యాన్సర్ ను పూర్తిగా నివారించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం ఆఫీసర్లు డా.శ్రీలత, డా. సంగీత రాణి, డా.సుజాత, హెల్త్ క్లబ్ కోఆర్డినేటర్ జి. నీరజ, డా. వాసవి తదితర అధ్యాపక బృందం మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## చలో పార్లమెంట్ కు తరలిన టిఎస్ యూటీఎఫ్ ప్రతినిధులు

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త..




ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద ధర్నా కోసం జగిత్యాల జిల్లా నుండి టిఎస్ యూటీఫ్ బృందం బుధవారం బయలు దేరింది. కార్యక్రమం లో భాగంగా వారు మాట్లాడుతూ ప్రధాన సమస్యలైన ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులను టెట్ నుండి మినహాయింపు ఇవ్వాలి, ఓల్డ్ పెన్షన్ పథకం అమలు చేయాలి, జాతీయ విద్యా విధానం 2020 ని పునః పరిశీలన చేయాలి, పాఠశాల వీలీనాన్ని నిలిపివేయాలని, భర్తీ అవసరం అయినా 10 లక్షల ఉపాధ్యాయుల పోస్టులు చేయాలి, భోదనేతార పనులు ఆపివేయాలని, ఎస్ జి టి ఉపాధ్యాయులకు ఎన్నికలలో ఓటు హక్కు కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు తిరుకోవెల శ్యామ్ సుందర్, అంబటి భూమేశ్వర్, కోశాధికారి ఓజ్జ శ్రీనివాస్, ఓట్ కన్వీనర్ వేముల శ్రీనివాస్, మోలుగురి నరేష్, నిసాని మహేందర్, బబ్బురి రాజేందర్, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించాలి

### రెండవ రాండమైజేషన్ ప్రక్రియ పూర్తి

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:





రెండవ సాధారణ మున్సిపల్ ఎన్నికల నిర్వహణలో భాగంగా పోలింగ్ సిబ్బంది రెండవ రాండమైజేషన్ ప్రక్రియనుజిల్లా కలెక్టరేట్ లోని కలెక్టర్ కార్యాలయంలోజరిగింది. ఇందులో జిల్లా కలెక్టర్ మరియు ఎన్నికల అధికారి బి. సత్యప్రసాద్ బుధవారం జనరల్ అబ్జర్వర్ ఖర్టాడే కాళీచరణ్ సుదామా రావు సమక్షంలో రెండవ రాండమైజేషన్ ప్రక్రియ నిర్వహించారు. ఎన్నికల ప్రక్రియ పారదర్శకంగా, నిష్పక్షపాతంగా సాగాలనే ఉద్దేశంతో ఈ రాండమైజేషన్ చేపట్టినట్లుగా జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. రాబోయే మున్సిపల్ ఎన్నికలను ఎలాంటి లోపాలు లేకుండా సమర్థవంతంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి.రాజ గౌడ్, జిల్లా నోడల్ అధికారి కె. రాము, కలెక్టరేట్ ఏవో హకిమ్, ఈడిఏం మమత మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## సైకత శిల్ప ప్రతిష్టారాధనకు ఎమ్మెల్యేకు ఆహ్వానం

### ఈనెల 5 నుండి మార్చి 5 వరకు ఆహ్వాన పత్రికను అందించిన నిర్వాహకులు ఉమారాణి

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



కలియుగ వెంకటేశ్వర స్వామి 20 అడుగుల సైకత ఇసుక శిల్ప ప్రతిష్టారాధన కార్యక్రమానికి రావాల్సిందిగా జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్. ఎం. సంజయ్ కుమార్ ను నిర్వాహకులు ఉమారాణి ఆహ్వాన పత్రిక అందజేశారు. ఈనెల 5 నుండి మార్చి 5 వరకు జగిత్యాల జిల్లా కేంద్రంలో ని ఎగ్జిబిషన్ గ్రౌండ్ లో నెలకొల్పే సైకత ఇసుక శిల్ప ఆరాధన కార్యక్రమం ఉంటుందని నిర్వాహకులు వేముల ఉమారాణి తెలిపారు. కార్యక్రమ ప్రధాన ఆర్గనైజర్ వేముల ఉమారాణి బుధవారం ఎమ్మెల్యే సంజయ్ కుమార్ ను మర్యాద పూర్వకంగా కలిసి 3డి సైకత ఇసుక శిల్ప ప్రతిష్టారాధన కార్యక్రమానికి రావాలని ఆహ్వాన పత్రిక అందజేశారు. అలాగే ప్రముఖ వ్యాపారావేత్త, బీజేపీ నాయకులు కొండా లక్ష్మణ్ ఇంటికి వెళ్లిన ఉమారాణి, కొంద్ర రమాదేవి లు ఆహ్వానపత్రిక అందించి ప్రతిష్టారాధనకు రావాలని కోరారు.

కోరుట్ల వార్త

## మహిళా డాక్టర్ కు సన్మానం

కోరుట్ల, ప్రభాతవార్త :




ఇంటర్నేషనల్ ఉమెన్స్ డే ఆఫ్ డాక్టర్స్ సందర్భంగా ప్రభుత్వ ఆసుపత్రి మహిళా డాక్టర్ బట్టు శిల్ప ను వాసవి క్లబ్ సీనియర్ సిటిజన్ సన్మానించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు కొత్త గణేష్ కార్యదర్శి బొడ్ల ఆంజనేయులు, కోశాధికారి శక్కరి వెంకటేశ్వర్, జోనల్ చైర్మన్ నీలి శ్రీనివాస్, అనంతుల రవళి పాల్గొన్నారు.

## దక్షిణ భారత స్థాయి పాఠశాలల పోటీల్లో లిటిల్ జీనియస్ కు అవార్డులు

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త :



భారతదేశంలోని సుమారు 200 పాఠశాల విద్యార్థులకు మేధా ఆధారిత బ్రైట్ కరెక్టం అందిస్తున్న బ్రైట్ సంస్థ వారు దక్షిణ భారత స్థాయిలో నిర్వహించిన పోటీల్లో లిటిల్ జీనియస్ హై స్కూల్ విద్యార్థులు అవార్డులు సాధించారు. అవార్డులు సాధించిన పాఠశాల విద్యార్థులు జీ. శ్రీవల్లి, సమన్వి, శ్రీకరి లను పాఠశాల కరస్పాండెంట్ బండి మహదేవ్ అభినందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కేవలం చదువు కాకుండా పిల్లల సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా విద్యార్థుల బంగారు భవితకు అందించే దిశగా మా పాఠశాల పనిచేస్తున్న అన్నారు. ఈకార్యక్రమంలో కోఆర్డినేటర్ మహేందర్, భారతి, పాఠశాల ప్రధాన సలహాదారు కటుకం శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## అభ్యర్థులకు దిశా నిర్దేశం చేసిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

జగిత్యాల మున్సిపల్ ఎన్నికల సన్నాహక సమావేశం మోతే రోడ్డు పార్టీ కార్యాలయం లో పాల్గొని అభ్యర్థులకు దిశా నిర్దేశం చేసిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ జగిత్యాల మున్సిపల్ లో మెజారిటీ స్థానాలు గెలుచుకునేలా క్షేత్రస్థాయిలో కార్యకర్తలు, నాయకులు సమన్వయం చేసుకొని పనిచేయాలని, కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడ్డ నాటి నుంచి అమలు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి పథకాల గూర్చి క్షేత్రస్థాయిలో ప్రజలందరికీ తెలిసేలా ప్రచారం నిర్వహించాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ ముఖ్య నాయకులు అభ్యర్థులు తదితరులు పాల్గొన్నారు.



# ఎన్నికల ప్రవర్తనా నియమావళిని కచ్చితంగా పాటించాలి

### అభ్యర్థులకు అదనపు కలెక్టర్ జె. అరుణ శ్రీ సూచన

గోదావరిఖని ,ప్రభాతవార్త:



రామగుండం నగర పాలక సంస్థ ఎన్నికల బరిలో ఉన్న అభ్యర్థులు ఎన్నికల ప్రవర్తనా నియమావళిని తప్పనిసరిగా అనుసరించాలని అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), నగర పాలక సంస్థ కమిషనర్ జె. అరుణ శ్రీ స్పష్టం చేశారు. బుధవారం ఎన్‌టీపీసీ, పీటీఎస్‌లోని కాకతీయ కళ్యాణ మండపంలో అభ్యర్థులతో నిర్వహించిన అవగాహన సమావేశంలో ఆమె మాట్లాడారు.ఎన్నికల్లో పాటించాల్సిన విధి విధానాలపై ఎన్నికల సంఘం రూపొందించిన హ్యాండ్‌బుక్‌ను అభ్యర్థులకు అందజేశామని తెలిపారు. అందులో పేర్కొన్న నిబంధనలను ఖచ్చితంగా అమలు చేయాలని సూచించారు. ఎన్నికల సంబంధిత సందేహాల నివృత్తికి రిటర్నింగ్ అధికారులను లేదా రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలోని ఎలెక్షన్ సెల్‌ను సంప్రదించవచ్చన్నారు.ప్రచారంలో ఉపయోగించే వాహనాలకు నగర పాలక సంస్థ నుంచి ముందుగా అనుమతి పొందాలని, ఆ అనుమతి పత్రాన్ని వాహనంపై స్పష్టంగా ప్రదర్శించాలని తెలిపారు. ఎన్నికల వ్యయ పరిమితి రూ.1.50 లక్షలను మించరాదని, ఎన్నికల కమిషన్ నిర్దేశించిన రేట్ల ప్రకారం అభ్యర్థుల వ్యయ లెక్కలు పరిశీలిస్తామని చెప్పారు.ప్రశాంత వాతావరణానికి సహకరించాలిఈ సందర్భంగా ఏసీపీ ఎం. రమేష్ మాట్లాడుతూ ప్రశాంత వాతావరణంలో ఎన్నికల నిర్వహణకు అభ్యర్థులు పోలీసు శాఖకు సంపూర్ణ సహకారం అందించాలని కోరారు. మైకులు, లౌడ్‌స్పీకర్లు వినియోగించేందుకు మీ సేవా కేంద్రాల ద్వారా ఆన్‌లైన్‌లో అనుమతి తీసుకోవాలని తెలిపారు. ర్యాలీలు నిర్వహించాలన్నా ముందస్తుగా పోలీసులకు సమాచారం ఇవ్వాలని, నిర్ణీత సమయాల్లోనే ప్రచారం చేపట్టాలని సూచించారు.కోడ్ అమలుకు కఠిన చర్యలుడిప్యూటీ కమిషనర్ నాయిని వెంకట స్వామి మాట్లాడుతూ ఎన్నికల కోడ్ పటిష్ట అమలుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. తనిఖీల కోసం ప్రత్యేక బృందాలు గస్తీ నిర్వహిస్తున్నాయని, కోడ్ ఉల్లంఘనలపై నగర పాలక సంస్థ కార్యాలయానికి సమాచారం అందించాలని కోరారు.శిక్షకులు స్వరూప్ చంద్, శ్రీనివాస్‌లు అభ్యర్థులు అనుసరించాల్సిన ప్రవర్తనా నియమావళిపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చి సందేహాలను నివృత్తి చేశారు.ఈ సమావేశంలో ఎన్నికల పరిశీలకులు పద్మజారాణి, వ్యయ పరిశీలకులు సుజాత, కృష్ణమోహన్, రవిబాబు, నగర పాలక సంస్థ అసిస్టెంట్ కమిషనర్ వేంకటేశ్వర్లు, ఏసీపీ శ్రీహరి, టీపీఎస్ నవీన్, సూపరింటెండెంట్ పబ్బాల శ్రీనివాస్, సీఐలు ఇంద్రసేనారెడ్డి, ప్రసాదరావు తదితరులు పాల్గొన్నారు.

# పెద్దపల్లి జిల్లా ఆసుపత్రిలో శస్త్రచికిత్స విజయవంతం

### మహిళలకు గాల్ బ్లాడర్ రాళ్లు తొలగింపు

### వైద్య బృందాన్ని అభినందించిన

### ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె. శ్రీధర్

పెద్దపల్లి, ప్రభాతవార్త:

పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు మరో క్లిష్టమైన శస్త్రచికిత్సను విజయవంతంగా పూర్తి చేశారు. గోదావరిఖని పట్టణానికి చెందిన ఇద్దరు మహిళలు గత కొంతకాలంగా తీవ్రమైన కడుపునొప్పితో బాధపడుతూ జిల్లా ఆసుపత్రికి రాగా, వైద్యులు వారికి వివిధ రకాల పరీక్షలు నిర్వహించారు. ఈ పరీక్షల్లో వారిద్దరికీ గాల్ బ్లాడర్‌లో రాళ్లు ఉన్నట్లు నిర్ధారణ అయింది. దీంతో ప్రముఖ లాప్రోస్కోపిక్ సర్జన్ డాక్టర్ అమర సింహా రెడ్డి ఆధ్వర్యంలో వైద్యుల బృందం వారికి అధునాతన పద్ధతిలో 'లాప్రోస్కోపిక్ కొలాసిస్టెక్టమీ' శస్త్రచికిత్సను విజయవంతంగా నిర్వహించి రాళ్లను తొలగించారు. ఈ సర్జరీలో డాక్టర్ సాయి ప్రసాద్, డాక్టర్ రామం, డాక్టర్ భవానిలు



పాలుపంచుకుని ఆపరేషన్ సక్సెస్ చేయడంలో కీలక పాత్ర పోషించారు. విజయవంతంగా సర్జరీలు పూర్తి చేసిన వైద్య బృందాన్ని జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె. శ్రీధర్ ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో కార్పొరేట్ స్థాయి వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయని వెల్లడించారు. ఆసుపత్రిలో నవజాత శిశు సంరక్షణ కేంద్రంతో పాటు 2డీ ఎకో, అత్యాధునిక లాప్రోస్కోపిక్ శస్త్రచికిత్సలు, యూరాలజీ మరియు రూట్ కెనాల్ వంటి సేవలు ప్రజలకు ఉచితంగా అందుతున్నాయని తెలిపారు. ప్రజలందరూ ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని, ఒకవేళ వైద్య సేవలు పొందడంలో ఏవైనా ఇబ్బందులు ఎదురైతే నేరుగా తనను కలవవచ్చని ఆయన ఒక ప్రకటనలో స్పష్టం చేశారు.

# విశ్వభారతి హెడ్మాస్టర్‌కు గురుబ్రహ్మ అవార్డు

గోదావరిఖని , ప్రభాతవార్త:

విద్యారంగంలో విశేష సేవలు అందించిన విశ్వభారతి విద్యాసంస్థల హెడ్మాస్టర్ బందారపు తిరుపతి గౌడ్‌కు గురుబ్రహ్మ అవార్డు లభించింది. హైదరాబాద్ రవీంద్రభారతిలో మంగళవారం సాయంత్రం నిర్వహించిన కార్యక్రమంలో ఈ అవార్డును ప్రదానం చేశారు.సుచిరిండియా ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ రాష్ట్రస్థాయి కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు, ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ప్రత్యేక అతిథులుగా సినీ నటులు శ్రీకాంత్, శివాజీ రాజా పాల్గొని కార్యక్రమానికి ఆకర్షణగా నిలిచారు.గత 25 ఏళ్లుగా విద్యారంగంలో అంకితభావంతో సేవలందిస్తూ, విద్యార్థుల ప్రతిభ వికాసానికి కృషి చేసినందుకు గాను తిరుపతి గౌడ్‌ను ఈ అవార్డుకు ఎంపిక చేశారు. ఈ సందర్భంగా అవార్డు గ్రహీత మాట్లాడుతూ, ఈ గౌరవం తనకు మరింత బాధ్యతను పెంచిందని అన్నారు. తనను ఈ అవార్డుకు ఎంపిక చేసిన విద్యాసంస్థల చైర్మన్ బందారపు యాదగిరి గౌడ్‌కు, సహకరించిన ఉపాధ్యాయ బృందానికి, కష్టపడి చదువుతున్న విద్యార్థులకు, తోడ్పడుతున్న



తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలిపారు.సుచిరిండియా ఫౌండేషన్ అధినేత లయన్ వై. కిరణ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల నుంచి 50 మంది ప్రతిభావంతులను అవార్డులకు ఎంపిక చేశారు. ఇందులో మన ప్రాంతానికి చెందిన తిరుపతి గౌడ్‌కు ఈ గౌరవం దక్కడం సంతోషకరమని పలువురు అభినందించారు.అవార్డు లభించిన సందర్భంగా విద్యాసంస్థల చైర్మన్ యాదగిరి గౌడ్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు ఆయనను ఘనంగా ప్రశంసించారు.

# చైన్ మేన్ రఘును సస్పెండ్ చేసిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:

ప్రభుత్వ విధుల పట్ల నిరక్ష్యంగా వ్యవహరిస్తున్న చైన్ మేన్ ఈ. రఘును సస్పెండ్ చేస్తూ జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. ప్రస్తుతం కమాన్ పూర్ తహసిల్దార్ కార్యాలయంలో చైన్ మేన్ గా ఉంటూ, మంథని ఆర్డీఓ కార్యాలయంలో డెప్యూటేషన్ పై రఘు విధులు నిర్వహిస్తున్నారు. అయితే, గత కొంతకాలంగా విధులకు సరిగ్గా హాజరుకాకపోవడంపై పలుమార్లు మెమోలు ఇచ్చినప్పటికీ రఘు తీరులో మార్పు రాలేదని, జనవరి 13 నుండి ఎలాంటి ముందస్తు సమాచారం లేకుండా గైర్హాజరయ్యారని మంథని ఆర్.డి.ఓ. కలెక్టర్‌కు నివేదిక సమర్పించారు. ఈ నివేదిక ఆధారంగా క్రమశిక్షణా చర్యల్లో భాగంగా రఘును సస్పెండ్ చేస్తున్నట్లు కలెక్టర్ కోయ శ్రీ హర్ష ప్రకటించారు. సస్పెన్షన్ కాలంలో అనుమతి లేకుండా హెడ్ క్వార్టర్ దాటి వెళ్లరాదని తన ఉత్తర్వుల్లో స్పష్టం చేశారు.

# చిన్నారిని ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు

రామగిరి, ప్రభాతవార్త:



రామగిరి మండలం కల్వచర్ల గ్రామంలో బుధవారం జరిగిన కాల్వల రమాదేవి అశోక్ దంపతుల కుమార్తె శాన్విశ్రిత నూతన వస్త్రాలంకరణ వేడుకకు మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన చిన్నారి నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పూదరి సత్యనారాయణ గౌడ్, మాజీ సర్పంచ్ రేండ్ల అశోక్, బొంకూరి పోశం, పలువురు నాయకులున్నారు.

# ప్రతీ ఉద్యోగికి పదవీ విరమణ సహజం

### భావి జీవితం సుఖసంతోషాలతో ఉండాలి

### బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు అమరగాని ప్రదీప్ కుమార్

జూలపల్లి,ప్రభాతవార్త:

ప్రతీ ప్రభుత్వ ఉద్యోగి జీవితంలో పదవీ విరమణ అనేది సహాజమే కానీ



తాము విధి నిర్వహణలో సాధించిన విజయాలే పనితీరుకు గీటురాయిగా నిలుస్తాయని బిజెపి పెద్దపల్లి జిల్లా ఉపాధ్యక్షులు అమరగాని ప్రదీప్ కుమార్ అన్నారు.జూలపల్లి మండల కేంద్రానికి చెందిన ఎండి. అబ్దుల్ రహమాన్ సుల్తాన్పూర్ జిల్లా పరిషత్ హైస్కూల్లో ఆఫీస్ సబ్ ఆర్డినేట్ గా పనిచేస్తూ బుధవారం పదవి విరమణ చేస్తున్న సందర్భంగా జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రెహమాన్ విద్యార్థులతో ఉపాధ్యాయులతో స్నేహ పూర్వకంగా మెలిగే వాళ్ళని చిన్న పెద్ద తేడా లేకుండా అందరితో కలివిడిగా ఉండే మనస్తత్వం మంచి వ్యక్తి అని దానికి నిదర్శనమే నేటి ఈ ఘన సన్మానం నిదర్శనమని చెప్పారు. ఉపాధ్యాయులతో సమానంగా గౌరవాన్ని దక్కించుకున్న ఘనత రెహమాన్ కే దక్కిందని కొనియాడారు.వారికి భవిష్యత్తు లో సుఖ సంతోషాలను ఆయురారోగ్యాలను ఆ భగవంతుడు ప్రసాదించాల్ని కోరారు.ఈ కార్యక్రమంలో జూలపల్లి పంచాయతీ కార్యదర్శి అనంతుల లక్ష్మణ్, ప్రభుత్వ ఉపాధ్యాయులు గడ్డం అనంతరెడ్డి,గడ్డం దశరథరెడ్డి, జూలపల్లి వార్డు సభ్యులు మేర శ్రీనివాస్,మహమ్మద్ అంకుష్, ఎండి సమద్,షాబొద్దీన్, ఖాజామీయా,ఎండి. నబీ,ఎండి. తాజుద్దీన్,రంగు రాజు,సందీప్, జూలపల్లి గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక న్యాయంతోనే వెనుకబడిన వర్గాల అభివృద్ధి

### జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** సమాజంలో వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటోందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. బుధవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన 'సోషల్ జస్టిస్ డే' వేడుకలలో అదనపు కలెక్టర్ డి. వేణుతో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, 2024 ఫిబ్రవరి 4వ తేదీన తెలంగాణ క్యాబినెట్ కుల సర్వే, ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా చారిత్రాత్మక నిర్ణయం తీసుకుందని, ఆ రోజును పురస్కరించుకుని ప్రతి ఏటా సోషల్ జస్టిస్ డే నిర్వహిస్తున్నామని తెలిపారు. శాస్త్రీయంగా నిర్వహించిన కుల సర్వే ద్వారా సమాజంలో రావాల్సిన మార్పులపై చర్చించి, ప్రజల అభిప్రాయాలకు అనుగుణంగా భవిష్యత్తులో ఈ వేడుకలను మరింత మెరుగ్గా నిర్వహిస్తామని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వం వివిధ సామాజిక వర్గాలకు అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని, వెనుకబడిన వర్గాల అభివృద్ధికి అధికార యంత్రాంగం పునరంకితం కావాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. అనంతరం జిల్లా అధికారులతో కలిసి ఆయన ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సీ అభివృద్ధి అధికారి రవీందర్, జిల్లా సంక్షేమ అధికారి వేణుగోపాల్, జిల్లా బీసీ అభివృద్ధి అధికారి రంగారెడ్డి, కలెక్టరేట్ ఏవో బి. ప్రకాష్, ఇతర అధికారులు పాల్గొన్నారు.



# వార్డుల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం

**అధికార పార్టీని ఆదరించండి.. అభివృద్ధిని చేసి చూపిస్తాం**

**మెట్ పల్లి ప్రచారంలో ఎమ్మెల్సీ బల్మూరు వెంకటి**







**మెట్ పల్లి టౌన్, ప్రభాతవార్త:** మెట్ పల్లి పట్టణంలోని 8,10,20,3,17వ వార్డులో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం మున్సిపల్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇట్టి ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్సీ బలమూరి వెంకట్ కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ బల్మూరు వెంకటి మాట్లాడుతూ మీ వార్డులు అభివృద్ధి చెందాలంటే అది కేవలం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని కావున కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అన్ని వర్గాల ప్రజల అభివృద్ధి సంక్షేమమే ధ్యేయంగా కృషి చేస్తుందన్నారు. గత పది సంవత్సరాలు బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలను పట్టించుకున్న పాపాన పోలేదని కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు మంజూరు చేయడమే కాకుండా రేషన్ దుకాణాల ద్వారా దేశంలో ఎక్కడా లేనివిధంగా తెలంగాణ రాష్ట్రంలో సన్నబియ్యాన్ని పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. అంతేకాకుండా అర్హులైన ప్రతి ఒక్కరికి కూడా ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ పత్రాలను కూడా అందజేయడం జరిగిందన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో వారి కార్యకర్తలకే డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కేటాయించారని అదికూడా నామమాత్రంగానే జరిగిందన్నారు. కానీ కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అర్హులైన ప్రతి ఒక్కరికి కూడా సంక్షేమ పథకాలు అందజేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కోరుట్ల నియోజకవర్గ ఇన్చార్జి జువ్వాడి నరసింహారావు, 17వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మైలారపు లింబాద్రి, 7వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మన్నెఖాన్, ఆర్యవైశ్య సంఘం పట్టణ అధ్యక్షుడు మైలారపు రాంబాబు, మాజీ జెడ్పీటిసి ఆకుల లింగారెడ్డి, తదితరులు పాల్గొన్నారు. ఎమ్మెల్సీ వెంకట్ ను కలిసిన మైనార్టీ నాయకులు మెట్ పల్లి పట్టణానికి చెందిన మైనార్టీ రాష్ట్ర నాయకులు ఎండి సోహెల్, ఎండి తలహా, షేక్ మహమ్మద్ లు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచారం కోసం వచ్చిన ఎమ్మెల్సీ బల్మురి వెంకట్ ను బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు.

# నష్టపరిహారం అందజేయాలని ధర్నా

**మొగిలి పేటలో/మల్లాపూర్: ప్రభాతవార్త**



మొగిలిపేట గ్రామంలో మంగళవారం రాత్రి జరిగిన ప్రమాదంలో మరణించిన కుటుంబాలను కదిలిస్తే ప్రతి ఇంట కన్నీటి గాథలే ఉన్నాయి. మరణించిన వారిలో అసలే నిరుపేద కుటుంబాలు కనిపించిన పిల్లలను పోషించుకోవడం కొందరి బాధ్యత అయితే, కన్న తల్లిదండ్రులకు ఆసరాగా ఉండేందుకు చదువుకుంటూనే ఓ చిన్నారి కూలీ పనుల కోసం వెళ్లి మృత్యువాత పడిన గాదా ఆ కుటుంబంలో క్షోభను ఇచ్చింది. కాగా బుధవారం ఘటనకు దారి తీసిన బాధ్యులపై చర్యలు తీసుకోవాలని మృత్యువాత పడిన తమ కుటుంబాలకు నష్టపరిహారం చెల్లించాలని కోరుతూ బాధిత కుటుంబాల సభ్యులు, మద్దతుదారులు ,గ్రామంలోని ప్రధాన రహదారి రోడ్డుపై ధర్నాకు దిగారు. విషయం తెలుసుకున్న మల్లాపూర్ పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని నిలువరించినప్పటికీ ససిమేరా అనడంతో ఉన్నత స్థాయి అధికారులకు సమాచారం అందించారు. మెట్పల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ అనిల్ కుమార్ బాధిత కుటుంబాల సభ్యులతో మాట్లాడినప్పటికీ ఆవేదనకు గురైన బాధిత కుటుంబాల సభ్యులలోని కొందరు పోలీసులతో వాగ్వివాదానికి దిగారు. సార్లు మీ కాళ్లు మొక్కుతా మాకు న్యాయం చేయండి అంటూ మరణించిన కుటుంబాల సభ్యులు పోలీసుల కాళ్లపై పడి వేడుకుంటూ రోదించిన తీరు స్థానికులను కంటతడి పెట్టించింది. సుమారు మూడు గంటలకు పైగా రోడ్డుపై ధర్నా చేపట్టడంతో ఇరువైపులా వాహనాలు నిలిచిపోయి వాహనాల రాకపోకలకు అంతరాయం కలుగగా అప్రమత్తమైన పోలీసులు వాహనాలను దారి మళ్ళించారు. చివరకు మరణించిన కుటుంబాలకు ప్రమాదానికి కారణమైన బాధ్యులు నష్టపరిహారం చెల్లిస్తామని తెలపడంతో ధర్నాను విరమింప చేశారు. ధర్నా సమయంలో శాంతి భద్రతలకు ఇబ్బందులు తలెత్తకుండా మెట్పల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ అనిల్ కుమార్ తో పాటు మల్లాపూర్ మెట్పల్లి , కోరుట్ల ఎస్ఐలు అనిల్ యాదవ్, పబ్బ కిరణ్ కుమార్, చిరంజీవి, పోలీస్ సిబ్బంది విధులను నిర్వర్తించారు.

# మెట్ పల్లిలో బీజేపీ విజయ సంకల్ప సమ్మేళనం ప్రత్యేక ప్రదర్శన





**మెట్ పల్లి టౌన్ ప్రభాతవార్త:** మహబూబ్ నగర్ జిల్లాలోని ఎంవీఎస్ డిగ్రీ కళాశాల మైదానంలో బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నవీన్ హాజరై జరిగిన ఖిబీజేపీ విజయ సంకల్ప సమ్మేళనఖి కార్యక్రమ ప్రత్యేక ప్రదర్శనను బుధవారం మెట్ పల్లిలో నిర్వహించారు. ఈ సందర్భంగా మెట్ పల్లి పట్టణంలోని మఠంవాడలో బీజేపీ ఆధ్వర్యంలో ప్రత్యేకంగా ఎల్ఈడి స్క్రీన్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నవీన్ ఎల్ఈడి స్క్రీన్ ద్వారా ఉపన్యాసం అందించారు. ఈ కార్యక్రమానికి పట్టణంలోని అన్ని వార్డుల నుండి సుమారు 500 మంది పార్టీ కార్యకర్తలు, నాయకులు పాల్గొని ఉపన్యాసాన్ని వీక్షించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మున్సిపల్ ఎన్నికల ఇంచార్జ్ అమ్దాపూర్ రాజేష్, పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి పీసు రాజేందర్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు ఎర్ర లక్ష్మీ, పార్టీ మండల ఉపాధ్యక్షుడు గోపిడి శ్రీనివాస్, బీజేపీ పట్టణ ప్రధాన కార్యదర్శి సుంకేట విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# మెట్‌పల్లి వార్త



## నూతన సెల్ పాయింట్ అధ్యక్షులుగా రాకేష్

**మెట్పల్లి అర్బన్,ప్రభాతవార్త :**



నూతన సెల్ పాయింట్ కార్యవర్గాన్ని సమావేశం నిర్వహించి యూనియన్ సభ్యులు బుధవారం అధ్యక్షులను ఎన్నుకోవడం జరిగినది. అధ్యక్షులుగా 5వ సారి ఏకగ్రీవంగా బాల్క రాకేష్ ని ఎన్నుకోవడం జరిగింది. అనంతరం అధ్యక్షులు రాకేష్ మాట్లాడుతూ... నాపై నమ్మకంతో అధ్యక్ష పదవిని కట్టబెట్టినందుకు బాధ్యత యుతంగా యూనియన్ సభ్యులకు సేవలు అందిస్తూ ఎవరికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సంఘం సంక్షేమం కోసం ముందుకు సాగుతామని తెలిపారు. గౌరవ అధ్యక్షులుగా సంకు ఆనంద్, ఉపాధ్యక్షులుగా మహమ్మద్ వసీం, కటకం జగదీష్. కార్యదర్శిగా గంగాధర్, సహాయ కార్యదర్శి అజీమ్, క్యాషియర్ గా కోటగిరి సంతోష్, అనంతరం యూనియన్ సభ్యులను శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించారు వీరితోపాటు ఇతర యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి వాలీబాల్ అసోసియేషన్ అండర్ 16 సబ్ జూనియర్ పోటీలకు చైతన్య టెక్నో స్కూల్ విద్యార్థిని

**జగిత్యాల అర్బన్ ప్రభాతవార్త**



రాష్ట్ర స్థాయి అండర్16 వాలీబాల్ పోటీలకు కొండపలుకుల శ్రీనైన ఎంపిక అయ్యారు నిజామాబాద్ జిల్లా మండలం కమ్మర్ పల్లి లో జరగనున్న రాష్ట్రస్థాయి వాలీబాల్ అసోసియేషన్ అండర్-16 వయస్సు గ్రూప్ సబ్ జూనియర్ వాలీబాల్ పోటీలకు జగిత్యాల అరవింద్ నగర్ చైతన్య టెక్నో స్కూల్ కు చెందిన పదవ తరగతి విద్యార్థిని కొండపలుకుల శ్రీనైన ఎంపికైనట్లు పాఠశాల ప్రిన్సిపాల్ సచిన్ తెలిపారు ఆయన మాట్లాడుతూ, కరీంనగర్ వాలీబాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఎంపిక పోటీలలో ప్రతిభ కనబరచి ఉమ్మడి కరీంనగర్ జిల్లా టీమ్ కు ప్రాతినిధ్యం వహించి రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొని మంచి ప్రతిభ కనబరచాలని, భవిష్యత్తులో జాతీయస్థాయికి ఎంపిక కావాలని ఆకాంక్షిస్తున్నామని తెలిపారు. గతంలో ఇదే పాఠశాల నుండి శ్రీనైన వివిధ స్థాయిలలో రాష్ట్రస్థాయి వాలీబాల్, బాస్కెట్బాల్ పోటీలలో విజయాలు సాధించారు. గత సంవత్సరం చత్తీస్‌గఢ్‌లోని రాజ్‌నంద్‌గాంలో నిర్వహించిన జాతీయస్థాయి పాఠశాలల అండర్14 బాస్కెట్బాల్ పోటీల్లో కూడా పాల్గొన్నారు. ఈ సంవత్సరం, రాష్ట్రస్తాయి పాఠశాలల వాలీబాల్ పోటీలు జరిగిన మహబూబ్నగర్ లో ఉమ్మడి కరీంనగర్ జిల్లా తరపున పాల్గొనడం, హైదరాబాద్ లో జరిగిన రాష్ట్రస్తాయి పాఠశాలల బాస్కెట్బాల్ పోటీలలో పాల్గొనడం సంతోషకరమైన విషయం అని ప్రిన్సిపాల్ సచిన్, డీన్ శ్రీనివాస్ తెలిపారు. వివిధ క్రీడల్లో జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిల్లో ప్రతిభ కనబరిచి పాఠశాలకు మంచి పేరు తెస్తున్న శ్రీనైనను పాఠశాల యాజమాన్యం, ప్రిన్సిపాల్ సచిన్, జి.ఎం ఎం. రాజు, కోఆర్డినేటర్ నాగరాజు, తరగతి బాధ్యులు జీజో, ఉపాధ్యాయ బృందం అభినందించారు.

# మున్సిపల్ ఎన్నికలకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలి

**ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్**

**సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త :**

ఈ నెల 11 వ తేదీన నిర్వహించనున్న మున్సిపల్ ఎన్నికల కోసం పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్ ఆదేశించారు. మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో సిరిసిల్ల, వేములవాడ మున్సిపాలిటీల పరిధిలో చేస్తున్న ఏర్పాట్లను ఎస్పీ మహేష్ బి గితే తో కలిసి బుధవారం పరిశీలించారు. సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని గీతానగర్ జిల్లా పరిషత్ స్కూల్, వేములవాడ ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో ఏర్పాటు చేయనున్న మున్సిపల్ ఎన్నికల సామగ్రి డిస్ట్రిబ్యూషన్ కేంద్రం కోసం చేసుకున్న ప్లాన్ ను ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్, ఎస్పీ మహేష్ బి గితే తో కలిసి పరిశీలించారు. స్కూల్, కళాశాల ఆవరణల్లో చేస్తున్న ఏర్పాట్లను పరిశీలించి అధికారులకు ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి పలు సూచనలు చేశారు. సిరిసిల్ల, వేములవాడ పట్టణంలోని సీ నారాయణరెడ్డి కళా మందిరాల్లో రిసెప్షన్ కేంద్రం, కౌంటింగ్ కేంద్రం కోసం చేస్తున్న ఏర్పాట్లను పరిశీలించారు. కౌంటింగ్ ప్రక్రియను సజావుగా నిర్వహించేందుకు చేయాల్సిన ఏర్పాట్లను పరిశీలించి, సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. కౌంటింగ్ హాల్‌లో భద్రతా ఏర్పాట్లు, సీసీ టీవీ కెమెరాల ఏర్పాటు, విద్యుత్ సరఫరా, తాగునీరు, తదితర సదుపాయాలు కల్పించాలని ఆదేశించారు. కౌంటింగ్



సమయంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. వాహనాల పార్కింగ్ కోసం చదును చేస్తున్న స్థలాన్ని సందర్శించారు. కళా మందిరం లోపల స్ట్రాంగ్ రూం, ఓట్ల లెక్కింపు కోసం ఎన్ని టేబుల్స్, అధికారులు, పోటీలో ఉన్న అభ్యర్థులకు కోసం చేస్తున్న ఏర్పాట్లను సందర్శిచారు. వాహనాల పార్కింగ్, క్రమబద్ధమైన రాకపోకలు ఉండేలా ప్రణాళిక సిద్ధం చేయాలని తెలిపారు. మీడియా సెంటర్ ఏర్పాటుపై సూచనలు చేశారు. ఈ పరిశీలనలో సిరిసిల్ల, వేములవాడ ఆర్డీఓలు వెంకటేశ్వర్లు, రాధాభాయి, సిరిసిల్ల డీఎస్పీ నాగేంద్రచారి, మున్సిపల్ కమిషనర్లు ఖదీర్ పాషా, సంపత్ కుమార్, నోడల్ అధికారులు శ్రీనివాసాచారి, ప్రవీణ్, తహసీల్దార్లు మహే ష్ కుమార్, జయంత్ కుమార్ తదితరులు ఉన్నారు.

## అవకాశాలు కల్పించడమే లక్ష్యం

**సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త :**

అందరికీ సమాన అవకాశాలు కల్పించడమే లక్ష ్యంగా ప్రభుత్వం ముందుకు వెళ్తుందని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ పేర్కొన్నారు. తెలంగాణ సామాజిక న్యాయ దినోత్సవం, ప్రపంచ క్యాన్సర్ దినోత్సవాన్ని జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో పలు సంక్షేమ శాఖల ఆద్వర్యంలో బుధవారం నిర్వహించారు .ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ సామాజిక న్యాయ దినోత్సవాన్ని నిర్వహిస్తుందన్నారు . భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 14 ప్రకారం అందరికీ సమాన అవకాశాలు కల్పిస్తుందని తెలిపారు. అన్ని శాఖల అధికారులు నిబంధనలకు అనుగుణంగా తమ కార్యాలయంలోని అటెండర్ నుంచి అన్ని స్థాయిల అధికారులకు సమాన అవకాశాలు కల్పించాలని, అన్ని వర్గాల పేద, బడుగు బలహీన వర్గాల వారికి ప్రభుత్వ ఫలాలు అందించాలని సూచించారు. ప్రభుత్వ హాస్టళ్లలో చదివే అవకాశం వచ్చిన విద్యార్థులు మంచిగా అభ్యసించి, ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆకాంక్షి ంచారు. ఉన్నత ఉద్యోగాలు, స్థానాల్లో స్థిరపడి తమ ప్రాంతంలోని వారికి ఆదర్శంగా నిలువాలని పిలుపు




నిచ్చారు. ఈ ఏడాది యూనైటెడ్ బై యూనిక్యూఅనే నినాదంతో ప్రపంచ క్యాన్సర్ దినోత్సవాన్ని నిర్వహిస్తున్నారని తెలిపారు. జిల్లాలోని అన్ని వైద్యశాలల్లో క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు చేస్తున్నారని తెలిపారు. వీటిని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. రోగ నిర్ధారణ జరిగితే ఉన్నత దవాఖానల్లో వైద్యం, మందులు అందిస్తున్నారని తెలిపారు. క్యాన్సర్ అంటూ వ్యాధి కాదని, వారిని చేరదీసి వైద్య సహాయం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ గడ్డం నరేష్, ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి రవీందర్ రెడ్డి, బీసీ సంక్షేమ అధికారి సౌజన్య, మైనార్టీ సంక్షేమ అధికారి భారతి, ఎస్టీ సంక్షేమ అధికారి సంగీత, జిల్లా సంక్షేమ శాఖ అధికారి లక్ష్మీ ్మరాజం, సీపీఓ శ్రీనివాసాచారి తదితరులు

## ఎన్నికల నియమ నిబంధనలు పాటించాలి

**సిరిసిల్ల ఆర్డీవో వెంకటేశ్వర్లు**

**సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త**

: ఎన్నికల నియమ నిబంధనలు అభ్యర్థులు తప్పకుండా పాటించాలని సిరిసిల్ల ఆర్డీవో వెంకటేశ్వర్లు తెలిపారు. బుధవారం పట్టణంలోని సినారె కళామందిరంలో ఎన్నికలలో పోటీ చేస్తున్న అభ్యర్థులకు నియమ నిబంధనాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు . ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ ఎన్నికల నియమావళి, ఖర్చుల పరిమితి, ఖర్చుల వివరాల నమోదు విధానం, డే టు డే అకౌంట్ నమోదు చేసుకోవాలన్నారు. షాడో రిజిస్టర్ నిర్వహణ, బ్యాంక్ అకౌంట్ వినియోగం వంటి అంశాలపై అభ్యర్థులకు అవగాహన కలిగి ఉండాలన్నారు .అభ్యర్థులు ఎన్నికల ఖర్చులను పూర్తిగా పారదర్శకంగా నిర్వహిస్తూ, భారత ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటించాలని అధికారులు సూచించారు.



అనుమతి లేని ఖర్చులు చేయరాదని, చేసిన ప్రతి ఖర్చుకు సంబంధించిన బిల్లులు, వౌచర్లు తప్పనిసరిగా భద్రపరచాలని సూచించారు. ఈ అవగాహన కార్యక్రమం ద్వారా అభ్యర్థుల్లో ఎన్నికల ఖర్చులపై స్పష్టత ఏర్పడి, స్వచ్ఛమైన, న్యాయమైన మరియు పారదర్శక ఎన్నికల నిర్వహణకు ఇది దోహదపడుతుందని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిరిసిల్ల మున్సిపల్ కమిషనర్ ఖదీర్ పాషా, రిటర్నింగ్ ఆఫీసర్లు, అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులు మరియు స్వతంత్ర అభ్యర్థులు పాల్గొన్నారు.

## ప్రతి విద్యార్థిపై దృష్టి సారించాలి..

**సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త :**

పదో తరగతి పరీక్షల నేపథ్యంలో ప్రతి విద్యార్థిపై దృష్టి సారించాలని, 100 శాతం ఉత్తీర్ణత సాధించాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ పిలుపు నిచ్చారు. పదో తరగతి పబ్లిక్ పరీక్షల నేపథ్యంలో అన్ని ప్రభుత్వ విభాగాల హెచ్ఎంలు, బాధ్యులతో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో బుధవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. డీఈఓ జగన్ మోహన్ రెడ్డి జిల్లాలోప్రభుత్వ స్కూల్స్, రెసిడెన్షియల్ విద్యాలయాల్లో మొత్తం 4,405 మంది విద్యార్థులు చదువుతున్నారని, మార్చి 14 వ తేదీ నుంచి పదో తరగతి పబ్లిక్ పరీక్షలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా గత ఏడాది అన్ని ప్రభుత్వ విద్యాలయాల్లో పదో తరగతి పరీక్షలకు హాజరైన విద్యార్థులు, ఎందరు పాస్ అయ్యారు, ఎందరు ఫెయిల్ అయ్యారు దానికి కారణాలు ఏంటో అనే అంశాలపై సుదీర్ఘంగా సమీక్షి ంచారు. ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ పదో తరగతి పబ్లిక్ పరీక్షలు విద్యార్థుల భవిష్యత్తును నిర్ణయించే కీలకమైన దశ అని అన్నారు. ఈ దశలో చిన్న నిరక్ష ్యం కూడా విద్యార్థుల జీవితంపై



ప్రభావం చూపుతుందని పేర్కొన్నారు. అందువల్ల ప్రతి ఉపాధ్యాయుడు తన బాధ్యతను పూర్తిగా అర్థం చేసుకుని అంకితభావంతో పని చేయాలని సూచించారు.ప్రతి పాఠశాలలో విద్యార్థులను సామర్థ్యాల ఆధారంగా విభజించి, బలమైన విద్యార్థులు, సగటు విద్యార్థులు, వెనుకబడిన విద్యార్థులను గుర్తించాలని తెలిపారు.. 100 శాతం ఉత్తీర్ణత సాధించాలని చెప్పారు. జిల్లాలోని ప్రతి పాఠశాల ఒక లక్ష ్యంతో ముందుకు సాగాలని, ఒక్క విద్యార్థి కూడా ఫెయిల్ కాకుండా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. పదో తరగతి ఫలితాల్లో జిల్లా రాష్ట్రస్థాయిలో మంచి గుర్తింపు పొందేలా అందరూ సమిష్టిగా పనిచేయాలని కోరారు.

# సిరిసిల్ల వార్త

## ప్రభుత్వ పాఠశాలకు స్ట్రీట్ కాస్ సంస్థ వితరణ



**ఇల్లంతకుంట, ప్రభాతవార్త**

మండలములోని దాచారం ప్రభుత్వ పాఠశాలకు పెయింటింగ్ కోసం స్ట్రీట్ కాస్ స్వచ్ఛంద సంస్థ బుధవారం ఒక లక్ష 15 వేల రూపాయలు అందించారు. ఇన్చార్జి పాఠశాల ప్రధానోపాధ్యాయులు తూముకుంట నరేందర్ రెడ్డికి అందించారు. గతంలోవిద్యార్థిని విద్యార్థులకు దుస్తులు మరియు షూ అందించినట్లు తెలిపారు. కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ కుడుముల రేణుక నాగరాజు మాట్లాడుతూ విద్యార్థి దశ నుండి సేవాగుణం చేయడం చాలా గొప్ప విషయమని, స్ట్రీట్ కాస్ ఐఏఆర్ఈ సంస్థ అందించినటువంటి వస్తువులను సద్వినియోగం చేసుకొని విద్యార్థిని విద్యార్థులు మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించి పాఠశాలకు గ్రామానికి పేరు తేవాలని సూచించారు. స్ట్రీట్ కాస్ సంస్థకి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలోఉప సర్పంచ్ అనిత, స్ట్రీట్ క్రాస్ అధ్యక్షులు ఆదిత్య, ఉపాధ్యక్షులు సాయినాథ్ రెడ్డి, చరితార్థ, అఖిల్ నవ్య, లాస్య, నైనిత మరియు ఉపాధ్యాయులు శ్రీను, సురేష్ శ్రీనివాస్, ఆనంద్, సంజీవ్, శ్రావణ్ పాల్గొన్నారు.

## రైల్వే లైన్ పనులు గడువులోగా పూర్తి చేయాలి

**సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త**



: కొత్తపల్లి మనోహరాబాద్ రైల్వే లైన్ పనులను గడువులోగా పూర్తి చేయాలని క్యాబినెట్ సెక్రటరీ (కోఆర్డినేషన్) సెంట్రల్ సెక్రటేరియట్ ఆదేశించారు. కొత్తపల్లి మనోహరాబాద్ రైల్వే లైన్ పనులు, భూ సేకరణ, రైల్వే లైన్ పనులు, ఇతర అంశాలపై క్యాబినెట్ సెక్రటరీ (కోఆర్డినేషన్) సెంట్రల్ సెక్రటేరియట్ నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ కు!!జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం నుంచి ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ వివిధ శాఖల అధికారులతో కలిసి బుధవారం హాజరయ్యారు. నిర్ణీత గడువులోగా పనులు పూర్తి చేస్తామని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో సిరిసిల్ల, వేములవాడ ఆర్డీవోలు వెంకటేశ్వర్లు, రాధాభాయ్, ఇండస్ట్రీస్ జీఎం హనుమంతు, రైల్వే, ఫారెస్ట్ శాఖ అధికారులు, కలెక్టరేట్ పర్యవేక్షకులు శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## దొంగతనం జరుగకుండా ముందస్తు కాపలా

**ఇల్లంతకుంట, ప్రభాతవార్త**



మండలంలోఇటీవల జరిగిన వరుస దొంగతనాల దృష్ట్యా వల్లంపట్ల గ్రామంలో మంగళవారం రాత్రి ముదిరాజ్ కులస్తులు పెద్దమ్మ గుడి వద్ద కాపలాగ ఉన్నారు. వరుస దొంగతనాలు జరుగుతున్న నేపథ్యంలోఆలయాల భద్రతపై ఆందోళన నెలకొన్న దృష్ట్యా కాపలా ఏర్పాటు జరిగిందని కులస్తులు పేర్కొన్నారు. దేవాలయాలను లక్ష ్యంగా చేసుకుని దుండగులు గుడిలోని పూజా సామగ్రి, పుస్తే మట్టెలు, బంగారు ఆభరణాలు విలువైన వస్తువులు ఎత్తుకెళ్తున్న ఘటనలు ఇటీవల పెరిగాయన్నారు. గుడి వద్ద స్వచ్ఛందంగా కాపలా కాస్తూ దొంగతనాలు జరగకుండా చర్యలు తీసుకుంటున్నామన్నారు. గ్రామ ప్రజలు ఈ నిర్ణయాన్ని స్వాగతిస్తూ, ఆలయాల రక్షణకు అందరూ కలిసి ముందుకు రావాల్సిన అవసరం ఉందని గ్రామ ముదిరాజ్ పెద్దలు తెలిపారు.

# అన్ని వర్గాలకు సమాన అవకాశాలు అందాలి

### సోషల్ జస్టిస్ డే వేడుకల్లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:





సమాజంలోని అన్ని వర్గాల అభివృద్ధి మరియు సంక్షేమం కోసం ప్రభుత్వం అన్నిరకాల చర్యలు తీసుకుంటుందనిజిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ తెలిపారు. బుధవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో సోషల్ జస్టిస్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం సమాజం లోని అన్ని వర్గాలకు న్యాయం జరిగేల పలు అభివృద్ధి మరియు సంక్షేమ పథకాలు అమలు చేయడం తో పాటు ఫిబ్రవరి 4, నాడు సామాజిక న్యాయ దినోత్సవంగా జరుపుకోవాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు. సోషల్ జస్టిస్ డే సందర్భంగా ప్రభుత్వం వివిధ సామాజిక వర్గాల అభివృద్ధికి అనేక రకాల సంక్షేమ పథకాలను అమలుపరుస్తుందని తెలిపారు. మహనీయులు, పెద్దలు సూచించిన విధంగా సమసమాజ స్థాపనకుఅందరు కలిసి కట్టుగా కృషి చేయాలని తెలిపారు. సమాజంలో ప్రతిఒక్కరు రాజ్యాంగ పరంగా మరియు చట్ట పరంగా లభించే హక్కులపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. సామజిక న్యాయం ద్వారా సమానత్వం, సమాన అవకాశాలు మరియు గౌరవ ప్రదమైన జీవనం సాధ్యమోతాయని తెలిపారు. అనంతరం సోషల్ జస్టిస్ డే సందర్భంగా జిల్లా కలెక్టర్ అందరిచేత ప్రతిజ్ఞ చేయించారు. తదనంతరం వివిధ పోటిల్లో పాల్గొని ప్రతిభ చూపిన విద్యార్థులకు జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమం లో విద్యార్థుల ప్రదర్శన మరియు కళాజాత బృందం ప్రదర్శన అందరిని అలరించాయి. ఈ కార్యక్రమం లో విద్యార్థులు, ఉపాధ్యాయులు , కలెక్టరేట్ సిబ్బంది పెద్ద ఎత్తున ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు బి. ఎస్ లత, బి. రాజ గౌడ్, బి. సి, వెల్ఫేర్ అధికారి జి. సునీత, మైనార్టీ అభివృద్ధి అధికారి చిత్రు, జిల్లా ఎస్సీ, ఎస్టీ అభివృద్ధి అధికారి కె. రాజ్ కుమార్, జిల్లా విద్యాధికారి కె. రాము, వివిధ స్థాయిల జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏవో హకిమ్, కలెక్టరేట్ సిబ్బంది మరియు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వంతో కలిసి పనిచేస్తున్నా

-ఆరాటం పోరాటం జగిత్యాల అభ్రిద్ధి కోసమే....

-యావర్ రోడ్డు వెడల్పుకు కట్టుబడి ఉన్నా

గెలిపించిన ప్రజలకు అభివృద్ధి చేసి రుణం తీర్చుకుంట

-ఎమ్మెల్యే సంజయ్ కుమార్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



ప్రభుత్వం తో కలిసి పనిచేస్తూ జగిత్యాల అభివృద్ధి కి కృషి చేస్తున్నా అన్నారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని మోతే రోడ్డు లోని పార్టీ కార్యాలయంలో బుధవారం ఎమ్మెల్యే సంజయ్ కుమార్ విలేకరుల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా సంజయ్ కుమార్ మాట్లాడుతూనియోజకవర్గం లో గత ప్రభుత్వం లో 2023 డిసెంబర్ 7 కన్నా ముందు మొదలు పెట్టి తర్వాత పూర్తి చేసిన పనులకు పెండింగ్ బకాయిలు ప్రజా ప్రతినిధులు , కాంట్రాక్టర్ లకు చెల్లించడం జరిగింది అన్నారు జగిత్యాల పట్టణం లో ఎక్కడా చూసిన అభివృద్ధి పనులు జరుగుతున్నాయి 1కోటి తో ఎల్ ఎల్ గార్డెన్ దగ్గర చేపట్టిన పనులకు సీనియర్ నాయకులు అడ్డం పడ్డారు కోర్టు కేసు వేశారు అన్నారు. సొంత లాభం కాదు పట్టణ అభివృద్ధి కోసం పని చేసి, అందరి పెండింగ్ బకాయిలు అందేలా చొరవ తీసుకున్నా అన్నారు ముఖ్యమంత్రి చొరవతో 62.5 కోట్ల యు ఐ డి ఆఫ్ నేషనల్ హౌసింగ్ బ్యాంక్ నిధులు జగిత్యాల పట్టణానికి తీసుకురావడం జరిగింది అన్నారు హరిని ఎంటర్ప్రైజెస్ 7 కోట్ల 3 లక్షలు సీసీ రోడ్డు డ్రైనేజీ పనులు టెండర్ వేశారు వారు జీవన్ రెడ్డి అనుచరులు అని అందరికీ తెలుసు..కానీ పట్టణ అభివృద్ధి నాకు ముఖ్యం కాంట్రాక్టర్ ల గురించి ఆలోచన నాకు అవసరం లేదు అన్నారు. కాంగ్రెస్ లో కలిసి పనిచేస్తూ గత ప్రభుత్వాన్ని ఎన్నడు విమర్శించలేదు అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం తో కలిసి పనిచేసి 235 కోట్ల ఆసుపత్రి జగిత్యాల కు మంజూరు చేయటం జరిగింది. పక్క జిల్లాలకు నూతన ఆసుపత్రి వచ్చిందా అని అన్నారు. మెడికల్ కాలేజీ కి 41 కోట్ల పెండింగ్ బకాయి నిధులు మంజూరు చేయగా నేడు త్వరిత గతిన పనులు జరుగుతున్నాయి అన్నారు. మెడికల్ కాలేజీ నర్సింగ్ కళాశాల తో పేద మధ్యతరగతి ప్రజలకు ఉపయోగ కరంగా ఉంటుంది అన్నారుగెలిపించిన ప్రజలకు అభివృద్ధి చేసి రుణం తీర్చుకుంట అన్నారుప్రజల ప్రేమ తో నా గెలుపు సాధ్యం అయింది అన్నారు. 200 కోట్ల తో ఇంటిగ్రేటెడ్ స్కూల్ మంజూరు అయింది. నీటి పారుదల శాఖ మంత్రి వద్ద స్థలం విషయం లో పెండింగ్ లో ఉంది అన్నారు. ముఖ్యమంత్రి గారు 5 కోట్ల ఎస్ డీ ఎఫ్ నిధులు మంజూరు చేయటం జరిగింది అన్నారు ప్రభుత్వంలో కలిసి పని చేయని నియోజకవర్గాలకు మంజూరు కాలేదనీ జగిత్యాల అభివృద్ధి నా లక్ష్యం అన్నారు. యావర్ రోడ్డు విస్తరణ విషయంలో పెట్రోల్ బంక్ విషయంలో నాపై బురద జల్లే ప్రయత్నం చేస్తున్నారు అన్నారు యావర్ రోడ్డు ధర్మపురి రోడ్డులో రెసిడెన్షియల్ జోన్ లకు కమర్షియల్ నిర్మాణాలు అనుమతులు ఎవరి హయంలో ఇచ్చారో ప్రజలకు తెలుసు అన్నారు 2021 లో యావర్ రోడ్డును 100 ఫీట్ ల రోడ్డు గా చేసి జోన్ల మార్పు చేయటం జరిగింది..ప్రజా ప్రతినిధులు భవిష్యత్ తరాల కోసం ఆలోచన చేయాలి అన్నారు. యావర్ రోడ్డు లో ప్రభుత్వ స్థలాలు 100 ఫీట్లు వెడల్పు చేయటం జరిగింది అన్నారు. యావర్ రోడ్డు వెడల్పు కు కట్టుబడి ఉన్నా...ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు..కాంగ్రెస్ పార్టీ కి అనుకూలంగా ఉన్న అభ్యర్థులను గెలిపిస్తే అభివృద్ధి సాధ్యం అని ప్రజలు ఆలోచన చేయాలని కోరారు. నేను బి అర్ ఎస్ పార్టీ ఎమ్మెల్యే అనిప్రభుత్వం తో కలిసి పని చేస్తున్నా అన్నారు. ముఖ్యమంత్రి ని నిధుల కోసం కలిస్తే బి అర్ ఎస్ పార్టీ వాళ్ళు నానా హైరానా చేసి నా ఇల్లు హాస్పిటల్ పై దాడి చేశారు కనీసం వివరణ కూడా కోరలేదు. అనర్హత కు స్పీకర్ దగ్గర పిటిషన్ వేశారు అన్నారు. బి అర్ ఎస్ పార్టీ కి మొన్నటి వరకు నెలకు 5వేల పార్టీ ఫండ్ కూడా ఇచ్చాను...నన్ను ఎన్ని విమర్శించినా...రాష్ట్ర బి అర్ ఎస్ అధిష్టానాన్ని ఎన్నడూ విమర్శించలేదు...జగిత్యాల ప్రజల సంక్షేమం అభివృద్ధి నాకు ముఖ్యంనా ఆరాటం పోరాటం జగిత్యాల అభివృద్ధి కోసమే అన్నారు ప్రభుత్వం తో కలిసి పనిచేస్తా...మున్సిపల్ ఎన్నికల్లో ప్రభుత్వం తో కలిసి పని చేసే అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేస్తా అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు గట్టు సతీష్ గిరి నాగభూషణం డా. చంద్రశేఖర్ గౌడ్ దామోదర్ రావు చెట్పల్లి సుధాకర్ క్యాదసు నాగయ్య తోట మల్లికార్జున్ గోడిసెల గంగాధర్ కౌన్సిలర్ అభ్యర్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఓసి-5లో రికార్డు బొగ్గు ఉత్పత్తి

**గోదావరిఖని, ప్రభాతవార్త:** ఆర్. జి-1 ఏరియా పరిధిలోని జిడికే ఓసి-5 ప్రాజెక్ట్ మరో ఘనత సాధించింది. రోజు వారి ఉత్పత్తి లక్ష్యం 9,666 టన్నులు కాగా, మంగళవారం మూడు షిఫ్టులలో కలిపి ఒక్కరోజులోనే 20,031 టన్నుల బొగ్గు ఉత్పత్తి చేయడంతో పాటు 18,831 టన్నుల బొగ్గు రవాణా సాధించి కొత్త రికార్డును నెలకొల్పింది. ఈ రికార్డు సాధించిన సందర్భంగా ఆర్. జి-1 ఏరియా జీఎం డి. లలిత్ కుమార్ ఓసి-5 ప్రాజెక్టను సందర్శించారు. ఉద్యోగులు, సూపర్వైజర్లు, అధికారులు, యూనియన్ ప్రతినిధులను అభినందించి కేక్ కట్ చేసి మిఠాయిలు పంచిపెట్టారు. ఈ సందర్భంగా జీఎం మాట్లాడుతూ గతంలో ఒక్కరోజులో 19,113 టన్నుల బొగ్గు ఉత్పత్తి రికార్డు ఉండగా, మంగళవారం 20,031 టన్నుల ఉత్పత్తి, 18,831 టన్నుల రవాణాతో ఆ రికార్డును అధిగమించడం గర్వకారణమని అన్నారు. ఈ కార్యక్రమంలో గుర్తింపు సంఘం ఏఐటీయూసీ డిప్యూటీ జనరల్ సెక్రటరీ మడ్డి ఎల్లయ్య, ప్రాజెక్ట్ ఆఫీసర్ డి. రమేష్, ప్రాజెక్ట్ ఇంజనీర్ పి. రమేష్, స్టాట్యూటరీ మేనేజర్ రమేష్ బాబు, మేనేజర్ అనిల్ గబాలే, సేఫ్టీ ఆఫీసర్, సీఎంవోఏఐ సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ పోనుగోటి శ్రీనివాస్, సీఎంవోఏఐ ఆర్. జి-1 ఉపాధ్యక్షులు పెరుమాండ్ల శ్రీనివాస్, సీనియర్ సర్వే అధికారి దీటి చంద్రమోళి, గని క్వాలిటీ ఇంచార్జ్ ఏ. రవి, బేస్ వర్క్షాప్ ఇంచార్జ్ ఆర్. మహేష్, సంక్షేమాధికారి దాసరి నాగారాజు, ఏఐటీయూసీ ఫిట్ సెక్రటరీ గుర్రం ప్రభుదాస్, పీసీ పటేల్ కాంట్రాక్ట్ మేనేజర్ గౌరంగ్ పటేల్ తదితరులు పాల్గొన్నారు

# జగిత్యాల వార్త



## అపర భగీరథులుగా మారిన బీర్పూర్ జెడ్పీహెచ్ఎస్ పూర్వ విద్యార్థులు

జాతరకు వచ్చే భక్తుల దాహార్తి తీర్చేందుకు వాటర్ క్యాంప్ ఏర్పాటు

ప్రభాతవార్త బీర్పూర్:



జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలం లోని అతిపెద్ద పుణ్యక్షేత్రం శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి బ్రహ్మోత్సవాలు జాతర జరుగుతున్న వేళ బీర్పూర్ గ్రామానికి చెందిన జెడ్పీహెచ్ఎస్ పూర్వ విద్యార్థులు జాతర బ్రహ్మోత్సవాలకు వచ్చే భక్తులకు దాహార్తిని తీర్చేందుకు గుట్ట పైన వాటర్ క్యాంపును ఏర్పాటు చేశారు. గత పది సంవత్సరాలుగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బీర్పూర్ పూర్వ విద్యార్థుల వాట్సాప్ గ్రూప్ తరపున ఉచిత మినరల్ వాటర్ పంపిణీ చేస్తున్నట్టు తెలిపారు. ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా భక్తుల దాహార్తిని తీర్చడానికి జెడ్. పి. హెచ్. ఎస్ హై స్కూల్ పూర్వ విద్యార్థుల అంతా కలిసి భగీరథులుగా మారి వాటర్ క్యాంప్ ను ఏర్పాటు చేసి బీర్పూర్ గ్రామ సర్పంచ్ హరీష్ మరియు పూర్వ విద్యార్థుల చేతుల మీదుగా ప్రారంభించారు. భక్తుల దాహార్తిని తీర్చేందుకు ప్రతి సంవత్సరం నీటి వసతిని ఏర్పాటు చేస్తున్న పూర్వ విద్యార్థులను బీర్పూర్ మండల మాజీ ప్రజా ప్రతినిధులు ప్రజలు, అర్చకులు అభినందించారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ తమకు తోచిన విధంగా భక్తులకు సేవ చేస్తున్నామని, దేవుని దర్శనార్థం గుట్ట పైకి వచ్చే భక్తులు ఎటువంటి అసౌకర్యానికి లోను కాకుండా ముఖ్యమైన నీటి సౌకర్యాన్ని ఏర్పాటు చేయడం చాలా ఆనందంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మధు కుమార్ ఆచార్యులు సంతోష్ కుమార్ ఆచార్యులు మాజీ సింగిల్ విండో చైర్మన్ రామచంద్ర రావు, రెనవేశన్ కమిటి చైర్మన్ శ్రీనివాస్ మహిళా సంఘాల సి సి తిరుపతి, ధావన్ పెల్లి జలంధర్, రాజేందర్, రామచంద్రం మరియు ఎండోమెంట్ కమిటీ సభ్యులు జడ్. పి. హెచ్. ఎస్ పూర్వ విద్యార్థులు, గ్రామ ప్రజలు యువకులు పాల్గొన్నారు.

## విద్యార్థుల ఉత్తమ ఫలితాల సాధనకై స్టడీ మెటీరియల్

డీఎన్ఆర్ ఎడ్యూకేషనల్ ట్రస్ట్ చైర్మన్ ప్రతాప్ రెడ్డి



జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త: ప్రభుత్వ పాఠశాలల్లో పదవ తరగతి చదువుతున్నా విద్యార్థిని, విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించడానికి మాట్రస్ట్ అందజేస్తున్న స్టడీ మెటీరియల్ ఎంతగానో ఉపయోగపడుతుందని డీఎన్ఆర్ ఏడ్యూకేషనల్ ట్రస్ట్ చైర్మన్ ప్రతాపరెడ్డి అన్నారు. జగిత్యాల పట్టణంలోని పిఎంశ్రీ ప్రభుత్వ ఉన్నత పాఠశాల (బాలికలు) లో చదువుతున్న 10వ తరగతి విద్యార్థినుల విద్యాభివృద్ధి, ఉత్తీర్ణత సాధన లక్ష్యంగా డీఎన్ఆర్ ఎడ్యుకేషనల్ ట్రస్ట్, హైదరాబాద్ ఆధ్వర్యంలో "డీఎన్ఆర్ - విజయపథం ఎస్సెస్సి స్టడీ మెటీరియల్"ను బుధవారం విద్యార్థినిలకు ఉచితంగా పంపిణీ చేశారు. ఈ విలువైన విద్యా సామగ్రిని అందజేసిన డీఎన్ఆర్ ఎడ్యుకేషనల్ ట్రస్ట్ చైర్మన్ ప్రతాప్ రెడ్డి కి పాఠశాల తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలనే దృఢ సంకల్పంతో ట్రస్ట్ చేపట్టిన ఈ కార్యక్రమం అభినందనీయమని ఉపాధ్యాయులు అన్నారు. ఈ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించడంలో సహకరించిసీనియర్ ఉపాధ్యాయులు జయశ్రీ , రజిత, అబ్దుల్ రజాక్ , దేవయ్య , ఉమా రాణి , కమలాకర్ రెడ్డి , రాజేందర్ , ఎల్ కుమార్ , సత్యనారాయణ , పిడి రాధిక , మొహమ్మద్ అబ్దుల్ రజ్జాక్, పల్లె శ్రీనివాస రెడ్డి పాఠశాలలోని ఉపాధ్యాయ బృందం కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రతాప రెడ్డి మాట్లాడుతూఈ స్టడీ మెటీరియల్ ద్వారా విద్యార్థినులు విషయ పరిజ్ఞానం పెంపొందించుకొని, ఆత్మవిశ్వాసంతో పరీక్షలు రాసి ఉత్తమ ఫలితాలు సాధిస్తారని ఆశిస్తున్నామని పేర్కొన్నారు.

# 11వ వార్డులో కాంగ్రెస్ అభ్యర్థికి ప్రజల బ్రహ్మరథం

### ప్రచారంలో దూసుకుపోతున్న ఒడ్నల శ్రీనివాస్

మంథని ప్రభాతవార్త ;

మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా మంథని పట్టణంలోని 11వ వార్డులో కాంగ్రెస్ అభ్యర్థి ఒడ్నల శ్రీనివాస్ ప్రచారములో అందరికన్నా ముందున్నారు. మంత్రి శ్రీధర్ బాబు అండదండల తో ప్రచారంలో ఆయన ముందుకు సాగుతున్నారు. వార్డు పరిధిలోని అన్ని వర్గాల వారు శ్రీనివాస్ వెంట మేమున్నామంటూ స్వతహాగా వారే ప్రచారం చేస్తున్నారు. మంథని మాజీ సర్పంచ్ గా అనేక అభివృద్ధి పనులు చేపట్టిన శ్రీనివాస్ నేడు 11వ వార్డు కౌన్సిలర్ గా కాంగ్రెస్ పార్టీ నుండి పోటీ చేయడంతో గెలుపు మరింత సులభంగా మారింది. దీనిలో భాగంగా బుధవారం 11వ వార్డు పరిధిలోని గాంధీ చౌక్ , మార్కెట్ ఏరియా, సత్యసాయి నగర్ తో పాటు వార్డు పరిధిలోని పలు వీధుల్లో ప్రచారాన్ని నిర్వహించారు. ఈ ప్రచారంలో అధిక సంఖ్యలో మహిళలు పాల్గొనడం విశేషం. ప్రత్యర్థి అభ్యర్థుల కన్నా ప్రచారంలో ముందున్న ఒడ్నల శ్రీనివాస్ గెలుపు ఇక్కడ సునాయాసంగా మారింది. వార్డు పరిధిలోని అన్ని వర్గాల ఓటర్లు అధికార కాంగ్రెస్ పార్టీకి అండగా ఉండి తమ అభ్యర్థిని గెలిపించు కుంటామని వారు బహిరంగంగా ప్రకటిస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలిస్తేనే తమ వార్డు లో అభివృద్ధి చెందుతుందని వారు భావిస్తుంటారు. తనను గెలిపిస్తే 11వ వార్డును అభివృద్ధిలో ప్రథమ స్థానంలో నిలుపుతానని ఒడ్నల శ్రీనివాస్ ఓటర్లకు హామీ ఇస్తున్నారు.



# 5 వ వార్డు లో కాంగ్రెస్ అభ్యర్థికి అన్ని వర్గాల మద్దతు వార్డు అభివృద్ధి అంకిత భావంతో పనిచేస్తా

### 5వ వార్డు అభ్యర్థి ముస్కుల సహేందర్ రెడ్డి

మంథని ప్రభాతవార్త ;

మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా 5 వ వార్డులో కాంగ్రెస్ అభ్యర్థిగా బరిలో ఉన్న న్యాయవాది విద్యావేత్త ముస్కుల సహేందర్ రెడ్డికి అనూహ్యంగా ప్రజల మద్దతు పెరుగుతుంది. బుధవారం వార్డు పరిధిలోని కూచురాజుపల్లి, శ్రీరామ్ నగర్, గొల్లగూడెం తదితర ప్రాంతాల్లో తన ప్రచారాన్ని నిర్వహించారు. వార్డు పరిధిలోని మహిళలు, ఓటర్లు స్వచ్ఛందంగా తరలివచ్చి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సహేందర్ రెడ్డి కోసం ప్రచారం నిర్వహించారు. రైతు కుటుంబం నుండి వచ్చిన సహేందర్ రెడ్డి తండ్రి ముస్కుల జనార్దనరెడ్డి పట్వారి గా ఈ ప్రాంత ప్రజలకు సుపరిచితుడు కావడం మే కాకుండా అతని సోదరుడు దివంగత ముస్కుల సదాశివ రెడ్డి సైతం అందరితో కలవిడిగా ఉంటూ వారి కష్టసుఖాలలో పాలుపంచుకునేవారు. అదేవిధంగా ప్రస్తుతం కిసాన్ సెల్ జిల్లా చైర్మన్ ముస్కుల సురేందర్ రెడ్డి 5వ వార్డు పరిధిలోని ప్రతి ఒక్కరికి అండగా ఉంటూ వారికి చేతనైన సహాయం చేస్తున్నారు. ఇలాంటి కుటుంబం నుండి ఐదవ వార్డ్ లో కాంగ్రెస్ అభ్యర్థిగా మంత్రి శ్రీధర్ బాబు ఆశీస్సులతో పోటీ చేస్తున్న సహేందర్ రెడ్డి విజయం ఇక్కడ నల్లేరు పై నడకల ఉంది. ఇక్కడ ప్రత్యర్థి అభ్యర్థులు పెద్దగా ప్రభావితం చూపే అవకాశం లేదు చదువుకున్న వ్యక్తిగా, న్యాయవాదిగా ఉండటమే కాకుండా మంత్రి శ్రీధర్ బాబుకు అత్యంత సన్నిహితులుగా ఉన్న సహేందర్ రెడ్డిని గెలిపించు కుంటే తమ ప్రాంతం త్వరితగతిన అభివృద్ధి చెందుతుందని వార్డు ప్రజలు భావిస్తున్నారు. ప్రచారంలో మొదటి రోజే అనూహ్యంగా వార్డు ప్రజలు కాంగ్రెస్ అభ్యర్థికి బాసటగా నిలిచి మేమున్నామంటూ వెంట రావడం విశేషం.



# 7వ వార్డులో స్వతంత్ర అభ్యర్థి హవా



### ఇనుముల విజేత కు రోజు రోజుకు పెరుగుతున్న ప్రజల మద్దతు

మంథని ప్రభాతవార్త ;

మంథని మున్సిపల్ పరిధిలోని ఏడవ వార్డులో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఇనుముల విజేత సత్యనారాయణ కు వార్డు ప్రజల మద్దతు గణనీయంగా పెరుగుతుంది. కాంగ్రెస్ పార్టీలో సీనియర్ నాయకుడుగా ఉన్న ఇనుముల సత్యనారాయణ కు పార్టీ టికెట్ చివరి నిమిషంలో నిరాకరించడం తో ప్రజలందరి మద్దతు కోరిక ,మేరకు స్వతంత్ర అభ్యర్థిగా బరిలో నిలిచారు. ఏసి గుర్తు పైన పోటీ చేస్తున్న ఇనుముల విజేత సత్యనారాయణ కు వార్డు పరిధిలోని విశ్వబ్రాహ్మణ వీధి, భగత్ నగర్ , దొంతుల వాడ, దిల్ కుషినగర్ ,రజక వాడ, నాయి బ్రాహ్మణ వీధి, మహాలక్ష్మి ్మ దేవాలయం వీధి, ఉస్మాన్పుర వీధి తో పాటు వార్డ్ పరిధిలోని అన్ని ప్రాంతాల ప్రజలు మేము ఉన్నామంటూ ఇనుముల విజేతకు అండగా నిలిచి స్వచ్ఛందంగా ప్రచారం చేయడం విశేషం. ఏడవ వార్డు లో ఇతర పార్టీల కన్నా ప్రచారంలో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఇనుముల విజేత సత్యనారాయణ ముందున్నారు. నమ్ముకున్న కాంగ్రెస్ పార్టీ చివరి నిమిషంలో టికెట్ ఇవ్వకుండా తనకు అన్యాయం చేసిందని మాజీ ఉప సర్పంచ్ ఇనుముల సత్యనారాయణ వార్డు ప్రజలతో ఆవేదన వ్యక్తం చేస్తుండడంతో వార్డు ప్రజలు ఆయనకు ధైర్యం చెప్పి మేము అండగా ఉంటాము గెలిపించు కుంటాము అని ధీమా ఇచ్చి వారే స్వచ్ఛందంగా ప్రచార బాధ్యతలను భుజాల మీద వేసుకొని నిర్వహించడం విశేషం. వార్డు ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ వారి కష్టసుఖాల్లో పాలు పంచుకుంటూ గత పది సంవత్సరాల నుండి వార్డు లోని ప్రజలకు భరోసాగా నిలిచిన ఇనుముల సత్యనారాయణకు ఈ ఎన్నికల సమయంలో మేము భరోసాగా ఉండి గెలిపించు కుంటామని ముందుండడంతో ఈ వార్డులో స్వతంత్ర అభ్యర్థి ఇనుముల విజేత సత్యనారాయణ గెలుపు నామ మాత్రమేనని ఈ వార్డు ప్రజలు బహిరంగంగా చెబుతున్నారు. కాగా బుధవారం 7వ వార్డులో స్వతంత్ర అభ్యర్థిగా ప్రచారం నిర్వహించిన ఇనుముల విజేత సత్యనారాయణ కు వార్డు లోని ప్రజలు బ్రహ్మరథం పట్టారు. కాంగ్రెస్ పార్టీ ఇనుముల విజేత సత్యనారాయణ ను గుర్తించ లేదని కానీ తాము గుండెల్లో పెట్టు కుంటామని వారు స్వతంత్ర అభ్యర్థి ఇనుముల విజేతకు భరోసా ఇచ్చి అండగా నిలిచారు.

# అల్గునూర్ ను అభివృద్ధి చేస్తాఎమ్మెల్యే కవ్వంపల్లి

కరీంనగర్ హెల్త్ /తిమ్మాపూర్, ప్రభాతవార్త :

కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలలో 8వ డివిజన్ కాంగ్రెస్ అభ్యర్థి గోపు మల్లారెడ్డిని గెలిపిస్తే అంచనాలకు మించి అల్గునూర్ ను అభివృద్ధి చేస్తానని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ హామీ ఇచ్చారు. బుధవారం కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ 8వ డివిజన్ పరిధిలోని అల్గునూరులో మున్నూరు కాపు సంఘ నాయకులతో కాంగ్రెస్ అభ్యర్థి గోపు మల్లారెడ్డికి మద్దతుగా ఆయన సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పార్టీ డివిజన్ అధ్యక్షుడు తమ్మనవేణి రమేశ్ యాదవ్, మాజీ కార్పొరేటర్ సల్ల రవీందర్, మున్నూరు కాపు సంఘం నాయకులు,తదితరులు పాల్గొన్నారు.



కరీంనగర్ వార్త

# కాంగ్రెస్ పార్టీని ఆశీర్వదించండి సుడా చైర్మన్ కోమటిరెడ్డి

కరీంనగర్ కార్పొరేషన్, ప్రభాతవార్త:

ప్రజలకిచ్చిన మాట నిలబెట్టుకున్న కాంగ్రెస్ పార్టీని ఆశీర్వదించి, అభివృద్ధికి సహకరించాల్సిందిగా సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి ఓటర్లను అభ్యర్థించారు. బుధవారం 63వ డివిజన్ కాంగ్రెస్ అభ్యర్థి కర్రె పావనికి మద్దతుగా ఇంటింటి ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా డివిజన్ లో అభివృద్ధి కుంటుపడ్డదని, కర్రె పావనిని గెలిపించి డివిజన్ ను అన్ని విధాలుగా అభివృద్ధి చేసుకోవాలని కోరారు. డివిజన్ అభివృద్ధికి తాను కృషి చేస్తానని నరేందర్ రెడ్డి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్,ఆకారపు భాస్కర్ రెడ్డి,అబ్దుల్ రహమాన్ తదితరులు పాల్గొన్నారు.



# క్యాన్సర్‌పై అవగాహనతోనే రక్షఆంకాలజిస్ట్ డా.వంశీ చేతన

కరీంనగర్ హెల్త్,ప్రభాతవార్త:

క్యాన్సర్ వ్యాధిపై అవగాహన, ముందస్తు గుర్తింపుతోనే మహమ్మారి నుండి రక్షణ సాధ్యం అవుతుందని ప్రముఖ ఆంకాలజిస్ట్ డా.వంశీ చేతన అన్నారు. బుధవారం ప్రపంచ క్యాన్సర్ దినోత్సవాన్ని పురస్కరించుకుని నగరంలోని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐఎంఏ) జిల్లా శాఖ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళల్లో పెరుగుతున్న క్యాన్సర్ మహమ్మారి ప్రాథమిక లక్షణాలు, స్క్రీనింగ్ పరీక్షల ప్రాముఖ్యతను వివరించారు. ఐఎంఏ జిల్లా అధ్యక్షురాలు డాక్టర్ ఆకుల శైలజ మాట్లాడుతూ పొగాకు ఉత్పత్తులకు దూరంగా ఉండాలని, జీవనశైలిలో మార్పులు, సమతుల్య ఆహారం, నిత్యం వ్యాయామం చేయడం ద్వారా క్యాన్సర్ ముప్పును తగ్గించవచ్చన్నారు. ఐఎంఏ జిల్లా కార్యదర్శి డాక్టర్ మహేశ్ బాబు మాట్లాడుతూ ప్రభుత్వ, స్వచ్ఛంద సంస్థలతో కలిసి ఐఎంఏ ఆధ్వర్యంలో ఇటువంటి కార్యక్రమాలు నిరంతరం నిర్వహించడం ద్వారా సమాజంలో ఆరోగ్య చైతన్యం పెరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రొ.డి.వరలక్ష్మి ్మ, కళాశాల ప్రిన్సిపాల్ డా.బి.రజని, ప్రొ.డా.నాజియా రహ్మాన్, హెల్త్ క్లబ్ ఇంచార్జ్ శ్రీనివాస్ రెడ్డి, ఐఎంఏ కోశాధికారి డా.నీలిమ, విద్యార్థినీలు పాల్గొన్నారు.



## హుజురాబాద్‌లో తగ్గిన రెబల్ సెగ

### -- కాంగ్రెస్ అభ్యర్థికి లింగయ్య మద్దతు

**జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:**
స్థానిక సంస్థల ఎన్నికల వేళ కాంగ్రెస్ పార్టీలో నెలకొన్న అసమ్మతి సద్దుమణిగింది. 8వ వార్డు నుండి కాంగ్రెస్ రెబల్ అభ్యర్థిగా నామినేషన్



దాఖలు చేసిన తూర్పటి లింగయ్య బుధవారం తన నామినేషన్‌ను ఉపసంహరించుకున్నారు. పార్టీ అధిష్టానం ఆదేశాల మేరకు హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణబ్ చొరవతో లింగయ్య ఈ నిర్ణయం తీసుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్‌లో ఆయన మాట్లాడుతూ.. పార్టీ క్రమశిక్షణకు కట్టుబడి ఉండాలని, కాంగ్రెస్ అధికారిక అభ్యర్థి విజయం కోసం శక్తివంచన లేకుండా కృషి చేస్తానని ప్రకటించారు. ప్రణబ్ సమక్షంలో పార్టీ బలోపేతానికి అందరం ఐక్యంగా పనిచేస్తామని ఆయన స్పష్టం చేశారు.

## ఎన్నికల నియమావళి పై అభ్యర్థులకు అవగాహన

**జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:**
హుజురాబాద్ మున్సిపాలిటీ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులకు ఎన్నికల నియమావళి పై హుజురాబాద్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ అవగాహన సదస్సులో హుజురాబాద్ మున్సిపాలిటీ ఎన్నికల బరిలో 30 వార్డులకు సంబంధించిన 143 మంది అభ్యర్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎన్నికల జనరల్ అబ్జర్వర్, అడిషనల్ కలెక్టర్ (లోకల్ బాడీ) జి. జితేందర్ రెడ్డి మాట్లాడుతూ




ఎన్నికలలో పోటీ చేసే అభ్యర్థులు ఎన్నికల ప్రవర్తన నియమావళిని తప్పనిసరిగా పాటించాలని అన్నారు. అభ్యర్థులు ఖర్చు చేసే వాటిని ఎస్ఎస్టి, వీఎస్టి బృందాలు పరిశీలిస్తాయన్నారు. పోటీ చేసే అభ్యర్థి తన వద్ద రూ. 10,000 ల కన్నా ఎక్కువగా ఉంచుకొని ప్రచారములో పాల్గొనకూడదని, ఒక అభ్యర్థి యొక్క మొత్తం ఎన్నికల ఖర్చు రూ. 1,00,000ల వరకు మాత్రమే బ్యాంకు అకౌంట్ ద్వారా మాత్రమే ఖర్చు చేయాలని అన్నారు. ఒక అభ్యర్థి యొక్క వాల్ పోస్టర్ పైన మరొక అభ్యర్థి యొక్క వాల్ పోస్టర్లు, ఫ్లెక్సీల పైన ఫ్లెక్సీలు అంటించరాదని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల పరిశీలకులు మహ్మద్ జలాలోద్దీన్ అక్బర్, ముంజల శ్రీనివాస్, అసిస్టెంట్ ఎలక్షన్ అబ్జర్వర్లు ఎం. మనోహర్, ఎక్స్పెండిచర్ అబ్జర్వర్, కరీంనగర్ జిల్లా డిస్టిక్ ఆడిట్ ఆఫీసర్, సయ్యద్ ముసాబ్ అహ్మద్, అసిస్టెంట్ డిస్టిక్ ఎలక్షన్ అథారిటీ మున్సిపల్ కమిషనర్, ముసబ్ అహ్మద్, ఎక్సైజ్ శాఖ, హుజురాబాద్ ఎస్ఐ తమ్మిశెట్టి వినోద్ కుమార్, టౌన్ ప్లానింగ్ సూపర్ వైజర్ నాయిని అశ్వినీ గాంధీ, మాస్టర్ ట్రైనర్ తాళ్ల తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## నేడు అయ్యప్ప ఆలయంలో తృతీయ వార్షికోత్సవ వేడుకలు

**కమలాపూర్, ప్రభాత వార్త:**
గురువారం కమలాపూర్ మండల కేంద్రంలోని అయ్యప్ప ఆలయంలో తృతీయ వార్షికోత్సవం, మహా దివ్య పడిపూజ మహోత్సవం జరగనుంది. ఈ సందర్భంగా ఉదయం గణపతి హోమం, ఘటాభిషేకాలు జరుగుతాయి. మధ్యాహ్నం మహా అన్నదానం, సాయంత్రం 6.30 గంటలకు మహా దివ్య పడిపూజ మహోత్సవం నిర్వహించబడుతుంది. ఆలయ చైర్మెన్ నేరెళ్ల అశోక్ గౌడ్, ప్రధాన అర్చకుడు ఇందూర్తి జానకి రామారావు శర్మ మాట్లాడుతూ భక్తులు అధిక సంఖ్యలో హాజరై స్వామి వారి తీర్థ ప్రసాదాలు స్వీకరించాలని కోరారు. శ్రీ ధర్మ శాస్తా సేవా సమితి, చైర్మెన్ నేరెళ్ల అశోక్ గౌడ్, భక్తులకు స్వాగతం పలికారు.

## క్యాన్సర్ పై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలి

### -- డాక్టర్ నాగరాజు

**కమలాపూర్, ప్రభాత వార్త:**
క్యాన్సర్ పట్ల ప్రజల్లో ఉన్న భయాందోళనలను తొలగించి, ముందస్తు అవగాహన కల్పించడమే ఈ ర్యాలీ ముఖ్య ఉద్దేశమని, ప్రతి ఒక్కరు క్యాన్సర్ పై అవగాహన కలిగి ఉండాలని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం




వైద్యాధికారి డాక్టర్ నాగరాజు తెలిపారు. క్యాన్సర్‌ను మొదటి దశలోనే గుర్తిస్తే 70 నుండి 90 శాతం వరకు నయం చేసే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. స్క్రీనింగ్ పరీక్షలు 30 ఏళ్ల పైబడిన మహిళలు క్రమం తప్పకుండా రొమ్ము, గర్భాశయ క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు చేయించుకోవాలన్నారు. ధూమపానం, మద్యం వంటి దురలవాట్లకు దూరంగా ఉండాలని, పౌష్టికాహారం, వ్యాయామం ద్వారా క్యాన్సర్ ముప్పును తగ్గించుకోవచ్చని వివరించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఈఓ రవీందర్, స్టాఫ్ నర్స్ సరిత, టిబి మోడల్ పర్సన్ ప్రభాకర్, ఏఎన్ఎం శశికళ, ఆశా కార్యకర్తలు, స్థానికులు ప్లకార్డులతో గ్రామంలోని ప్రధాన వీధుల గుండా ర్యాలీ నిర్వహించి క్యాన్సర్‌ను జయిద్దాం.... ఆరోగ్యంగా ఉందాం... అంటూ నినాదాలు చేశారు.

## పేటలో సిఎం కప్ బాట్మెంటన్ పోటీల ఎంపికలు

**అశ్వారావుపేట రూరల్, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త:**
సిఎం కప్ 2026 పోటీల్లో భాగంగా బుధవారం అశ్వారావుపేటలో బ్యాట్మెంటన్ విభాగంలో పోటీలు ఘనంగా జరిగాయి. బాట్మెంటన్ పోటీల ఎంపికలో అండర్ 15 సింగిల్స్ బాలురులో మొదటి స్థానంలో హోసన్న, రెండవ స్థానంలో బి లోకేష్ ఎంపికయ్యారు. డబుల్ అండర్ 15 విభాగంలో మొదటి స్థానంలో సాయి చరణ్, బి సంజయ్, రెండో స్థానంలో వి జస్వంత్, బి లోకేష్‌లు ఎంపికయ్యారు. అండర్ 19 విభాగంలో బాలురులో సింగిల్స్ లో కోసూర మోనిష్ మొదటి స్థానం, రెండవ స్థానంలో నవీన్ నాగరాజ్ సత్యనారాయణ, అండర్ 19 డబుల్స్ విభాగంలో కోసూరి మోనీష్ వర్మ హోసన్న మొదటి స్థానం గా డి చందు ఎస్ జస్వంత్ అండర్ 15 మిక్స్డ్ డబుల్స్ లో ఎం హోసన్న ఎండీ యా యాస్మిన్ ఎంపికయ్యారు.

## బహుజనుల రాజ్యాధికారమే మా లక్ష్యం

**జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:**
బడుగు, బలహీన వర్గాలకు చెందిన వారికి రాజ్యాధికారమే లక్ష్యంగా పెట్టుకుని ధర్మ సమాజ్ పార్టీ పని చేస్తుందని ఉమ్మడి జిల్లా ఇంచార్జి చిలువేరు శ్రీకాంత్ అన్నారు. బుధవారం హుజురాబాద్ ప్రెస్ క్లబ్ లో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్, బిజెపి, టిఆర్ఎస్ అగ్రవర్ణాలకు చెందిన పార్టీ లేనని, అగ్రవర్ణాల పార్టీల పాలనలో బహుజనలు రాజకీయంగా, ఆర్థికంగా వెనుక పడ్డారని అన్నారు. విశారదన్ మహారాజ్ గత 15 సంవత్సరాలుగా చేస్తున్న పోరాటాల ఫలితం గానే తెలంగాణలో బహుజనులు రాజ్యాధికారం వైపు అడుగులు వేస్తున్నారని అన్నారు. హుజురాబాద్ పట్టణంలోని 16వ వార్డులో తమ పార్టీ అభ్యర్థిగా మాటూరి మౌనికను బరిలో నిలిపామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మాటూరి మౌనిక, మహమ్మద్ మునవర్, రవి, చంద్రశేఖర్, సందీప్, పరశురాం గౌడ్ తదితరులు పాల్గొన్నారు.




# హుజూరాబాద్ వార్త

## అదృశ్యమైన విద్యార్థిని సురక్షితంగా కనుగొన్న పోలీసులు

**కమలాపూర్, ప్రభాత వార్త:**
కమలాపూర్ మండలం కాసింపల్లి గ్రామానికి చెందిన ఎస్.డి. అజ్మత్ (14) అనే విద్యార్థి అదృశ్యమైన ఘటనలో పోలీసులు సమయస్ఫూర్తిగా వ్యవహరించి బాలుడిని సురక్షితంగా కనుగొన్నారు. అజ్మత్ ఎం.జె.పి గురుకుల స్కూల్ కమలాపూర్‌లో చదువుతున్నాడు. అతడు కనిపించడం లేదని సమాచారం అందిన వెంటనే బుధవారం కమలాపూర్ ఇన్స్పెక్టర్ నవీన్



ఆదేశాల మేరకు ఎస్ఐ మధు, కానిస్టేబుళ్లు ప్రమోద్, సాంబమూర్తి ఆధునిక సాంకేతికతను ఉపయోగించి బాలుడిని గుర్తించారు. వారు చేసిన కృషి ఫలితంగా అజ్మత్‌ను సురక్షితంగా కనుగొని, కాసింపల్లి గ్రామంలోని అతని తల్లిదండ్రులకు అప్పగించారు. పోలీసుల సమయస్ఫూర్తి చర్యలతో అజ్మత్ సురక్షితంగా కుటుంబ సభ్యుల వద్దకు చేరుకున్నాడు. ఈ ఘటనతో కాసింపల్లి గ్రామ ప్రజలు పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు. పోలీసుల చర్యలు ప్రజలకు భరోసా కల్పించాయని, అదృశ్యమైన వారిని కనుగొనడంలో పోలీసులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటారని తెలిపారు.

## ముస్లిం కబ్రాస్తాన్‌లో విద్యుత్ సౌకర్యం ఏర్పాటు చేయాలి

**రామగిరి ప్రభాతవార్త**
రామగిరి మండలం పన్నూర్ గ్రామపంచాయతీ పరిధిలోని సమస్యలపై గ్రామ సర్పంచ్ చిందం మహేష్ బుధవారం ఆర్ జి త్రీ జీఎం సుంకరి మధుసూదన్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సింగరేణి ప్రభావిత గ్రామమైన పన్నూర్ మేజర్ గ్రామపంచాయతీ పరిధిలో, జేఎన్టీయూ కాలేజ్ వెనుక భాగంలో ఉన్న ముస్లిం (కబ్రాస్తాన్) స్మశాన



వాటికలో విద్యుత్ సదుపాయం లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ముఖ్యంగా రాత్రి వేళ అంత్యక్రియలు నిర్వహించేందుకు సరైన వెలుతురు లేక ఇబ్బందులు పడుతున్నారని వివరించారు అందువల్ల సింగరేణి కరెంట్ లైన్ నుంచి మూడు (3) విద్యుత్ కరెంటు పోల్ ఏర్పాటు చేసి, అవసరమైన విద్యుత్ దీపాలు ఏర్పాటు చేయాలని, ఈ సమస్య పరిష్కారంతో రాత్రి సమయాల్లో అంత్యక్రియలు నిర్వహించడానికి ప్రజలకు ఎంతో సౌకర్యంగా ఉంటుందని సర్పంచ్ వినతి పత్రంలో పేర్కొన్నారు.

## సెక్యూరిటీ కాంట్రాక్ట్ కార్మికులు యూనిఫామ్ అందించాలి

**రామగిరి ప్రభాతవా ర్త**
రామగుండం ఆర్ జి త్రీ ప్రైవేటు సెక్యూరిటీ కాంట్రాక్టు కార్మికులకు కాకి యూనిఫామ్ అందించాలని ఐఎఫ్టియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆకుల వెంకన్న ఆధ్వర్యంలో ఆర్.జి త్రీ జిఎం సుంకర మధుసూదన్ కు వినతిపత్రం అందజేశారు. అదేవిధంగా శ్రీజ సెక్యూరిటీ టెండర్లో పాత టెండర్ ప్రకారం ప్రతిరోజు 71 మంది కార్మికులను తీసుకునేది ఇప్పుడు కొత్త టెండర్ లో 59 మందితో టెండర్ పిలిచారనీ, దీనివల్ల కార్మికులు ఉపాధి రీత్యా నష్టం జరిగే పరిస్థితి ఉన్నదనీ కాబట్టి ఈ టెండర్ లో పాత పద్ధతిలో కార్మికుల సంఖ్య ఉండేవిధంగా చూడాలని జిఎం దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎం. రమేష్, కే. సంజీవ్, పి రాజమౌళి, కే. శ్రీనివాస్, విజయ్ కుమార్, జి. చంద్రశేఖర్, ఎం. వెంకటేష్, బి. సాయికుమార్, బి. రాజేష్, పి. శ్రీనివాస్, జి. సతీష్, జి. అశోక్, కె. హరీష్, ఎల్. వినోద్ వి. సుధాకర్ తదితరులు పాల్గొన్నారు

# భూ రికార్డులపై భరోసా కల్పించేలా సర్వేయర్లు పనిచేయాలి

**జిల్లా కలెక్టర్ కోయ హర్ష**

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:**

భూ రికార్డులపై రైతులకు మరియు భూ యాజమాన్యులకు పూర్తిస్థాయిలో భరోసా కల్పించేలా లైసెన్స్ సర్వేయర్లు నిబద్ధతతో పనిచేయాలని పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పిలుపునిచ్చారు. బుధవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో అదనపు కలెక్టర్ డి. వేణుతో కలిసి ఆయన శిక్షణ పూర్తి చేసుకున్న 61 మంది లైసెన్స్ సర్వేయర్లకు ధృవీకరణ పత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, పేద ప్రజల కష్టాలను తొలగించి రైతులకు అండగా నిలిచేందుకు ప్రభుత్వం అద్భుతమైన 'భూ భారతి' చట్టాన్ని ప్రవేశపెట్టిందని వివరించారు. ఈ చట్టానికి సంబంధించిన నియమ నిబంధనలను సైతం 90 రోజుల్లోనే రూపొందించడం జరిగిందన్నారు. ప్రతి వ్యక్తికి ఆధార్ కార్డు ఉన్నట్లుగానే, ప్రతి భూమికి 'భూ దార' గుర్తింపు కార్డును అందిస్తామని ప్రభుత్వం ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటోందని ఆయన పేర్కొన్నారు. దీనికోసం అవసరమైన సర్వేయర్ల కొరతను అధిగమించేందుకు వివిధ రాష్ట్రాల్లో అధ్యయనం చేసి ప్రైవేట్ సర్వేయర్లను అందుబాటులోకి తెచ్చామని చెప్పారు. మొదటి విడతలో 10,120 మంది దరఖాస్తు చేసుకోగా, శిక్షణ



అనంతరం జెఎన్టీయూ నిర్వహించిన పరీక్షలో ఉత్తీర్ణత సాధించిన 3,511 మందికి గతంలో ముఖ్యమంత్రి చేతుల మీదుగా లైసెన్సులు పంపిణీ చేసినట్లు కలెక్టర్ గుర్తుచేశారు. ఇప్పుడు రెండో విడతలో 6 వేల మందికి శిక్షణ ఇవ్వగా, వారిలో 2 వేల మంది ఉత్తీర్ణత సాధించారని, అందులో పెద్దపల్లి జిల్లాకు చెందిన 61 మందికి నేడు లైసెన్సులు అందజేశామని తెలిపారు. మండలాల వారీగా ఉన్న భూమి లభ్యత ఆధారంగా ఈ సర్వేయర్లకు అలాట్మెంట్ చేస్తామని, క్షేత్రస్థాయిలో ఆధునిక సాంకేతికతను వినియోగించేందుకు ప్రభుత్వం వారికి రోవర్స్ సామాగ్రిని కూడా అందజేస్తుందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో సర్వే ల్యాండ్ రికార్డ్స్ ఏడి సోమేశ్వర్, ఆర్.డి.ఓ. గంగయ్య, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో స్టార్ పెర్ఫార్మర్ అవార్డుల ప్రదానం

**డాక్టర్ సాయి భవాని, ల్యాబ్ టెక్నీషియన్ అజయ్‌లకు పురస్కారాలు**

**పెద్దపల్లి, ప్రభాతవార్త:**

పెద్దపల్లి జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్న సిబ్బంది పనితీరును మెరుగుపరచడానికి, వారిని ప్రోత్సహించడానికి ప్రతి నెలా స్టార్ పెర్ఫార్మర్ అవార్డులను అందజేస్తున్నారు. ఇందులో భాగంగా ఫిబ్రవరి నెలకు గాను తమ విభాగాల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన డాక్టర్ సాయి భవాని, ల్యాబ్ టెక్నీషియన్ పి. అజయ్‌లను ఈ నెలకు గాను స్టార్ పెర్ఫార్మర్ అవార్డులకు ఎంపిక చేశారు. బుధవారం జిల్లా ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వీరికి అవార్డులను అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా ఆసుపత్రి అధికారులు మాట్లాడుతూ, విధి నిర్వహణలో అంకిత భావంతో పనిచేసే సిబ్బందిని గుర్తించి గౌరవించడం వల్ల ఇతరుల్లో కూడా




స్ఫూర్తి కలుగు తుందని పేర్కొ న్నారు. ఈ కార్యక్ర మంలో జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె. శ్రీధర్, ఆర్ ఎంఒ డాక్టర్ విజయ్ కుమార్, నర్సింగ్ సూపరింటెండెంట్ జమున తో పాటు ఆసుపత్రి సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# గ్రామ కార్యదర్శి సస్పెండ్

**కాల్వశ్రీరాంపూర్. ప్రభాతవార్త**

కాల్వ శ్రీరాంపూర్ గ్రామ ఇంచార్జ్ కార్యదర్శి ప్రసాద్ ను జిల్లా కలెక్టర్ సస్పెండ్ చేసినట్లు ఎంపీడీవో రామ్మోహన చారి తెలిపారు. లక్ష్మీపురంలో ప్రసాద్ గ్రామ కార్యదర్శిగా నిర్వహిస్తూ కాల్వ శ్రీరాంపూర్ లో గ్రామపంచాయతీ ఇన్చార్జి కార్యదర్శిగా నిర్వహిస్తున్నారు. కాల్వ శ్రీరాంపూర్ గ్రామంలో వసూలు చేసిన ఇంటి పన్నులు రూపాయలు 2,82,0247, రెండు లక్షల 82 వేల రెండు వందల నలభై ఏడు రూపాయలను గ్రామపంచాయతీ నిధి కింద జమ చేయనందుకుగాను జిల్లా కలెక్టర్ సస్పెండ్ చేసినట్లు ఎంపీడీవో పేర్కొన్నారు. ఇట్టే డబ్బులను గ్రామపంచాయతీ అభివృద్ధికి వినియోగించినట్లు కార్యదర్శి ప్రసాద్ తెలిపారు.

# ఆపదలో ఓ ప్రాణానికి ఆధారం

**ఎన్ఎస్ఎస్ వాలంటీర్ శ్రీకాంత్ రక్తదానం**

**గోదావరిఖని ,ప్రభాతవార్త:**




స్థానిక యూనివర్సిటీ పీజీ కళాశాలకు చెందిన ఎన్ఎస్ఎస్ వాలంటీర్ బాలసాని శ్రీకాంత్ మానవత్వానికి మరోసారి నిదర్శనంగా నిలిచారు. కరీంనగర్‌లోని సంజీవని హాస్పిటల్‌లో శస్త్రచికిత్సకు సిద్ధమవుతున్న ఓ గృహిణికి అవసరమైన ఓ పాజిటివ్ రక్తాన్ని ఆయన డొనేట్ చేశారు. ఇప్పటికే దాదాపు 20 సార్లు రక్తదానం చేసిన అనుభవం తనకు ఉందని శ్రీకాంత్ తెలిపారు. ఆపదలో ఉన్నవారికి రక్తదానం చేయడం ద్వారా వారి ప్రాణాలను కాపాడడమే కాకుండా, రక్తదానంపై ఉన్న అపోహలను తొలగించడమే తన లక్ష్యమని పేర్కొన్నారు. యువత స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్తదానం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ మనోహర్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ వై. ప్రసాద్‌తో పాటు అధ్యాపకులు శ్రీకాంత్‌ను అభినందించారు. విద్యతో పాటు సేవాభావం అవసరమని, శ్రీకాంత్ లాంటి విద్యార్థులు సమాజానికి ఆదర్శమని వారు ప్రశంసించారు.రక్తదానం వంటి సేవా కార్యక్రమాల్లో యువత భాగస్వామ్యం పెరగాల్సిన అవసరం ఉందని, ఎన్ఎస్ఎస్ ద్వారా ఇలాంటి కార్యక్రమాలు మరింత విస్తరించాలనే అభిప్రాయం వ్యక్తమైంది.

# ప్రతిభను చాటుకున్న క్రిసెంట్ విద్యార్థులు

**కాల్వ శ్రీరాంపూర్ ప్రభాతవార్త:**



రాష్ట్రప్రభుత్వంప్రతిష్టత్మకంగా ప్రారంభించిన సీఎం కప్ మండల స్థాయి క్రీడలలో భాగంగా శ్రీరాంపురం మండల స్థాయిలో దాదాపు 150 మంది క్రీడాకారులు పాల్గొని వివిధ విభాగాలలో పోటీపడి బహుమతులు గెల్చుకున్నారు. ఈ క్రీడలలో శ్రీరాంపూర్ మండలంలోని ఇప్పల పల్లె గ్రామ పరిధిలో గల క్రిసెంట్ పాఠశాల విద్యార్థులు తమ ప్రతిభను చాటుకున్నా రు. ఇందులో భాగంగ షాట్ ఫుట్ విభాగంలో ప్రథమ బహుమతి బి శ్రీ దరహాస్ ద్వితీయ బహుమతి ఎస్ రామ్ తేజ్ జావలిన్ త్రో విభాగంలో ప్రథమ బహుమతి ఎస్ సూర్య తేజ్ ద్వితీయ బహుమతి బి సాయిచంద్ లాంగ్ జంప్ విభాగంలో ద్వితీయ బహుమతి ఇర్ఫాన్ తృతీయ బహుమతి ఎం విష్ణువర్ధన్ రన్నింగ్ విభాగంలో 600 మీటర్లకు గాను జరిగిన పోటీలు ప్రథమ బహుమతి టి మహి కబడ్డీ విభాగంలో ఎంపిక ప్రాతిపదికన ఎస్ రామ్ తేజ్ ఎం కార్తీక్ జి దర హాస్ నితీష్ ఎంపిక కాగా కోకో విభాగంలో ఎం కార్తీక్ జి సాత్విక్ వాలీబాల్ విభాగంలో ఎస్ రామ్ తేజ్ బి సాయి చంద్ ఎంపికయ్యారు. వీరిని పలువురు అభినం దించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో క్రి సెంట్ పాఠశాలల చైర్మన్ ఎస్ డబ్ల్యూ అయాజ్ సీఈవో సయ్యద్ తహబిలాల్, ఎండి జమీరుద్దీన్ హాజరయ్యారు. దీనిని పురస్కరించకు వారు మాట్లాడుతూ విద్యార్థులు మానసిక దృఢత్వంతో పాటు శారీరక దృఢత్వం కలిగి ఉండాలని ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండాలంటే క్రీడలను ఆడడం అలవాటు చేసుకోవాలని అన్నారు. అంతేకాకుండా మీరు భవిష్యత్తులో మరెన్నో విజయాలు సాధించి జీవితంలో ఉన్నతమైన శిఖరాలు అధిరోహించాలని వారు విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయుడు ప్రిన్సిపల్ వైస్ ప్రిన్సిపల్ ఉపాధ్యాయ బృందం పాల్గొని విద్యార్థులను విద్యార్థులకు తమ అభినందనలు తెలియజేశారు. వీరితోపాటు తోటి విద్యార్థులు తల్లిదండ్రులు మండల ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు.

## పెద్దపల్లి వార్త



# గ్రామపంచాయతీ భవన నిర్మాణం పూర్తి చేయాలి

**అడువాల తిరుపతి మాజీ ఉప సర్పంచ్**

**జూలపల్లి,ప్రభాతవార్త:**



బాలరాజుపల్లి గ్రామంలోని గత రెండు సంవత్సరాల క్రితం ప్రారంభించిన నూతన గ్రామ పంచాయతీ భవనం ఇప్పటివరకు పూర్తి కాలేదు కేవలం స్లాబు వేసి వదిలేశారు గ్రామ పరిపాలన సౌలభ్యం కోసం ప్రభుత్వం తీసుకున్న ఈ మంచి కార్యక్రమాన్ని వెంటనే పున ప్రారంభం చేసి నిర్మించాలని అధికారులు చొరవ తీసుకొని పనులు ప్రారంభమయ్యేలా చూడాలని ఇన్ని రోజులు ఎందుకు జాప్యం జరుగుతుందో అధికారులు ఎందుకు చోద్యం చూస్తున్నారు.మాకు అయితే అర్థం కావట్లేదు స్లాబ్ లెవెల్ వరకు బిల్లు కూడా వచ్చినట్టు అధికారులే చెబుతున్నారు మరి ఈ పని ఇకనైనా ప్రారంభించాలని అధికారులను కోరుతున్నాము.

# ఓదెలలో ప్రారంభమైన సీఎం కప్ పోటీలు

**ఓదెల ప్రభాతవార్త:**



ఘనంగా ప్రారంభమైన రాష్ట్ర ముఖ్యమంత్రి (సిఎం)కప్ పోటీలను రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన చీఫ్ మినిస్టర్ కప్ పోటీలు రెండో ఎడిషన్ ఓదెల మండలంలోని కనగర్తి ఉన్నత పాఠశాలలో మండల స్థాయి క్రీడా పోటీలకు ముఖ్య అతిథులుగా తహసిల్దార్ ధీరజ్ కుమార్ ఎంపీడీవో అనిల్ రెడ్డి ఎంఈఓ వై రమేష్ సార్,ఎస్సై దీకొండ రమేష్ తోపాటు క్లస్టర్ హెచ్ఎం పద్మ స్థానిక సర్పంచ్ చొప్పరి సంధ్య రమేష్ ఉపసర్పంచ్ పాల్గొని పోటీలను ప్రారంభించారు పోటీలకు అధ్యక్షత వహిస్తున్న ఎంపీడీవో అనిల్ రెడ్డి కబడ్డీ పోటీలను టాస్ వేసి ప్రారంభించారు ఓదెల తహసిల్దార్ ధీరజ్ కుమార్ మాట్లాడుతూ ఆటల యొక్క ప్రాధాన్యతను తెలిపారు. ఎస్సై రమేష్ మాట్లాడుతూ ఈ యొక్క పల్లెలనుంచి పాల్గొన్న క్రీడాకారులకు ఈ యొక్క సీఎం కప్ పోటీలు ఎంతో ఉపయోగపడతానని పల్లెలో ఉండే నాణ్యమైన క్రీడాకారులను వెలుగు తీసుకు రావచ్చని క్రీడల వలన విద్యార్థులు ఐక్యమత్యతతో ఎంతో ఆనందంగా మానసిక ఉల్లాసానికి ఎంతో దోహదపడుతుందని అన్నారు ఎంఈఓ వై రమేష్ మాట్లాడుతూ ఆటలు ఆడడం వల్ల మానసిక ఉల్లాసాన్ని ఇస్తాయి అని ఈ కార్యక్రమంలో పిటిపిడిలు హరికృష్ణ సదానందం రాజేందర్ రెడ్డి సరూప కుమారస్వామి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# ల్యాండ్ సర్వేర్ గా మహేష్, సునీల్

**నియామకం పత్రం అందజేసిన కలెక్టర్**

**ఓదెల ప్రభాతవార్త:**ఓదెల మండలం ఓదెల గ్రామానికి చెందిన మహాదేవుని మహేష్, తాళ్లపల్లి సునీల్ ల్యాండ్ సర్వేర్లుగా రెండో విడతలో నియామకమైనారు వీరికి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష చేతుల మీదుగా లైసెన్స్ ల్యాండ్ సర్వేర్ ధ్రువీకరణ పత్రం అందజేశారు భూభారతి చట్టం అమలు కోసం లైసెన్స్ ల్యాండ్ సర్వేర్ల నియామక పక్రియను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టింది ఈ మేరకు జిల్లాలో రెండవ విడతలో శిక్షణ పొంది అర్హులైన వారికి బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష తో పాటు అదనపు కలెక్టర్ వేణు అలాగే ల్యాండ్ రికార్డ్స్ ఏడి ధ్రువీకరణ పత్రం మహేష్ కు అలాగే సునీల్ కు అందజేశారు



# ముఖ్యమంత్రి పర్యటనకు సర్వం సిద్ధం

### పటిష్ట బందోబస్తును కలెక్టర్ పమేలా సత్పతి తో కలిసి సమీక్షించిన సీపీ గౌష్ ఆలం

చొప్పదండి ప్రభాతవార్త,.



రాష్ట్రముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి పర్యటనకు పోలీస్ శాఖ పటిష్టమైన ఏర్పాట్లతో సర్వం సిద్ధం చేశారు గురువారం, చొప్పదండి నియోజకవర్గంలోని గుమ్లాపూర్ శివారులో భారీ బహిరంగ సభకు ఏర్పాట్లు చేయగా భద్రత ఏర్పాట్లను పూర్తి చేశారు. ఈ పర్యటన నేపథ్యంలో బుధవారం నాడు జిల్లా కలెక్టర్ పమేలా సత్పతితో కలిసి పోలీస్ కమిషనర్ క్షేత్రస్థాయిలో ఏర్పాట్లను పర్యవేక్షి ంచారు. గుమ్లాపూర్ వద్ద ఏర్పాటు చేసిన సభా ప్రాంగణం, హెలిపాడ్ పార్కింగ్ స్థలాలను అధికారులు క్షుణ్ణంగా పరిశీలించారు. ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని సీపీ అధికారులను ఆదేశించారు. బందోబస్తు విధుల్లో పాల్గొనే పోలీసు అధికారులకు, సిబ్బందికి, సీపీ మ్యాప్ ద్వారా రూట్ మ్యాప్ విధులను వివరించారు. ఎక్కడా చిన్నపాటి లోటుపాట్లు లేకుండా భారీ పోలీస్ మోహరింపును ఏర్పాటు చేసినట్లు సీపీ స్పష్టం చేశారు. సభా ప్రాంగణం చుట్టుపక్కల ప్రాంతాలను డ్రోన్ కెమెరాల ద్వారా నిరంతరం పర్యవేక్షి స్తున్నారు. భౌగోళిక పరిస్థితులకు అనుగుణంగా భద్రతా చర్యలు చేపట్టారు.

**ట్రాఫిక్ పార్కింగ్:** సభకు వచ్చే భారీ జనం వాహనాల దృష్ట్యా ప్రత్యేక పార్కింగ్ స్థలాలను కేటాయించారు. ట్రాఫిక్ జామ్ కాకుండా ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేయాలని ట్రాఫిక్ విభాగాన్ని ఆదేశించారు. సభా ప్రాంగణంలో బారికేడ్ల నిర్మాణం, ప్రజల రాకపోకల మార్గాలను పరిశీలించి, భద్రతా ప్రమాణాల మేరకు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో పోలీస్ అధికారులతో పాటు రెవెన్యూ, ఫైర్, ఆర్ అండ్ బి, ఫారెస్ట్, వైద్య, ఎక్సైజ్, ఐ అండ్ పిఆర్ విభాగాల అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

చొప్పదండి వార్త

## టెక్స్ టైల్ పార్కు ఏర్పాటు చేయాలని మంత్రికి వినతి

చొప్పదండి ప్రభాతవార్త,



మండల పరిధిలోని రుక్మాపూర్ గ్రామంలో ఉన్న ప్రభుత్వ భూములలో టెక్స్ టైల్ పార్కును ఏర్పాటు చేయాలని చేనేత జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు వినతి పత్రం అందజేశారు మాజీ ఎంపీపీ జిల్లా పద్మశాలి సంఘం ప్రధాన కార్యదర్శి వల్లాల కృష్ణ హరి ఆధ్వర్యంలో పలువురు సీఎం సభ పరిశీలన కోసం వచ్చిన మంత్రిని కలిసి వినతిపత్రం అందజేశారు చొప్పదండి గర్షకుర్తి చామనపల్లి తదితర గ్రామాలలో పద్మశాలి సామాజిక వర్గం పవర్ లూమ్ లను నిర్వహిస్తున్నారని రుక్మాపూర్ భూముల్లో టెక్స్టైల్ పార్క్ ఏర్పాటు చేస్తే కార్మికులకు ఉపాధి కలుగుతుందని అన్నారు ఇందిరమ్మ చీరలను వేసేందుకు ఆర్డర్ ఇవ్వాలని కోరారు. పలువురు పద్మశాలి సంఘం నాయకులు పాల్గొన్నారు

## అభివృద్ధి చేసింది మేమే.. గెలిచేది మేమే

చొప్పదండి, ప్రభాతవార్త,




మేజర్ గ్రామపంచాయతీ గా ఉన్న చొప్పదండిని మున్సిపల్ గా అప్గ్రేడ్ చేసి అభివృద్ధి చేసింది బీఆర్ఎస్ పార్టీ అని ఇప్పుడు జరగనున్న మున్సిపల్ ఎన్నికలలో చొప్పదండి మున్సిపల్ పై ఎగిరేది బీఆర్ఎస్ పార్టీ జెండా అని మాజీ ఎమ్మెల్యే శంకర్ రవిశంకర్, బీఆర్ఎస్ విద్యార్థి విభాగం రాష్ట్ర అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్ యాదవ్ ధీమా వ్యక్తం చేశారు. చొప్పదండి పట్టణంలోని రెండో వార్డ్ లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మాడూరి సరోజన కు మద్దతుగా నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో వారు పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ ఏనుగు రవీందర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు వెల్మ శ్రీనివాస్ రెడ్డి,పట్టణాధ్యక్షుడు బత్తిని సంపత్ గౌడ్, మాజీ జెడ్పిటిసి ఇప్పనపల్లి సాంబయ్య, మాజీ మార్కెట్ చైర్మన్ ఆరెల్లి చంద్రశేఖర్ గౌడ్, గడ్డం చుక్కారెడ్డి, మాడూరి శ్రీనివాస్, నాలుమాచు రామకృష్ణ, మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ కొత్త గంగారెడ్డి, మాజీ కో ఆప్షన్ సభ్యులు ఎండి అజ్జు, ఎండి జహీర్, నాయకులు పోరండ్ల నితీష్, పెద్దెల్లి అనిల్, నరేష్ రావణ్,బీసవేణి రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## హామీల అమలులో రాష్ట్ర ప్రభుత్వం విఫలం

### బిజెపి మండల అధ్యక్షులు మొగిలి మహేష్

చొప్పదండి ప్రభాతవార్త,



కొత్తగా ఏర్పడిన మున్సిపాలిటీలలో ఇచ్చిన హామీల ను నెరవేర్చడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమయిందని బిజెపి మండల శాఖ అధ్యక్షులు మొగిలి మహేష్ అన్నారు ఈ మేరకు ఆయన మాట్లాడుతూ మున్సిపాలిటీలో బిజెపి గెలుస్తుందని భయంతో సీఎం రేవంత్ రెడ్డి సభ పెట్టడం కాంగ్రెస్ పార్టీ దివాలా కోరు తనానికి నిదర్శనం అన్నారుఎన్నికల్లో ఇచ్చిన హామీలు కౌలు రైతులకు రైతు భరోసా , రైతుబంధు, వృద్ధాప్య పెన్షన్ , నిరుద్యోగ భృతిమహిళలకు మహాలక్షి ్మ పథకం కింద 2500 రూపాయలు, కళ్యాణ లక్షి ్మ పథకం కింద తులం బంగారం,మహిళలకు లాప్టాప్ లు స్కూటీలుఇచ్చిన తర్వాతనే ఎన్నికల్లో ఓటు అడగాలని అన్నారు

## నేడు మల్యాల లో ఉచిత నేత్ర వైద్య శిబిరం

మల్యాల/ ప్రభాతవార్త

మల్యాల మండల కేంద్రంలో గల మార్కండేయ దేవాలయం ఆవరణలో ఈనెల 4 గురువారం ఉచిత నేత్ర వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు పద్మశాలి యువజన సంఘం నాయకులు తెలిపారు, రేకుర్తి కంటి ఆసుపత్రి, లయన్స్ క్లబ్ ఆఫ్ జగిత్యాల వారిచే నిర్వహించే ఈ వైద్య శిబిరానికి నేత్ర వైద్యులు హాజరవుతారని, కంటి సమస్యలు ఉన్నవారు, ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల లోపు జరిగే శిబిరానికి తమ ఆధార్ కార్డు, రేషన్ కార్డు జిరాక్స్ లు వెంట తీసుకొని వచ్చి పరీక్షలు నిర్వహించుకోవాలని కోరారు,

## నియోజక వర్గ సీఎం కప్ పోటీలకు చలిగల్ విద్యార్థులు ఎంపిక

జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:



జగిత్యాల పట్టణంలో ఫిబ్రవరి 5నుండి 9వరకు స్థానిక వివేకానంద మినీ స్టేడియం లో జరుగు జగిత్యాల నియోజక వర్గ సీఎం కప్ పోటీలలో పాల్గొను జగిత్యాల రూరల్ మండల జట్టుకు చలిగల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కు చెందిన బాలురు గౌతమ్,కౌశిక్,హర్ష,నివాస్, లక్షీ త్,శ్రేయాన్,శశి కుమార్,హుమర్ అలీ బాలికల లో గమ్య,గీతిక,సంజన,మధుమిత, అక్షయ,అను ప్రియ,లోహిత,శిరిన్ మిత్ర, సాత్వియ,సంజన,వర్షిణి,రిషిక,రక్షి త,కావేరీ లు అంతర్ గాం లో జరిగిన మండల పోటీలలో ప్రతిభ కనబరిచి ఎంపిక అయినారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు లతా దేవీ,పిడి వెంకట లక్షి ్మ తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు లతా దేవీ ఏ ఏ పి సి చైర్మన్ నీరటి సుకన్య,సర్పంచ్ జున్ను రాజేందర్ ఉపాధ్యాయులు విద్యార్థులను అభినందించారు.

## జగిత్యాల పట్టణ భారత రాష్ట్ర సమితి(బి ఆర్. యస్) అధ్యక్షునిగా ఆయిల్నేని వెంకటేశ్వర్ రావు.. నియామకం

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కె టి ఆర్ గ జగిత్యాల జిల్లా బి ఆర్ యస్ అధ్యక్షులు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు ఎమ్మెల్సీ యల్ రమణ, మాజీ జడ్పీ ఛైర్పర్సన్ దావ వసంత సురేష్ ఆధ్వర్యంలో జగిత్యాల పట్టణ బి ఆర్ యస్ అధ్యక్షునిగా ఆయిల్నేని వెంకటేశ్వర్ రావు ను నియమించినట్లు జగిత్యాల జిల్లా బి ఆర్ యస్ అధ్యక్షులు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు తెలిపారు.. తక్షణమే ఈ నియామకం అమలులోకి వచ్చుననీ జిల్లా అధ్యక్షులు విద్యాసాగర్ రావు పేర్కొన్నారు. ఆ సందర్భంగా పట్టణ అధ్యక్షులు వెంకటేశ్వరరావు మాట్లాడుతూ పార్టీ బలవపేతానికి కృషి చేయడంతో పాటు కార్యకర్తలకు అందుబాటులో ఉండి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని పేర్కొన్నారు.

## ఎన్నికల ఖర్చులపై అభ్యర్థులకు అవగాహన

చొప్పదండి ప్రభాతవార్త,




పురపాలక సంఘం ఎన్నికల బరిలో నిలిచిన అభ్యర్థులకు ఖర్చులపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ మేరకు మున్సిపల్ కమిషనర్ తోడేటి మనోహర్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో హైదరాబాద్అదనపు కలెక్టర్ ఎన్నికల జనరల్ అబ్జర్వర్ జి దేవేందర్ రెడ్డి జిల్లా ఆడిట్ అధికారి ఎం మనోహర్లు పోటీచేసే అభ్యర్థులకు ఖర్చుల విషయంలో పాటించవలసిన నియమాలను పద్ధతులను వివరించారు. పలువురు పురపాలక సంఘం పోటీలో ఉన్న అభ్యర్థులు పాల్గొన్నారు

## రేణుక ఎల్లమ్మ ను దర్శించుకున్న మేడిపల్లి సత్యం

మల్యాల/ప్రభాతవార్త

మల్యాల మండల కేంద్రంలోని శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయంలో జరుగుతున్న పట్నాలు, కళ్యాణ మహోత్సవ కార్యక్రమానికి బుధవారం కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం హాజరయ్యారు, ఈ సందర్భంగా ఆలయంలో శ్రీ రేణుక ఎల్లమ్మ అమ్మవారిని ఆయన దర్శించుకున్నారు, ఆయన వెంట మండల కాంగ్రెస్ నాయకులతో పాటు స్థానిక గీత కార్మిక సంఘం నాయకులు పాల్గొన్నారు,



# కాంగ్రెస్ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించండి

## - ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

వేములవాడ, ప్రభాతవార్త:





వేములవాడ మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను చేతి గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కోరారు. బుధవారం వేములవాడలోని 1, 7, 8, 9, 23, 28 వార్డుల్లో గడప గడపకూ తిరుగుతూ ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా 7, 8, 23 వార్డుల్లో పార్టీ కార్యాలయాలను ప్రారంభించిన ఆయన మాట్లాడుతూ సిఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో జరుగుతున్న అభివృద్ధికి ప్రజలు మద్దతు తెలపాలన్నారు. వేములవాడకు ముక్కు లాంటి తిప్పాపూర్ జంక్షన్‌ను ఒక కోటి రూపాయలతో సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దుతున్నామని తెలిపారు. గత పాలకులు పట్టణ అభివృద్ధిని విస్మరించారని, తాము అధికారంలోకి వచ్చాక రాజన్న ఆలయ విస్తరణతోపాటు 50 ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న రోడ్డు వెడల్పు పనులను శరవేగంగా పూర్తి చేస్తున్నామని చెప్పారు. ఇందిరమ్మ ఇళ్లు, ఉచిత విద్యుత్, సన్న బియ్యం, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వంటి సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి చేరుతున్నాయని గుర్తు చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉందని, స్థానిక ఎమ్మెల్యేగా తన చేయి బలోపేతం చేసేందుకు మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస అభ్యర్థులను గెలిపించాలని ఆయన పట్టణ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# వేములవాడ వార్త

## చందుర్తిలో గాడి తప్పిన గ్రామపంచాయతీ పాలన

### సర్పంచ్ వర్సెస్ వార్డు సభ్యులు

చందుర్తి ప్రభాతవార్త:



చందుర్తి మండల కేంద్రంలో గ్రామపంచాయతీ పాలన గాడి తప్పింది, సర్పంచ్ వర్సెస్ వార్డు సభ్యులు ఎవరికి వారే పాలన పై పట్టు సాధిస్తున్నారు, చందుర్తి సర్పంచ్ స్థానం కాంగ్రెస్ అభ్యర్థి పులి సత్యం కైవసం చేసుకోగా 12 వార్డు స్థానాల్లో బిజెపి, బీఆర్ఎస్, స్వతంత్ర అభ్యర్థులు విజయం సాధించారు, సర్పంచ్ ఓవర్గం పార్టీ నుంచి ప్రాతినిధ్యం వహిస్తుండగా వార్డు సభ్యులు ఇతర పార్టీల నుండి ఉండడంతో ఎవరికి వారే యమునా తీరు అన్నట్లు పరిపాలన కొనసాగిస్తున్నారు, వేములవాడ నియోజకవర్గానికి మంజూరైన ఇంటిగ్రేటెడ్ పాఠశాల కోసం అధికారులు మండల కేంద్రంలో భూమిని సర్వే చేయగా పాఠశాలకు సరిపోయేంత స్థలం లేకపోవడంతో ఇతరుల కబ్జాలో ఉన్న స్థలాన్ని వెనక్కి తీసుకొని బోడగుట్ట ప్రాంతంలో పాఠశాలలను నిర్మించాలని వార్డు సభ్యులు నిరసన కార్యక్రమాలను చేపడుతున్నారు, సర్పంచ్ కి తెలియకుండా వార్డు సభ్యులు ఏకమై పాఠశాల కోసం పోరుబాట పట్టడంతో గ్రామపంచాయతీలో ఏం జరుగుతుందో.... అనే చర్చ మండల కేంద్రంలో జరుగుతుంది. వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ దృష్టికి ఇంటిగ్రేటెడ్ పాఠశాల విషయాన్ని పాలకవర్గ సభ్యులు తీసుకువెళ్లారు, చందుర్తి సర్పంచ్ పులి సత్యం ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కు నమ్మిన వ్యక్తి అయినప్పటికీ సర్పంచిని కాదనకుండా వార్డు సభ్యులు గ్రామంలో కొంతమందిని కలుపుకొని వివిధ రకాల కార్యక్రమాలను చేపట్టడంతో గ్రామపంచాయతీ పాలకవర్గంలో విభేదాలు బట్టబయలైతున్నాయి, ఇప్పటికైనా గ్రామపంచాయతీలో పాలకవర్గ సభ్యులు సమన్వయంతో పనిచేసే విధంగా చూడవలసిన బాధ్యత ఎంతైనా ఉంది.

## పౌష్టికాహారంతోనే చిన్నారుల ఎదుగుదల : సర్పంచ్ నాగభూషణం

కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త:



అంగన్వాడి కేంద్రాల్లో అందించే పౌష్టికాహారంతోనే చిన్నారుల ఎదుగుదల ఉంటుందని అప్పాల నాగభూషణం అన్నారు. బుధవారం మండలంలోని నాగారం గ్రామంలో అంగన్వాడీ కేంద్రంలో చిన్నారులకు బాలామృతం, కోడిగుడ్లు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్నారుల ఎదుగుదలకు ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని, ప్రభుత్వం అందించే పౌష్టికాహారం పిల్లలకు క్రమం తప్పకుండా అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్లు రమేష్, ప్రశాంత్, లక్ష్మణ్, రామచంద్రం, అంగన్వాడీ టీచర్ అంజలి, ప్రైమరీ స్కూల్ హెడ్మాస్టర్ పాల్గొన్నారు.

## మసీదులో సీసీ కెమెరాలు ఏర్పాటు

**కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త:** మండలంలోని బావుసాయిపేట గ్రామంలోని మసీదులో సీసీ కెమెరా ఏర్పాటు చేసినట్లు ఉపసర్పంచ్ తిక్కల నవీన్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలోని మూడో వార్డులో మసీదులో సీసీ కెమెరా ఏర్పాటు సాయం అందించమన్నారు. ప్రజల భద్రతే ధ్యేయంగా పనిచేయడం జరుగుతుందని నవీన్ అన్నారు. ఆయన వెంట మత పెద్దలు ఉన్నారు.



## భక్తులకు ఇబ్బంది కలగకుండా చూడాలి

### - అన్ని విభాగాలు సమన్వయంతో పని చేయాలి

### - ఎఎస్పీ రుత్విక్ సాయి

వేములవాడ, ప్రభాతవార్త:

మహాశివరాత్రి జాతర నేపథ్యంలో వేములవాడలోని భీమేశ్వర ఆలయంలో జరుగుతున్న ఏర్పాట్లను ఎఎస్ పి రుత్విక్ సాయి ఆలయ ఈవో ఎల్.రమాదేవితో బుధవారం సమీక్షించారు. ముందుగా క్యూలైన్లు, పార్కింగ్ ప్లేస్‌లు, భక్తులు కల్పిస్తున్న సౌకర్యాలు తదితర అంశాలను ఆయన వివిధ ప్రదేశాల్లో పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భక్తులకు ఇబ్బంది కలగకుండా చూడాలన్నారు. అన్ని విభాగాలు సమన్వయంతో పని చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈఈ రాజేష్, వేములవాడ సిఐ వీరప్రసాద్, ఆలయానికి సంబంధించిన అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



## నిరుపేద కుటుంబానికి నిత్యవసర సరుకులు పంపిణీ

రుద్రంగి ప్రభాత వార్త:



రుద్రంగి మండల కేంద్రంలో ఇటీవల అనారోగ్యంతో మరణించిన గసికంటి దేవవ్వ కుటుంబానికి స్థానిక కాంగ్రెస్ నాయకులు నిత్యావసర వస్తువులు పంపిణీ చేశారు. నిరుపేద కుటుంబం అయిన దేవవ్వ గత ఐదు రోజుల క్రితం అనారోగ్యంతో మరణించింది. ఆమె కుమారుడు వికలాంగుడు కావడంతో విషయం తెలుసుకున్న సర్పంచ్ గండి నారాయణ, మార్కెట్ కమిటీ చైర్మన్ చెలుకల తిరుపతి, నాయకులు తర్రె మనోహర్, ఎర్రం రాజలింగం లు తమ వంతుగా నిత్యవసర సరుకులు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో గసికంటి గంగనర్సయ్య, చిట్టిపాక మల్లయ్య, గసికంటి నర్సయ్య, గసికంటి గంగారెడ్డి, చిట్టిపాక నర్సయ్య, తదితరులు పాల్గొన్నారు.

## పద్మశాలీలు రాజకీయంగా ఎదగాలి

### -మాజీ ఎంపీపీ చిలుక పెంటయ్య

చందుర్తి ప్రభాతవార్త:



పద్మశాలిలు రాజకీయంగా ఎదగాలని చందుర్తి మాజీ ఎంపీపీ చిలుక పెంటయ్య అన్నారు. బుధవారం స్థానిక మండల కేంద్రంలో ఇటీవల నూతనంగా ఎన్నికైన పద్మశాలి సర్పంచులు, ఉపసర్పంచులు వార్డు సభ్యులకు మండల పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పెంటయ్య మాట్లాడుతూ పద్మశాలీలు ఆర్థికంగా రాజకీయంగా ఎదగాలని పేర్కొన్నారు. గ్రామాల అభివృద్ధికై తమపై నమ్మకంతో గెలిపించిన ప్రజలకు నిత్యం అందుబాటులో సేవ చేయాలన్నారు. పద్మశాలీలు అన్ని రంగాల్లో రాణించినప్పుడే తమకంటూ ఒక ప్రత్యేక గుర్తింపును సాధిస్తారని ధీమా వ్యక్తం చేశారు, ఈ కార్యక్రమంలో స్వర్గం కిరణ్, వేముల శ్రీనివాస్, వెంగళ శ్రీహరి, గాజుల సుధాకర్, వేముల శంకర్ బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## పోలీసులను ఆశ్రయించిన ప్రేమజంట

ప్రభాతవార్త కోనరావుపేట

ప్రేమ వివాహం చేసుకున్న ఓ జంట కోనరావుపేట పోలీసులను ఆశ్రయించింది. వివరాలు ఇలా ఉన్నాయి. కోనరావుపేట మండలం కనగర్తి గ్రామానికి చెందిన ఎడ్ల నర్సయ్యసుశీల దంపతుల కుమారుడు నవీన్, హైద్రాబాద్ లోని బోరబండ ప్రాంతానికి చెందిన వీరమల్ల రాములుపద్మ దంపతుల కూతురు శ్రీలత గత కొంతకాలంగా ప్రేమించుకుంటున్నారు. వీరి కులాలు వేరుకావడంతో తల్లిదండ్రులు వివాహానికి అంగీకరించలేదు. దీంతో ఫిబ్రవరి 2 న చిగురుమామిడి మండలం సుందరగిరిలోని ఓ ఆలయంలో వివాహం చేసుకున్నారు. రక్షణ కోసం కోనరావుపేట పోలీసులను ఆశ్రయించారు. ఎస్సై ప్రశాంత్రెడ్డి ఇరువురికి కౌన్సిలింగ్ ఇచ్చారు.

## ఉపాధి పనులను సద్వినియోగం చేసుకోవాలి

ప్రభాతవార్త కోనరావుపేట

ఉపాధి హామీ పనులను కూలీలు సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ మస్కూరి కాశీరాం కోరారు. కొనరావుపేట మండల కేంద్రంలో బుధవారం ఉపాధి హామీ పనులను ఆయన ప్రారంభించరూ ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రభుత్వం ఉపాధి కూలీలకు పని కల్పిస్తూ వారికి చేదోడుగా నిలుస్తుందన్నారు. వ్యవసాయ పనులు లేకపోవడం కూలీలు ఇంటి వద్ద ఉండకుండా ఉపాధి హామీ పథకం ద్వారా పని కల్పించడం హర్షనీయమన్నారు. ఇక్కడ ఉపసర్పంచ్ జింక రేవతి వార్డు సభ్యులు జింక వెంకటి. చింతలపరశురాములు బోయిన జ్యోతి. నాయకులు లింబాద్రి జింక కర్ణాకర్ కార్యదర్శి ,సాయి కూలీలు తదితరులు ఉన్నారు.



## 11వ వార్డులో కాంగ్రెస్ అభ్యర్థికి ప్రజల బ్రహ్మరథం

మంథని ప్రభాతవార్త ;

మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా మంథని పట్టణంలోని 11వ వార్డులో కాంగ్రెస్ అభ్యర్థి ఒడ్నల శ్రీనివాస్ ప్రచారములో అందరికన్నా ముందున్నారు. మంత్రి శ్రీధర్ బాబు అండదండల తో ప్రచారంలో ఆయన ముందుకు సాగుతున్నారు. వార్డు పరిధిలోని అన్ని వర్గాల వారు శ్రీనివాస్ వెంట మేమున్నామంటూ స్వతహాగా వారే ప్రచారం చేస్తున్నారు. మంథని మాజీ సర్పంచ్ గా అనేక అభివృద్ధి పనులు చేపట్టిన శ్రీనివాస్ నేడు 11వ వార్డు కౌన్సిలర్ గా కాంగ్రెస్ పార్టీ నుండి పోటీ చేయడంతో గెలుపు మరింత సులభంగా మారింది. దీనిలో భాగంగా బుధవారం 11వ వార్డు పరిధిలోని గాంధీ చౌక్ , మార్కెట్ ఏరియా, సత్యసాయి నగర్ తో పాటు వార్డు పరిధిలోని పలు వీధుల్లో ప్రచారాన్ని నిర్వహించారు. ఈ ప్రచారంలో అధిక సంఖ్యలో మహిళలు పాల్గొనడం విశేషం. ప్రత్యర్థి అభ్యర్థుల కన్నా ప్రచారంలో ముందున్న ఒడ్నల శ్రీనివాస్ గెలుపు ఇక్కడ సునాయాసంగా



మారింది. వార్డు పరిధిలోని అన్ని వర్గాల ఓటర్లు అధికార కాంగ్రెస్ పార్టీకి అండగా ఉండి తమ అభ్యర్థిని గెలిపించు కుంటామని వారు బహిరంగంగా ప్రకటిస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలిస్తేనే తమ వార్డు లో అభివృద్ధి చెందుతుందని వారు భావిస్తుంటారు. తనను గెలిపిస్తే 11వ వార్డును అభివృద్ధిలో ప్రథమ స్థానంలో నిలుపుతానని ఒడ్నల శ్రీనివాస్ ఓటర్లకు హామీ ఇస్తున్నారు.

## కాకర్లపల్లి లో ప్రత్యేక పశు వైద్య శిబిరం

మంథని రూరల్ ప్రభాతవార్త:

మంథని మండలంలో పీవీ నరసింహారావు తెలంగాణ పశు వైద్య విశ్వవిద్యాలయం హైదరాబాద్ ఆధ్వర్యంలో పెద్దపెల్లి జిల్లా కలెక్టర్ ఆదేశాలతో జిల్లా పశు వైద్య పశువర్ధన శాఖ పెద్దపల్లి సంయుక్త ఆధ్వర్యంలో జాతీయ సేవా పథకం ఏడు రోజుల కార్యక్రమంలో భాగంగా నాలుగవ రోజు మంథని మండలం కాకర్లపల్లి గ్రామంలో ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది. ఈ ప్రత్యేక పశు వైద్య కార్యక్రమంలో జబ్బు పడిన 135 పశువులకు చికిత్స అందించడం జరిగింది. 176 పశువులకు వ్యాధి నిరోధక టీకాలు వేయడం జరిగింది. వివిధ పశువులకు గాలికుంటు చర్మవ్యాధి రేబిస్ టీకాలు చేయడం జరిగింది. 18 పశువులకు గర్భకోష వ్యాధులకు చికిత్స అందించడం జరిగింది. 12 పశువులకు చూడి పరీక్షలు నిర్వహించడం జరిగింది. అలాగే 80 దూడలకు నట్టల నివారణ మందులు అందించడం జరిగింది. 8 పశువులకు శస్త్ర చికిత్సలు నిర్వహించడం జరిగింది. అంతేకాకుండా డైరీ ఫార్ములా నిర్వహణ పశుపోషణ మరియు వివిధ రకాల పశు గ్రాసాలపై పాడి రైతులకు అవగాహన నిర్వహించడం జరిగింది. మంథని మండలం పుట్టపాక ఇంచార్జ్ వైద్య అధికారి డాక్టర్ టి రవి కుమార్ వెల్లడించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా హైదరాబాద్ పశు వైద్య కళాశాల డాక్టర్ అమృత్ కుమార్



(ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్), మరియు డాక్టర్ కే కవిత (ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్), రాజశ్రీ అరవింద్ కుమార్ సుమన్ తోపాటు అధ్యాపక బృందం పీజీ విద్యార్థులు అలాగే యూ.జీ విద్యార్థులు సహాయక సిబ్బంది పాల్గొన్నారు. వారితోపాటు కాకర్లపల్లి సర్పంచ్ కనవేన కొమురయ్య, ఉప సర్పంచ్ ఆకుల ప్రత్యూష సాయి, మార్కెట్ డైరెక్టర్ ఓదెలు వెటర్నరీ అసిస్టెంట్ వెంకన్న, గోపాలమిత్రాలు పానుగంటి సంజీవ్ కుమార్, కొండయ్య, రామకృష్ణ, మల్లేష్, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఓసిపి 2 విస్తరణలో కోల్పోతు న్న నివాసాలకు పూర్తి స్థాయిలో పరిహారం ఇవ్వాలి

రామగిరి ప్రభాతవాత్త


మ గ్రామంలో నిర్మించుకున్న పాత, కొత్త ఇండ్లకు పూర్తి స్థాయిలో పరిహారం చెల్లించాలని రామగిరి మండలం రాజాపూర్ గ్రామ భూ నిర్వాసితులు డిమాండ్ చేశారు. అర్జీ-3 డివిజన్ ఓసీ పి-2 విస్తరణలో భాగంగా జరుగుతున్న భూ సేకరణకు సంబంధించి తమ నివాసాలు కోల్పోతున్నామని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రాజాపూర్ గ్రామంలో బుధవారం నిర్వహించిన సమావేశంలో సింగరేణి భూ సేకరణ అధికారి మాలోత్ శ్రీరామ్, మండల తహసిల్దార్ సుమన్, ఎంపీడీవో శైలజ రాణి,



అర్జీ-3 ఎస్టేట్ అధికారి ఆయిలయ్య పాల్గొన్నారు. భూ నిర్వాసితులు తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చి, ఇండ్ల విలువను సమగ్రంగా అంచనా వేసి న్యాయమైన పరిహారం ఇవ్వాలని కోరారు. గ్రామంలో ఎన్నో ఏళ్లుగా నివసిస్తూ జీవనాధారంగా ఉన్న ఇండ్లు కోల్పోతే తీవ్ర ఇబ్బందులు ఎదురవుతాయని నిర్వాసితులు తెలిపారు. ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనల ప్రకారం పూర్తి పరిహారం అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను విజ్ఞప్తి చేశారు. ఈ సమస్యపై సానుకూలంగా స్పందించిన అధికారులు, భూ నిర్వాసితుల అభ్యర్థనలను పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నాయబ్ తాసిల్దార్ సుదాటి కోటేశ్వరరావు, గ్రామ సర్పంచ్ పుల్లెలభాగ్యలక్ష్మికొమురయ్య, ఉప సర్పంచ్ కలవేణ శ్రీకాంత్, మాజీ సర్పంచ్ పాశం ఓదెలు, తదితరులు పాల్గొన్నారు.

# 7వ వార్డులో స్వతంత్ర అభ్యర్థి హవా

మంథని ప్రభాతవార్త ;



మంథని మున్సిపల్ పరిధిలోని ఏడవ వార్డులో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఇనుముల విజేత సత్యనారాయణ కు వార్డు ప్రజల మద్దతు గణనీయంగా పెరుగుతుంది. కాంగ్రెస్ పార్టీలో సీనియర్ నాయకుడుగా ఉన్న ఇనుముల సత్యనారాయణ కు పార్టీ టికెట్ చివరి నిమిషంలో నిరాకరించడం తో ప్రజలందరి మద్దతు కోరిక ,మేరకు స్వతంత్ర అభ్యర్థిగా బరిలో నిలిచారు. ఏసి గుర్తు పైన పోటీ చేస్తున్న ఇనుముల విజేత సత్యనారాయణ కు వార్డు పరిధిలోని విశ్వబ్రాహ్మణ వీధి, భగత్ నగర్ , దొంతుల వాడ, దిల్ కుషినగర్ ,రజక వాడ, నాయి బ్రాహ్మణ వీధి, మహాలక్ష్మి దేవాలయం వీధి, ఉస్మాన్పుర వీధి తో పాటు వార్డ్ పరిధిలోని అన్ని ప్రాంతాల ప్రజలు మేము ఉన్నామంటూ ఇనుముల విజేతకు అండగా నిలిచి స్వచ్ఛందంగా ప్రచారం చేయడం విశేషం. ఏడవ వార్డు లో ఇతర పార్టీల కన్నా ప్రచారంలో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఇనుముల విజేత సత్యనారాయణ ముందున్నారు. నమ్ముకున్న కాంగ్రెస్ పార్టీ చివరి నిమిషంలో టికెట్ ఇవ్వకుండా తనకు అన్యాయం చేసిందని మాజీ ఉప సర్పంచ్ ఇనుముల సత్యనారాయణ వార్డు ప్రజలతో ఆవేదన వ్యక్తం చేస్తుండడంతో వార్డు ప్రజలు ఆయనకు ధైర్యం చెప్పి మేము అండగా ఉంటాము గెలిపించు కుంటాము అని ధీమా ఇచ్చి వారే స్వచ్ఛందంగా ప్రచార బాధ్యతలను భుజాల మీద వేసుకొని నిర్వహించడం విశేషం. వార్డు ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ వారి కష్టసుఖాల్లో పాలు పంచుకుంటూ గత పది సంవత్సరాల నుండి వార్డు లోని ప్రజలకు భరోసాగా నిలిచిన ఇనుముల సత్యనారాయణకు ఈ ఎన్నికల సమయంలో మేము భరోసాగా ఉండి గెలిపించు కుంటామని ముందుండడంతో ఈ వార్డులో స్వతంత్ర అభ్యర్థి ఇనుముల విజేత సత్యనారాయణ గెలుపు నామ మాత్రమేనని ఈ వార్డు ప్రజలు బహిరంగంగా చెబుతున్నారు. కాగా బుధవారం 7వ వార్డులో స్వతంత్ర అభ్యర్థిగా ప్రచారం నిర్వహించిన ఇనుముల విజేత సత్యనారాయణ కు వార్డు లోని ప్రజలు బ్రహ్మరథం పట్టారు. కాంగ్రెస్ పార్టీ ఇనుముల విజేత సత్యనారాయణ ను గుర్తించ లేదని కానీ తాము గుండెల్లో పెట్టు కుంటామని వారు స్వతంత్ర అభ్యర్థి ఇనుముల విజేతకు భరోసా ఇచ్చి అండగా నిలిచారు.




## ప్రీ ప్రైమరీ విద్యార్థులకు యూనిఫాం పంపిణీ



మంథని రూరల్ ప్రభాతవార్త:

మంథని మండలంలోని రచ్చపల్లి ఓల్డ్ పాఠశాల లో ప్రీ ప్రైమరీ సెక్షన్ మంజురు కాగా తెలంగాణ ప్రభుత్వం నుండి పాఠశాల ప్రీ ప్రైమరీ విద్యార్థులకు బుధవారం యూనిఫామ్, బెల్ట్, షూలను గ్రామ సర్పంచ్ కనవేన స్వప్న శ్రీనివాస్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఇట్టి కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం. హేమలత, సి ఆర్ పి సుప్రజ, ప్రీ ప్రైమరీ ఇన్స్ట్రక్టర్ సాయి ప్రసన్న, సుమలత, మమత పాల్గొన్నారు.

## సీఎం కప్ క్రీడలువిజేతలకు బహుమతులు

ముత్తారం, ప్రభాతవార్త:



ముత్తారం మండల కేంద్రంలోని జెడ్పీహెచ్ ఎస్ పాఠశాలలో రెండు రోజులుగా జరుగుతున్న సీఎం కప్ క్రీడా పోటీలు బుధవారం ఘనంగా ముగిశాయి. ముగింపు వేడుకలకు ఎంపీడీఓ సురేష్ ముఖ్య అతిథిగా హాజరై, వివిధ క్రీడల్లో ప్రతిభ కనబరిచి విజేతలుగా నిలిచిన క్రీడాకారులకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మండల స్థాయిలో గెలుపొందిన క్రీడాకారులు జిల్లా స్థాయి పోటీల్లో పాల్గొంటారని, అక్కడ కూడా మంచి ప్రతిభ చూపి మండలానికి పేరు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## 5 వ వార్డు లో కాంగ్రెస్ అభ్యర్థికి అన్ని వర్గాల మద్దతు

మంథని ప్రభాతవార్త ;

5 వ వార్డులో కాంగ్రెస్ అభ్యర్థిగా బరిలో ఉన్న న్యాయవాది విద్యావేత్త ముస్కుల సహేందర్ రెడ్డికి అనూహ్యంగా ప్రజల మద్దతు పెరుగుతుంది.



బుధవారం కూచురాజుపల్లి, శ్రీరామ్ నగర్, గొల్లగూడెం ప్రాంతాల్లో తన ప్రచారాన్ని నిర్వహించారు. మహిళలు, ఓటర్లు తరలివచ్చి సహేందర్ రెడ్డి కోసం ప్రచారం నిర్వహించారు. రైతు కుటుంబం నుండి వచ్చిన సహేందర్ రెడ్డి తండ్రి ముస్కుల జనార్దనరెడ్డి పట్వారి గా ఈ ప్రాంత ప్రజలకు సుపరిచితుడు కావడం మే కాకుండా అతని సోదరుడు దివంగత సదాశివ రెడ్డి సైతం అందరితో కలవిడిగా ఉంటూ వారి కష్టసుఖాలలో పాలుపంచుకునేవారు. ప్రస్తుతం కిసాన్ సెల్ జిల్లా చైర్మన్ ముస్కుల సురేందర్ రెడ్డి 5వ వార్డు పరిధిలోని ప్రతి ఒక్కరికి అండగా ఉంటూ వారికి చేతనైన సహాయం చేస్తున్నారు. మంత్రి శ్రీధర్ బాబు ఆశీస్సులతో పోటీ చేస్తున్న సహేందర్ రెడ్డి విజయం ఇక్కడ నల్లేరు పై నడకల ఉంది. చదువుకున్న వ్యక్తిగా, న్యాయవాదిగా ఉండటమే కాకుండా మంత్రి శ్రీధర్ బాబుకు అత్యంత సన్నిహితులుగా ఉన్న సహేందర్ రెడ్డిని గెలిపించు కుంటే తమ ప్రాంతం త్వరితగతిన అభివృద్ధి చెందుతుందని వార్డు ప్రజలు భావిస్తు న్నారు. ప్రచారంలో మొదటి రోజే అనూహ్యంగా వార్డు ప్రజలు కాంగ్రెస్ అభ్యర్థికి బాసటగా నిలిచి మేమున్నామంటూ వెంట రావడం విశేషం.

# తమ హయాంలోనే అభివృద్ధి

## -మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్

ధర్మపురి,ప్రభాతవార్త:

బి ఆర్ ఎస్ పదేళ్ల పాలనలో ధర్మపురి క్షేత్రం అభివృద్ధి చెందిందని రాష్ట్ర మాజీమంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా ధర్మపురి పట్టణంలో ఏర్పాటుచేసిన ఓ సభకు హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధర్మపురి క్షేత్రంలో రోడ్ల నిర్మాణంతో పాటు స్మశాన వాటిక నిర్మాణం, సమీకృత మార్కెట్ భవన నిర్మాణం పూర్తిచేయడం జరిగిందని అన్నారు. అలాగే ప్రభుత్వ ఆసుపత్రిని అన్ని రకాలుగా అభివృద్ధి చేసి మెరుగైన సౌక ర్యాలు లభించే విధంగా కృషి చేయడం జరిగిందని అన్నారు. మాజీ ముఖ్య మంత్రి కేసీఆర్ తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేశారని అన్నారు. మున్సిపల్ ఎన్ని కల్లో పట్టణ ప్రజలు తాము చేసిన అభివృద్ధి పనులను గుర్తు చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.






# రంగనాయక స్వామి ఆలయ కమిటీ ఎన్నిక

గొల్లపల్లి, ప్రభాతవార్త :

గొల్లపల్లి మండలంలోని రంగధాములపల్లి గ్రామంలో స్వయంభుగా వెలసిన రంగనాయక స్వామి ఆలయ కమిటీని బుధవారం ఆలయ ప్రాంగణంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గ్రామ సర్పంచ్ జెల్లా అఖిల అనిల్ యాదవ్ ఆధ్వర్యంలో గ్రామంలోని అన్ని కుల సంఘాల సభ్యులతో సమావేశం నిర్వహించగా, ఆ సమావేశంలో ఆలయ కమిటీని ఏకగ్రీవంగా ఎంపిక చేశారు.ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్‌గా గడ్డం తిరుపతి రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా కాసారపు సతీష్ గౌడ్, కోశాధికారిగా పెద్దూరు సంతోష్ కుమార్లను ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా భోగ ప్రశాంత్, పెద్దూరి కుమారస్వామి, రాగళ్ల శ్రీనివాస్, కనపర్తి భాస్కరాచారి, జెల్లా ధర్మరాజులను నియమించారు.సహాయ కార్యదర్శులుగా ఈర్తి బక్కయ్య, వేములవాడ శ్రీనివాస్, ఎలుక తిరుపతి, నడిమెట్ల ప్రమోద్, గడ్డం రాజిరెడ్డి, దాసరి



రాజమల్లులను ఎన్నుకున్నారు. కార్యవర్గ సభ్యులుగా వేములవాడ మహేష్, మాటేటి స్వామి, బర్ల గంగన్న, మాటేటి సాయి కిరణ్, కనపర్తి తిరుపతి, చింతకింది కరుణాకర్, పెద్దూరి రవీందర్, దుంబల కృష్ణ కౌశిక్లను ఏకగ్రీవంగా ఎంపిక చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ జెల్లా అఖిల అనిల్ యాదవ్‌తో పాటు గుంటుకుల మహేందర్, గోండ రాజిరెడ్డి, నాలువాల పోషమల్లు, గడ్డం తిరుపతి రెడ్డి, రాగళ్ల రాములు పాల్గొన్నారు.

# విద్యతో విద్యార్థికి ఉజ్వల భవిష్యత్తు

## -వ్యక్తిత్వ వికాస నిపుణులు మధుసూదన్ రెడ్డి

పెగడపల్లి, ప్రభాతవార్త:




విద్యతో విద్యార్థికి ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని వ్యక్తిగత వికాస నిపుణులు , లయన్స్ క్యాప్టెన్ బుర్ర మధుసూదన్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం మోడల్ స్కూల్ లో పీఎం శ్రీ స్కూల్స్ ఎక్స్పర్ట్ టాక్ , కెరీర్ గైడెన్స్ లో భాగంగా డాక్టర్ బి మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ పిల్లలు విద్యను నమ్ముకొని పేదరికాన్ని జయించి దేశాభివృద్ధికి పాటుపడాలని సూచించారు. పిల్లలు భవిష్యత్తులో ఉన్నత శిఖరాల్లో అధిరోహించాలంటే ఇప్పటి నుంచి మంచి అలవాట్లతో పాటు ఉత్తమ నడవడికను కలిగి ఉండి విద్యలో రాణించాలన్నారు. భవిష్యత్తులో ఉన్నత స్థాయిలో ఉండాలంటే నేడు మనం చేస్తున్న స్మార్ట్ వర్క్ ఉపయోగపడుతుందన్నారు. ప్రతి ప్రయత్నంలో మన పూర్వపు ఫలితాలకు మించి ఉత్తమ ఫలితాలను సాధించడం ద్వారా అగ్ర స్థానంలో ఉంటామన్నారు. మనం పరిశీలిస్తున్న ప్రతి అంశం పట్ల అవగాహన పెంచుకోవాలని, ప్రశ్నించే తత్వాన్ని అలవర్చుకోవాలన్నా రు. మధుసూదన్ రెడ్డిని ప్రిన్సిపాల్ ప్రభాకర్ రెడ్డి , ఉపాధ్యాయులు సన్మానించారు. సందర్భంగా మధుసూదన్ రెడ్డి రచించిన పలు పుస్తకాలను ప్రిన్సిపల్ చేతుల మీదుగా లైబ్రరీకి అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ప్రభాకర్ రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# సి ఎం కప్ క్రీడల్లో మైనారిటీ పాఠశాల విద్యార్థిని ప్రతిభ

ధర్మపురి,ప్రభాతవార్త:



ధర్మపురి ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో బుధవారం నిర్వహించిన సీఎం కప్ నియోజకవర్గస్థాయి క్రీడా పోటీల్లో ధర్మపురి పట్టణంలోని మైనారిటీ గురుకుల పాఠశాలకు చెందిన విద్యార్థిని ప్రతిభ కనబరిచింది. ఖో ఖో విభాగంలో ప్రేమాన్విత అనే విద్యార్థిని ప్రతిభ కనబరిచి జిల్లాస్థాయి పోటీల్లో పాల్గొనడానికి ఎంపికైంది. ఈ సందర్భంగా సదరు విద్యార్థిని ప్రేమా న్వితను పాఠశాల ప్రిన్సిపాల్ నాగసుధ, పి ఈ టి భారతి, ఉపాధ్యాయ బృందం అభినందించారు.

# బీఆర్ఎస్‌లో గ్రూపుల కలహం

నిజాయితీకి నో వాల్యూ

లింగాపూర్ మాజీ సర్పంచ్ మల్లీశ్వరి-శ్రీనివాస్ రాజీనామా


గోదావరిఖని ,ప్రభాతవార్త:



లింగాపూర్ మాజీ సర్పంచ్ అర్షనపల్లి మల్లీశ్వరి-శ్రీనివాస్ బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేశారు. పార్టీ లోపలి గ్రూపుల గొడవలే ఈ నిర్ణయానికి కారణమని స్పష్టం చేశారు. నిజా యితీగా, నిబద్ధతతో పార్టీ కోసం పనిచేసిన కార్యకర్తలకు బీఆర్ఎస్‌లో విలువలు లేకుండా పోయాయని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు.పదేళ్లుగా కాదు.. రెండు దశాబ్దాలుగా తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాటం చేసిన కార్యకర్తలను పక్కనపెట్టి, ఇతర పార్టీల నుంచి వచ్చిన వారికే ప్రాధాన్యం ఇస్తున్నారని మండిపడ్డారు. పార్టీ కష్టం-నష్టం ఏదైనా సరే వెంటే నిలిచిన తమలాంటి వారిని విస్మరించడం బాధాకరమని అన్నారు.ప్రభుత్వాలు మారినా.. పార్టీ పరిస్థితులు మారినా.. తెలంగాణ కోసమే, పార్టీ కోసమే నిలబడ్డాం. కానీ ఇప్పుడు నిజాయితీకి చోటు లేదు. గ్రూపుల రాజకీయాలే రాజ్యమేలుతున్నాయి... అంటూ ఘాటుగా విమర్శించారు. పార్టీ లో అంతర్గత కలహాలు, స్వార్థ రాజకీయాలు కార్యకర్తల మనోధైర్యాన్ని దెబ్బతీస్తున్నాయని ఆరోపించారు.ఈ పరిస్థితుల్లో ఇక బీఆర్ఎస్‌లో కొనసాగడం అసాధ్యమని భావించి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. తమ నిర్ణయం అనేకమంది నిజాయితీగల కార్యకర్తల మనోభావాలను ప్రతిబింబిస్తుందని పేర్కొన్నారు.బీఆర్ఎస్‌లో వరుస రాజీనామాలతో పార్టీ లోపలి అసంతృప్తి మరోసారి బహిర్గతమైంది. గ్రూపుల రాజకీయాలకు అడ్డుకట్ట వేయకపోతే భవిష్యత్తులో మరిన్ని షాక్‌లు తప్పవన్న చర్చ రాజకీయ వర్గాల్లో వినిపిస్తోంది.

# శివాజీ విగ్రహ నిర్మాణానికి రూ.20 వేలు సహకారం

పెగడపల్లి, ప్రభాతవార్త:



పెగడపల్లి మండల కేంద్రంలో ప్రతిష్టించబోయే మరాఠా సామ్రాజ్ ఛత్రపతి శివరాజ్ మహారాజ్ విగ్రహానికి నర్సంపేట గ్రామ సర్పంచ్ సంధి రాజమణి మల్లారెడ్డి రూ. 20 వేలు కమిటీ సభ్యులకు బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు సర్పంచ్ కు కృతజ్ఞతలు తెలిపారు.

# సీఎం కప్ నియోజకవర్గ పోటీల్లో మండల విద్యార్థులు ప్రతిభ

పెగడపల్లి, ప్రభాతవార్త:



ధర్మపురి నియోజవర్గ స్థాయి సీఎం కప్ పోటీల్లో భాగంగా బాలికల కో కో పోటీలు బుధవారం జరిగాయి. ఆరు మండలాల విద్యార్థినులు పాల్గొనగా పెగడపల్లి మండల విద్యార్థులు బాలికలు పోటీలో ప్రతిభ కనబరిచి మొదటి స్థానంలో నిలిచారు. బాలికల కో కో పోటీలో ప్రథమ స్థానంలో నిలిచిన జట్టును మండల ప్రజా ప్రతినిధులు, మండల విద్యాధికారి సులోచన, ఉపాధ్యాయులు అభినందించారు. ఈ కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు రమేష్, నవీన్, కవిత తదితరులు పాల్గొన్నారు.

# విష్ణువర్ధన్ చికిత్సకు 1.50 లక్షల ఎల్.ఓ.సీ అందజేత

రామగిరి, ప్రభాతవార్త:



పేదల కష్టాల్లో తోడుండే రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు మరోసారి తన ఉదారతను చాటుకున్నారు. రామగిరి మండలం బేగంపేట గ్రామానికి చెందిన మారగోని విష్ణువర్ధన్ అనారోగ్యంతో హైదరా బాద్‌లోని నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న కుటుంబ సభ్యులు వైద్య సహాయం కోసం మంత్రిని అభ్యర్థించగా, ఆయన తక్షణమే స్పందించి సీ.ఎం.ఆర్.ఎఫ్ ద్వారా రూ. 1,50,000 ఎల్.ఓ.సీ మంజూరు చేయించారు. ఈ ఎల్.ఓ.సీ పత్రాన్ని హైదరాబాద్‌లోని మంత్రి క్యాంపు కార్యాలయంలో మంత్రి ఆస్పత్రి సహాయకులు విష్ణువర్ధన్ కుటుంబ సభ్యులకు అందజేశారు. ఆపద సమయంలో స్పందించి లక్షా 50 వేల రూపాయలు ప్రభుత్వ పరంగా ఆర్థిక సాయం అందజేసి అండగా నిలిచిన మంత్రి శ్రీధర్ బాబుకి మారగోని విష్ణువర్ధన్ కుటుంబ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# భూలక్ష్మి పార్థివదేహానికి నివాళులర్పించిన మాజీ మంత్రి

గొల్లపల్లి, ప్రభాతవార్త :



గొల్లపల్లి మండలం చందోలి మాజీ సర్పంచ్ అలిశెట్టి రవిందర్ తల్లి భూలక్ష్మి మంగళవారం హఠాత్తుగా మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ బుధవారం వారి నివాసానికి చేరుకుని భూలక్ష్మి పార్థివ దేహానికి పూల మాల వేసి పుష్పాంజలి ఘటించి నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి, ఈ దుఃఖ సమయంలో తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు.వెంట బి ఆర్ ఎస్ పార్టీ మండల బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

# సింగరేణి డైరెక్టర్ నుకలిసిన టీబీజీ కేఏస్ నాయకులు

మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 04:

మణుగూరు ఏరియా నందు కార్మికులు ఎదుర్కొంటున్న పలు రకాల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ డైరెక్టర్ (పా) పేరిట డైరెక్టర్ మొకాళ్ళ తిరుమల రావు (ఎలక్ట్రికల్ అండ్ మెకానికల్)లను బుధవారం మణుగూరు ఏరియా టి బి జి కె యస్ వైస్ ప్రసిడెంట్ నాగెల్లి వెంకటేశ్వర్లు వినతి పత్రాన్ని అందజేశారు.

# సామాజిక సమానత్వంతోనే అభివృద్ధి కలెక్టర్ పమేలా సత్పతి

*కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:*

సామాజిక సమానత్వం ద్వారానే అన్ని వర్గాలు, తద్వారా దేశం అభివృద్ధి చెందుతాయని కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. బుధవారం భగత్ నగర్ లోని ప్రభుత్వ బీసీ బాలికల కళాశాల వసతి గృహంలో 'తెలంగాణ సామాజిక న్యాయ దినోత్సవం' నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన కలెక్టర్ మాట్లాడుతూ సమాజంలోని అన్ని వర్గాలకు సమాన అవకాశాలు కల్పించడమే ఈ దినోత్సవం యొక్క ముఖ్య ఉద్దేశమన్నారు. దివ్యాంగులు, నిరుపేదలందరికీ సమాన అవకాశాలు కల్పించాలని, వృద్ధులకు న్యాయం, సేవా అందించాల్సిన బాధ్యత అధికారులపై ఉందని అన్నారు. అందరూ ఐక్యంగా ఉంటూ ఒకరికి ఒకరు సహకరించుకుంటూ సమాజాన్ని గొప్పగా తీర్చిదిద్దాలని ఆకాంక్షించారు. విద్యార్థులు గొప్ప ఆశయంతో ముందుకు వెళ్లాలని, ముఖ్యంగా బాలికలు ఉన్నత విద్య అభ్యసించి ఉపాధి అవకాశాలతో ఆర్థిక సాధికారత సాధించాలని తెలిపారు. జిల్లా రెవిన్యూ అధికారి బి.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ అన్ని వర్గాలు అభివృద్ధి చెందినప్పుడే దేశ అభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు. విద్యార్థులు ప్రశ్నించే తత్వాన్ని అలవర్చుకోవాలని సూచించారు. కార్యక్రమంలో భాగంగా వ్యాసరచన పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు పంపిణీ చేశారు. సామాజిక న్యాయ దినోత్సవ ప్రతిజ్ఞ చేశారు. అనంతరం కలెక్టర్ వసతి గృహాన్ని సందర్శించారు. హాస్టల్లో విద్యార్థుల కోసం అమర్చిన గీజర్, పలు సౌకర్యాలు పరిశీలించారు. కార్యక్రమంలో జిల్లా బీసీ సంక్షేమ అధికారి అనిల్ ప్రకాష్, వసతి గృహ సంక్షేమ అధికారి శ్రీదేవి పాల్గొన్నారు.



# క్రీడా పాఠశాల విద్యార్థులు పోటీల్లో రాణించాలి

## కలెక్టర్ పమేలా సత్పతి

*కరీంనగర్ స్పోర్ట్స్, ప్రభాతవార్త:*

జిల్లా యంత్రాంగం సమకూరుస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకొని నిరంతర సాధనతో కరీంనగర్ ప్రాంతీయ క్రీడా పాఠశాల విద్యార్థులు పోటీల్లో రాణించాలని కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. కరీంనగర్ ప్రాంతీయ క్రీడా పాఠశాలను జిల్లా కలెక్టర్ బుధవారం ఆకస్మికంగా సందర్శించారు.అక్కడ విద్యార్థుల జిమ్నాస్టిక్స్ సాధనను, పాఠశాలలో వసతులను, సౌకర్యాలను పరిశీలించారు. ఈ సందర్భంగా క్రీడా పాఠశాల విద్యార్థులతో మాట్లాడుతూ స్పోర్ట్స్ స్కూల్ లో యోగ, జిమ్నాస్టిక్స్, అథ్లెటిక్స్, జూడో వంటి క్రీడల కోసం అవసరమైన పరికరాలను సమకూర్చామని, విద్యార్థులు ఈ సదుపాయాలు వినియోగించుకొని క్రీడారంగంలో మరింత రాణించాలని సూచించారు. విద్యార్థుల రోజువారి ప్రాక్టీస్, ఆహార మెనూ తదితర విషయాలను గురించి అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల జిమ్నాస్టిక్స్ ప్రదర్శనలను తిలకించి అభినందించారు. కార్యక్రమంలో డివైఎస్ఓ శ్రీనివాస్ గౌడ్ పాల్గొన్నారు.



# మున్సిపాలిటీని బీజేపీకి అప్పగించండి..

## 'ఎములాడ'కు నిధుల వరద తెచ్చే బాధ్యత నాది

**బీఆర్ ఎస్ కారు పూర్తిగా రిపేరైంది.. ఇంటర్నేషనల్ మెకానిక్ వచ్చినా బాగు చేయలేరు**

**ఎమ్మెల్యే బెదిరింపులకు పోలీసులు వంతపాడితే.. డీజీపీని ఇక్కడికే రప్పిస్తా**

**వేములవాడ ఎన్నికల ప్రచారంలో కేంద్ర మంత్రి బండి సంజయ్**

*వేములవాడ, ప్రభాతవార్త:*

'వేములవాడ మున్సిపాలిటీని బీజేపీకి అప్పగిస్తే కేంద్రం నుండి వరదల్లా నిధులు తీసుకొచ్చే బాధ్యత తాను తీసుకుంటానని" కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ స్పష్టమైన హామీ ఇచ్చారు. వేములవాడలోని నాంపల్లి, తిప్పాపూర్, అంజనీ నగర్, మహంకాళి చౌరస్తా వద్ద నిర్వహించిన ఎన్నికల ప్రచార సభల్లో ఆయన పాల్గొని కాంగ్రెస్, బీఆరఎస్ పార్టీలపై నిప్పులు చెరిగారు.

**రిపేరైన కారు.. నిధుల్లేని హస్తం:** బీఆర్ ఎస్ పదేళ్ల పాలనలో ప్రజల రక్తాన్ని పీల్చుకున్నారని, అందుకే కేసీఆర్ ఇప్పుడు ఫాంహౌస్ కే పరిమితమయ్యారని ఎద్దేవా చేశారు. 'బీఆరఎస్ కారు పూర్తిగా రిపేరైంది.. ఇంటర్నేషనల్ మెకానిక్ వచ్చినా ఆ కారును బాగు చేయలేరు' అని చమత్కరించారు. ఇక కాంగ్రెస్ ప్రభుత్వంపై మండిపడుతూ.. ఆరు గ్యారంటీలను అమలు చేయకుండా ప్రజలను మోసం చేశారని, నిధులు లేక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతులెత్తేశారని విమర్శించారు. నిధులు ఇవ్వలేని కాంగ్రెస్కు, ప్రజలను రాచిరంపాన పెట్టిన బీఆర్ ఎస్కు ఓటు వేసి ఏం లాభమని ఆయన ప్రశ్నించారు.

**పోలీసుల తీరుపై తీవ్ర ఆగ్రహం:** ఎన్నికల ప్రచారంలో స్థానిక ఎమ్మెల్యే, పోలీసుల తీరుపై బండి సంజయ్ తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. బీజేపీ కార్యకర్తలను ఎమ్మెల్యే బెదిరిస్తుంటే పోలీసులు ఆయనకు వంతపాడటంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. 'మా రిక్వెస్ట్ను చేతగానితనంగా భావించకండి.. పద్ధతి మార్చుకోకపోతే వేములవాడలోనే కూర్చుంటా. మీ డీజీపీని, ఎస్పీని ఇక్కడికే రప్పించాల్సి ఉంటుంది' అని హెచ్చరించారు. బీజేపీ నాయకులపై దాడి చేసిన సిరిసిల్ల సీఐ కృష్ణను వెంటనే విధుల్లోంచి తప్పించాలని, లేదంటే తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు.

**మోదీ మాటే.. నా హామీ:** ప్రధాని మోదీ పేదల పక్షపాతి అని, ఇప్పటికే అమృత్ పథకం, ఎంపీ లాడ్స్, ఆర్థిక సంఘం నిధుల ద్వారా కోట్లాది రూపాయలు వేములవాడకు తెచ్చామని గుర్తు చేశారు. "వడ్డించేవాడు మనవాడైతే ఆఖరి బంతిలో అన్నీ వడ్డిస్తారు. నిధులిచ్చేది మోదీ.. తెచ్చేది నేను. పువ్వు గుర్తుకు ఓటేసి మున్సిపాలిటీని గెలిపించండి" అని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి ఇనుగాల పెద్దిరెడ్డి, బీజేపీ సిరిసిల్ల ఇంఛార్జ్ మీసాల చంద్రయ్య, జిల్లా అధ్యక్షులు రెడ్డబోయిన గోపీ, మాజీ అధ్యక్షులు ప్రతాప రామకృష్ణ, రాష్ట్ర నాయకులు చెన్నమనేని వికాస్ రావు తదితరులు పాల్గొన్నారు.






# ధర్మపురి అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తా.

## రాష్ట్రమంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్.

*ధర్మపురి, ప్రభాతవార్త.*

ధర్మపురి పట్టణ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తానని రాష్ట్ర ఎస్సీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ధర్మపురి పట్టణంలోని ముదిరాజ్ కాలనీ వద్ద ఏర్పాటుచేసిన బహిరంగ సభలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఈ



సందర్భంగా మంత్రి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ, ధర్మపురి నియోజకవర్గ ప్రజలు ఆదరించడంతోనే ఎమ్మెల్యేగా గెలుపొందానని, అందరి ఆశీస్సులతో మంత్రి పదవి లభించిందని అన్నారు. గత రెండు సంవత్సరాల నుండి నియోజకవర్గ అభివృద్ధి కోసం కృషి చేస్తున్నానని అన్నారు.అలాగే గత బి ఆర్ ఎస్ పాలకులు పదేళ్లలో రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చారని విమర్శించారు. రాష్ట్రం ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నప్పటికీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు అవుతున్నాయని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు, స్థానిక సంస్థల్లో కాంగ్రెస్ విజయం సాధిస్తేనే స్థానిక సమస్యల పరిష్కారం సులువు అవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి పర్యటనకు పటిష్ట బందోబస్తు:

## కలెక్టర్ పమేలా సత్పతి తో కలిసి సమీక్షించిన సీపీ గౌష్ ఆలం.

*కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త:*

ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో నేడు (ఫిబ్రవరి 5న) చొప్పదండి నియోజకవర్గంలోని గుమ్మాపూర్ లో పర్యటించనున్నారు. ఈ పర్యటన నేపథ్యంలో బుధవారం జిల్లా కలెక్టర్ పమేలా సత్పతితో కలిసి పోలీస్ కమిషనర్ (సీపీ) క్షేత్రస్థాయిలో ఏర్పాట్లను పర్యవేక్షించారు.గుమ్మాపూర్ వద్ద ఏర్పాటు చేసిన సభా ప్రాంగణం, హెలిపాడ్ , పార్కింగ్ స్థలాలను అధికారులు క్షుణ్ణంగా పరిశీలించారు. ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని సీపీ అధికారులను ఆదేశించారు. బందోబస్తు విధుల్లో పాల్గొనే పోలీసు అధికారులకు, సిబ్బందికి, సీపీ మ్యాప్ ద్వారా రూట్ మ్యాప్ , విధులను వివరించారు. ఎక్కడా చిన్నపాటి లోటుపాట్లు లేకుండా భారీ పోలీస్ మోహరింపును ఏర్పాటు చేసినట్లు సీపీ స్పష్టం చేశారు.

సభా ప్రాంగణం చుట్టుపక్కల ప్రాంతాలను డ్రోన్ కెమెరాల ద్వారా నిరంతరం పర్యవేక్షిస్తున్నారు. భౌగోళిక పరిస్థితులకు అనుగుణంగా భద్రతా చర్యలు చేపట్టనున్నారు. సభకు వచ్చే భారీ జనం మరియు వాహనాల దృష్ట్యా ప్రత్యేక పార్కింగ్ స్థలాలను కేటాయించారు. ట్రాఫిక్ జామ్ కాకుండా ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేయాలని ట్రాఫిక్ విభాగాన్ని ఆదేశించారు. సభా ప్రాంగణంలో బారికేడ్ల నిర్మాణం, ప్రజల రాకపోకల మార్గాలను పరిశీలించి, భద్రతా ప్రమాణాల మేరకు సూచనలు చేశారు.

ఈ కార్యక్రమంలో పోలీస్ అధికారులతో పాటు రెవెన్యూ, ఫైర్, ఆర్ అండ్ బి ,ఫారెస్ట్, వైద్య, ఎక్సైజ్, ఐ అండ్ పిఆర్ విభాగాల అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



# అభివృద్ధి అంటూ ప్రజలను మోసం చేయకు

**కాంగ్రెస్ కార్యకర్తల కాళ్లలో కట్టెలు పెట్ట కు**

**పక్కింటి సంసారంలో చిచ్చు పెట్టడం మానుకో..**

**ఇప్పటికైన నీవు ఏ పార్టీ లో ఉన్నావు తెలుసుకున్నారు..**

**అభివృద్ధి అంటే.. పక్కింటి కీ కన్నం వేయడమా**

**మాజీ మంత్రి జీవన్ రెడ్డి**

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**



అభివృద్ధి అంటూ ప్రజలను మోసం చేయడం సరికాదని మాజీ మంత్రి జీవన్ రెడ్డి ఎమ్మెల్యే సంజయ్ కుమార్ పై మండిపడ్డాడుజగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇందిరా భవన్లో బుధవారం మాజీ మంత్రి జీవన్ రెడ్డి విలేకరుల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా జీవన్ రెడ్డి మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రంలో ఎక్కడలేనివిధంగా జగిత్యాలలో అంగడి చిట్టి రద్దు చేయించిన..నిరంతరం త్రాగు నీరు సరఫరా చేసినం అన్నారు జగిత్యాల ఎమ్మెల్యే పార్టీ ఫిరాయింపు పై ఎమ్మెల్యే పార్టీ మారలేదని స్పీకర్ తీర్పు ఇచ్చారు అన్నారు.ఎమ్మెల్యే బీ ఆర్ ఎస్ పార్టీ అని స్పష్టం చేశారు అందరి గమనించాలి అన్నారు.ఇప్పటికైన ఏ పార్టీ లో ఉన్నారో తెలుసుకున్నారు సంతోషం గా ఉన్నది అన్నారుచట్ట సభలకు ఎన్నికైన వారు ఎవరైనా రాజ్యాంగ విలువలకు కట్టుబడి ఉండాలి అన్నారు మీ సంసారం చక్కబెట్టుకోకుండా.. మా సంసారంలో ఎందుకు చిచ్చు పెడుతున్నావు చెప్పాలి అన్నారుఅభివృద్ధి అంటే పక్కింటికి కన్నం వేయడమా అన్నారు20 నెలల్లో జగిత్యాల శాసన సభ నియోజక వర్గ అభివృద్ధికి చేసింది ఏమిటి చెప్పాలి అన్నారు.యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ విధాన పరమైన నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు.ప్రభుత్వం ప్రతి నియోజకవర్గంలో ఏర్పాటు చేయాలని నిర్ణయించడంతో జగిత్యాలలో ఏర్పాటు చేస్తున్నారు అన్నారు ప్రతి జిల్లా లో మెడికల్ కాలేజీ ఏర్పాటు చేయాలని కేసీఆర్ నిర్ణయించి ప్రతి జిల్లా కో మెడికల్ కళాశాల ఏర్పాటు చేశారు అన్నారు మధుయాష్కీ క్రిటికల్ కేర్ ఏర్పాటు చేయడం..ఇవన్నీ విధానపరమైన అభివృద్ధి అన్నారు జగిత్యాలలో బ్లడ్ బ్యాంక్ లేకపోవడంతో రోటరీ క్లబ్ బ్లడ్ బ్యాంక్ ఏర్పాటు చేయాలని నిధుల సేకరణ కోసం సామాజిక కార్యక్రమం నిర్వహించారు అన్నారు శాసన మండలి సభ్యుడిగా గవర్నర్ అధ్యక్షుడిగా ఉన్న రెడ్ క్రాస్ సొసైటీ బ్లడ్ బ్యాంక్ ఏర్పాటు చేయించిన..నేడు వందలాదిమంది నిరుపేదల పై భారం తగ్గించింది.. జగిత్యాల బ్లడ్ బ్యాంక్ సేవలకు ధన్యవాదాలు అన్నారుగత ప్రభుత్వం తెలంగాణ అర్బన్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెమెంట్ కార్పొరేషన్ మంజూరు చేసిన నిధులు ఖర్చు కాకుంటే, తిరిగి అవే నిధులు తాను తీసుకు వచ్చినట్లు చెప్పుకుంటున్నారు. అందరికీ తెలిసిందే అన్నారుగౌరీ శంకర్ ఇన్ఫ్రా కంపెనీ మొదటి కాల్ లో 3 శాతం అధికంగా కాంట్రాక్ట్ దక్కించుకున్నారు. 14 శాతం ఎస్టిమేషన్ లో కలుపుతారు. 17 శాతం నేరుగా లాభం పొందుతున్నారు.. దాని వెనక ఇంకా ఎంత లాభం ఉందో అందరికి తెలుసు అన్నారుఇదేనా మీరు సాధించిన అభివృద్ధి ప్రజలను గమనిస్తున్నారు అన్నారుపక్కింటి కీ కన్నం వేయటం.. బిల్లుల కోసం తాపత్రయం..ఇదేనా మీ అభివృద్ధి చెప్పాలి అన్నారుకాంగ్రెస్ పార్టీ కార్యకర్తల పోరాట ఫలితంగా రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తె.. ఆ ఫలాలు కార్యకర్తలు పొందాలి అన్నారు ముఖ్యమంత్రి తో కలిసి పని చేస్తున్న అని చెపుతున్నాను అన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అమ్మ ఆదర్శ పాఠశాల 10 కోట్లు, స్పెషల్ డెవలప్మెంట్ 10 కోట్లు, ఉపాధి హామీ నిధులు 10 కోట్లు మూడు నెలల్లో ముప్పై కోట్లు ఖర్చు చేసినం అన్నారు బీసీ మహిళలకు కేటాయించిన ఛైర్పర్సన్ కు కేటాయించిన సీటు చట్టంలోని లొసుగులు ఆసరగా చేసుకొని, హక్కులు కాజేశారు అన్నారు బలహీన వర్గాల పట్ల ఉన్న అభిమానం ఇదేనా..ఎమ్మెల్యేగా గెలవలేకపోయినా..నా వంతు బాధ్యతగా బలహీన వర్గాల హక్కులు కాపాడిన అన్నారు.చట్టంలోని లొసుగులు సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి బలహీన వర్గాలకు కేటాయించిన సీటు వారికే దక్కేలా కృషి చేసిన.ఊరూరా త్రాగు నీటి బావులు తవ్వించిఅప్పటి ముఖ్యమంత్రి వై ఎస్ రాజశేఖర్ రెడ్డి తో 25 కోట్లు కేటాయింపజేసి, జగిత్యాల ప్రజల దాహార్తి తీర్చేలా ఫిల్టర్ బెడ్ నిర్మాణం తోపాటు ఇంటింటికి నల్ల కనెక్షన్ అందజేయడంతో నేటికి నిరంతరం నీరు సరఫరా జరుగుతోంది అన్నారుప్రతి నిరుపేదకు తోడుగా నిలిచేలా ఉమ్మడి రాష్ట్రంలో ఎక్కడ లేని విధముగా జగిత్యాలలో అంగడి చిట్టి రద్దు చేయించిన ఘనత మాదే అని అన్నారుగత మున్సిపాలిటీ లో 16 మంది కమిషనర్లు బదిలీ, అవినీతి ఆరోపణలతో, అప్రతిష్ట పలు కావడం మీ పాలనకు నిదర్శనం అన్నారు.20 నెలలుగా యావర్ రోడ్డు ఎందుకు విస్తరణ చేయలేకపోయారు..చెప్పాలి ఉన్నారు.జగిత్యాల బై పాస్ రోడ్డు మరమతు కోసం 14 కోట్ల అంచనా కోసం ప్రతిపాదనలు చేసిన అన్నారుపదేళ్లు పోరాటం చేసిన కార్యకర్తలను అందరినీ పక్కకు నెట్టి అధికారం చెలాయిస్తున్నది మీరేగా అన్నారు.ప్రజలు అంతా గమనిస్తున్నారు అన్నారుప్రజలు మార్పు కోరేందుకు సిద్ధంగా ఉన్నారు గుర్తుంచుకోవాలన్నారుకాంగ్రెస్ పార్టీ కార్యకర్తల కాళ్ళల్ల కట్టే అడ్డం పెట్టడం మానుకో అన్నారు.నా కాంగ్రెస్ కుటుంబంలో చిచ్చు పెట్టవద్దు అన్నారుఇకనైనా పక్కింటికి కన్నం వేసే బుద్ధి మానుకోవాలి పేర్కొన్నారు ఈ సమావేశంలో కాంగ్రెస్ నాయకులు కొత్త మోహన్ దుర్గయ్య బండ శంకర్ పుప్పాల అశోక్ రాధా కిషన్ రావు జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు విజయలక్ష్మి దేవేందర్ రెడ్డి స్వామి రెడ్డి రఘువీర్ గౌడ్ చాంద్ పాషా తదితరు పాల్గొన్నారు

## చేనేత కార్మికుల కు అవగాహన శిబిరం

**వరంగల్ సిటి ఫిబ్రవరి4 ప్రభాతవార్త**



వరంగల్ చేనేత దర్రీకి భౌగోళిక గుర్తింపు (జిఐ) గ్లోబల్ ఐడెంటిటీ పై కార్మికులకు అవగాహన శిబిరం ను వరంగల్లో నిర్వహించారు.నేషనల్ హ్యాండ్లూమ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్, నోయిడా,టెక్స్టైల్స్ మంత్రిత్వ శాఖ,భారత ప్రభుత్వం,హ్యాండ్లూమ్స్ అభివృద్ధి కమిషనర్ కార్యాలయం ఆధ్వర్యంలో భౌగోళిక సూచిక (జిఐ) యూజర్ అధికరణ శిబిరం ను పద్మశాలి ట్రస్ట్ ఫంక్షన్ హాల్ వరంగల్ కొత్తవాడ లో విజయవంతంగా నిర్వహించారు.ముఖ్య అతిథులుగా బి.ఎస్. గణేశా, నేషనల్ హ్యాండ్లూమ్ డెవలప్మెంట్ కార్పొరేషన్రీజినల్ ఇన్చార్జ్, హైదరాబాద్ రాబాద్, తేజస్ ఎస్.జె,సీఈఓ, జిఐ టాగ్,బెంగళూరు కె. జయరావు,రీజినల్ డిప్యూటీ డైరెక్టర్,వరంగల్, శ్రీ చిప్ప వెంకటేశ్వర్లు నేత, వీవర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు పాల్గొన్నారు.ఈ శిబిరం యొక్క ప్రధాన ఉద్దేశ్యం స్థానిక చేనేత కార్మికులకు భౌగోళిక సూచిక (జిఐ)సర్టిఫికేట్ పొందడం యొక్క ప్రాముఖ్యతను తెలియజేశారు.జి ఐ సర్టిఫికేషన్ ద్వారా వరంగల్ దర్రీలు వంటి సంప్రదాయ హ్యాండ్లూమ్ ఉత్పత్తులు ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు, మార్కెట్ విస్తరణ, లాభదాయకతను పొందగలరని సూచించారు.జి ఐ బ్రాండ్ ఈ ప్రాంతానికి విలువను పెంచడమే కాకుండా మేక్ ఇన్ ఇండియా కార్యక్రమానికి తోడ్పడుతూ, ఎగుమతులను పెంచుతుంది అన్నారు.జి ఐ సర్టిఫికేషన్ ద్వారా కళాకారులను శక్తివంతం చేయడం,సంప్రదాయాలు తో కూడిన విలువలు నేతదారుల పద్ధతులను రక్షి ంచడం, అంతర్జాతీయ మార్కెట్లలో కొత్త అవకాశాలను సృష్టించడం సాధ్యమవుతుందని శిబిరం ద్వారా తెలియజేశారు.

## దేశ వ్యాప్త సమ్మె ను జయప్రదం చేయండి


**వరంగల్ సిటి ఫిబ్రవరి4 ప్రభాతవార్త**

దేశవ్యాప్తంగా కార్మికుల సార్వత్రిక సమ్మె ను జయప్రదం చేయాలని ఐఎఫ్టియు ఆధ్వర్యంలో రంగసాయిపేట సెంటర్, గొర్చర్ల క్రాస్ లో పోస్టర్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఐఎఫ్టియు ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు గంగుల దయాకర్ మాట్లాడారు. దేశంలో కార్మికుల పట్ల మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను అవలంబిస్తుంది అన్నారు. దేశంలో పెట్టుబడిదారులకు ఇస్తున్న ప్రాధాన్యత కార్మిక వర్గానికి,రైతాంగానికి ఇవ్వడం లేదు అన్నారు. టాటా బిర్లా కాపర్ అంబానీ ఆదాని లాంటి పెట్టుబడుల వైపే పని చేస్తున్న విధానాలను

## ప్రజాస్వామ్యానికే అవమానం

**ఎంపిడిఓ కార్యాలయం ఎదుట సర్పంచుల నిరసన**

**ప్రభాతవార్త కొనరావుపేట**



కోనరావుపేట మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన సర్పంచులు గ్రామాల్లో నెలకొన్న తక్షణ సమస్యలను ఎంపిడిఓ స్నిగ్ధ దృష్టికి తీసుకెళ్లేందుకు మండల పరిషత్ కార్యాలయానికి వెళ్లగా, ఎంపిడిఓ తన ఛాంబర్లోకి అనుమతి ఇవ్వకపోవడంతో తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.గ్రామాభివృద్ధి పనులు, మౌలిక సదుపాయాల లోపాలు, ప్రజల ఇబ్బందులపై చర్చించేందుకు వచ్చిన ప్రజాప్రతినిధులను కలవకుండా నిరాకరించడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని సర్పంచులు మండిపడ్డారు. ప్రజల చేత ఎన్నుకోబడిన ప్రతినిధులకు కనీస గౌరవం ఇవ్వకుండా వ్యవహరించడం దురదృష్టకరమని వారు విమర్శించారు.ఈ క్రమంలో ఎంపిడిఓ తీరును నిరసిస్తూ సర్పంచులు కార్యాలయం ఎదుట బైఠాయించి నిరసన చేపట్టారు. వెంటనే గ్రామాల్లో సమస్యలపై స్పందించి , గ్రామాల అభివృద్ధికి ఆటంకాలు లేకుండా చర్యలు చేపట్టాలని వారు డిమాండ్ చేశారు.ఇక్కడ సర్పంచులు పన్నాల లక్ష్మారెడ్డి ,షేక్ యాస్మిన్ పాషా,కొల స్వాతి,జిన్నా అనూష,మల్యాల స్వామి,భూక్య మంజుల,తిరుపతి, వంకాయల గౌతమి ఉన్నారు.

# మున్సిపల్ ఎన్నికల వేళ భద్రత కట్టుదిట్టం

**సమస్యాత్మక కేంద్రాల్లో బందోబస్తు పెంచాలి**

**వరంగల్ డీసీపీ రాజమహేంద్ర నాయక్**

**వర్ధన్నపేట/04 ఫిబ్రవరి ప్రభాతవార్త**



వర్ధన్నపేటలో మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో శాంతిభద్రతల పరిరక్షణే ధ్యేయంగా వెస్ట్ జోన్ డీసీపీ రాజమహేంద్ర నాయక్ వర్ధన్నపేట మున్సిపల్ కేంద్రంలో పర్యటించారు. ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా జరిగేలా చూడటంలో భాగంగా ఆయన స్థానిక చెక్ పోస్టులను పోలింగ్ కేంద్రాలను స్వయంగా తనిఖీ చేశారు. చెక్ పోస్టుల వద్ద కఠిన నిఘా పెంచాలని మున్సిపాలిటీ పరిధిలో ఏర్పాటు చేసిన చెక్ పోస్టులను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని ఆదేశించారు. విధులు నిర్వహిస్తున్న సిబ్బందికి ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయాలని తెలిపారు. ఎన్నికల నేపథ్యంలో నగదు, మద్యం ఇతర ప్రలోభాల అక్రమ రవాణాపై డేగ కన్ను వేయాలని సూచించారు. ఎన్నికల నియమావళిని ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. అనంతరం వివిధ పోలింగ్ కేంద్రాలను సందర్శించి ముఖ్యంగా గతలో కొన్ని పోలింగ్ కేంద్రాల్లో పలు సమస్యలు ఎదురైనవని అలాంటి సమస్యాత్మక కేంద్రాలను గుర్తించి అట్టి సమస్యాత్మక కేంద్రాల వద్ద అదనపు పోలీసు బలగాలను ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. ఓటర్లు భయం లేకుండా స్వేచ్ఛాయుత వాతావరణంలో ఓటు వేసేలా భద్రతా ఏర్పాట్లు ఉండాలని పేర్కొన్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద సిసి కెమెరాల నిఘా మరియు ఇతర మౌలిక వసతులను ఏర్పాటు చేయాలని వివరించారు. ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట ఎస్.ఐ సాయిబాబు, ఎస్.ఎస్.టి టీం,పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు...